RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న | కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 104 | బుధవారం , జూలై 30 , 2025 , | పేజీలు -20 | వెల : 5/-



## మంత్రి పొంగిలేటితో
# తెలంగాణ పత్రిక సీఈవో వెంకన్న



- ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం
- "తెలంగాణ ప్రజలకు అభివృద్ధి బాటలో నిజమైన నమ్మకం కలిగించిన ప్రభుత్వం మనదే"
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్ తెలంగాణ పత్రిక జూలై 29:** తెలంగాణ రాష్ట్రంలో వైభవంగా కొనసాగుతున్న కాంగ్రెస్ పాలనపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపింవిచారు. కరాటి వేణు తెలంగాణ పత్రిక సీఈవో వెంకన్నతో ప్రత్యేకంగా సమావేశమైన ఆయన ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ నిబద్ధతతో ముందుకు సాగుతోంది అని వెల్లడించారు. పేదలకు ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంట్ మహిళల చీరల పథకం రైతులకు రుణ మాఫీ వంటి పథకాలపై ప్రజల నుండి వస్తున్న స్పందనను మంత్రి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. "తెలంగాణ ప్రజలకు అభివృద్ధి బాటలో నిజమైన నమ్మకం కలిగించిన ప్రభుత్వం మనదే" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సీఈవో వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ పత్రిక ప్రజల గుండెల్లో చోటు దక్కించుకోవడంలో మంత్రిగారి ప్రోత్సాహం సహకారం అమోఘం అని తెలిపారు మంత్రిగారి ప్రజాప్రియత నిస్వార్థ సేవలు యువతకి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. తెలంగాణ పత్రిక తరఫున మంత్రి పొంగులేటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## పాక్ దాడుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు
# రాహుల్ గాంధీ ఆర్థిక సాయం



**న్యూఢిల్లీ:** పహల్గాం దాడి తరువాత జరిగిన భారత్, పాక్ ఘర్షణల్లో తల్లిదండ్రులి ద్దరినీ కోల్పోయిన కశ్మీర్ చిన్నారుల బాధ్యత లను రాహుల్ గాంధీ స్వీకరించారు. కుటుం బపెద్దను కోల్పోయిన చిన్నారులకూ రాహుల్ అండగా నిలవనున్నారు. ఈ క్రమంలో పూంచ్‌లో 22 మంది బాధిత చిన్నారుల చదువులకయ్యే ఖర్చును రాహుల్ గాంధీ భరిస్తా రని కశ్మీర్ కాంగ్రెస్ చీఫ్ తారీఖ్ హమీద్ కారా తెలిపారు. ఈ చిన్నారులు పట్టభద్రుల య్యే వరకూ సాయం అందుతుందని తారీఖ్ హమీద్ కారా తెలిపారు. తొలి విడత నిధులు బుధ వారం విడుదల చేస్తామని చెప్పారు. మే నెలలో రాహుల్ గాంధీ పూంచ్‌లో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాక్ దాడుల్లో బాధితులైన చిన్నారుల జాబితాను సిద్ధం చేయాలని స్థానిక నాయకులను కోరారు. ఆ తరువాత బాధిత చిన్నారుల తుది జాబితా ప్రభుత్వ రికార్డులతో సరి చూసుకున్నాక సిద్ధమైంది. పూంచ్ పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ క్రైస్ట్ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. పాక్ దాడుల్లో స్కూలుకు మిగతా 2లో...

# పాక్ అణ్వాయుధ
## బెదిరింపులకు తలొగ్గం : రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్‌పై రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాల నైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్దాల క్రితమే ఇలాం టి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమా పాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందిం చేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తు న్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమ యంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, మిగతా 2లో...

## తెలంగాణ హైకోర్టుకు
## అదనపు న్యాయమూర్తుల
# నియామకం



**హైదరాబాద్:** తెలంగాణ హైకోర్టుకు నలుగు రు అదనపు న్యాయమూర్తులు నియమి తులయ్యారు. దేశంలోని వివిధ హైకోర్టుల నుండి 19 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయ మూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీ జియం సిఫార్సు మేరకు, పలువురు న్యాయ వాదులు మరి యు జ్యుడీషియల్ అధికారు లను న్యాయ మూర్తులుగా లేదా అదనపు న్యాయమూ ర్తులుగా నియమిం చేందుకు కేంద్రం నిర్ణ యం తీసుకుంది. రాష్ట్రపతి ఆమోదం తర్వా త కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు.

# నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల



**నాగార్జునసాగర్/ శ్రీశైలం జులై 29:** ఒక వైపు భారీ వర్షాలు మరోవైపు ఎగువ నుంచి వస్తున్న భారీ వరదల కారణంగా నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తుంది. దీంతో మంగళవారం ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 590.00 అడుగులకుగాను ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో.. దిగువ భాగంలోని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అంతే కాకుండా దాదాపు 18 ఏళ్ల తర్వాత.. నెల ముందుగానే నాగార్జునసాగర్ నుంచి నీట ిని విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మిగతా 2లో...

## వినే ధైర్యం లేకుంటే ఆ పదవికి అర్హులు కారు
# మోదీపై ఖర్గే విమర్శలు



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై ఉభయసభల్లో చర్చ జరుగుతుం డగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో లేకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. తామంతా అఖిల పక్ష సమా వేశంలో పాల్గొంటే ఆయన బీహార్‌లో రాజకీయ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. 'మీరు ఏదో సభలో ఇక్కడ ఉండాల్సింది. వినేందుకు మీకు ధైర్యం లేకపోతే మీరు ఆ పదవిలో ఉండటానికి అర్హులు కారు' అని ఖర్గే విమర్శించారు. ఆపరే షన్ సింధూర్, పహల్గాం ఉగ్రదాడిపై రాజ్య సభలో మంగళవారంనాడు ప్రారంభమైన ప్రత్యేక చర్చిలో ఖర్గే మాట్లాడారు. భద్రతా లోపాల కారణంగానే పహల్గాం ఉగ్రగాడి ఘట న జరిగిందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తా రని ఖర్గే ప్రశ్నించారు. మిగతా 2లో...

# సుప్రీంకోర్టులో
## సీఎం రేవంత్ రెడ్డికి ఊరట



**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభిం చింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసు లో.. రేవంత్ రెడ్డికి వ్యతిరే కంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలం గాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదే శాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయా లంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పున కు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి. తదుపరి విచార ణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావా లని ఆదేశించారు. అయితే ఈ అంశంపై పిటిషనర్ తరపు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు మిగతా 2లో...

## బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ
# రంగంలోకి కేసీఆర్



**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇం దులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావురంగంలోకి దిగనున్నట్లు తెలు స్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లోని బీసీ నేతలతో కలసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవ డానికి నయా ప్లాన్ చేశారు. ఆగ స్ట్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూ లంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వా డానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖ రిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు. బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశంకాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం జులై 29) బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్ర పతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణ యం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరం ంగ సభ నిర్వహించడనికి మిగతా 2లో...

## మాజీ సీఎం వైఎస్ జగన్‌పై
# కేంద్రమంత్రి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జులై 29:** ఆంధ్రప్రదేశ్‌లో గత జగన్ ప్రభుత్వ హయాంలో మూడే ళ్ల పాటు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతులకు నగదు ఇవ్వలేదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. అయినా కేంద్ర ప్రభుత్వం సకాలంలో నగదు చెల్లించిందని గుర్తు చేశారు. రాష్ట్రాలు సకాలంలో వారి వాటా ఇవ్వకుంటే.. 12 శాతం వడ్డీ కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయా ల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మంగళవారం మిగతా 2లో...

## ఆనందపడతారనుకుంటే
# సందేహపడుతున్నారు



**ఢిల్లీ:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారణంగా ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ చేపట్టిన ఆపరేషన్‌పై విపక్షాలు సంతోషం వ్యక్తం చేస్తా యనుకుంటే.. సందేహ పడుతున్నాయని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. లోక్ సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేక చర్చలో అమిత్ షా మాట్లాడారు. విపక్ష ఎంపీల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని మం డిపడ్డారు. ఉగ్రవాదులను మట్టుబెడితే ఆనందం వ్యక్తం చేస్తారనుకున్నానని.. కానీ విపక్ష సభ్యు లు సందేహాలు వ్యక్తం మిగతా 2లో...

# హైదరాబాద్ అభివృద్ధిపై
## సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకు రావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికా రులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచిం చారు సీఎం రేవంత్‌రెడ్డి. హైదరాబాద్‌కు అలాం టి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

## పాక్ దాడుల్లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు

చెందిన 12 మంది చిన్నారులు మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. పాక్ దాడులతో తీవ్రంగా ప్రభావి తమైన ప్రాంతాల్లో పూంచ్ టౌన్ ఒకటి.ఇదిలా ఉంటే నిన్న పార్లమెంటులో పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై వాడీవేడీ చర్చ జరిగింది. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ భారత వాయుసేన పలు పాక్ స్థావరాలను ధ్వంసం చేసిందని అన్నారు. చివరకు పాక్ దిగొచ్చి కాల్పుల విరమణను ప్రతిపాదించిందని అన్నారు. ఇక చాలు ఆపేద్దాం అని వారు ప్రకటించారని అన్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ తన సీటులోంచి లేచి.. మీరెందుకు ఆగిపోయారు అని మంత్రిని నిలదీసే ప్రయత్నం చేశారు. దీనికి మంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీకి ప్రశ్న లు అడిగే హక్కు ఉన్నా ముందు తను చెప్పేది వినాలని అన్నారు. ఈ క్రమంలో ప్రతి పక్ష, ప్రభుత్వపక్షఎంపీలనినాదాలతోసభహోరెత్తింది.

## నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల

మాట్లాడుతూ.. సాగర్ గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాగార్జునసాగర్ మనకు ఆధునిక దేవాల యమని అభివర్ణించారు. సాగర్‌కు అప్పటి ప్రధాని నెహ్రూ పునాది వేస్తే.. ఇందిరాగాంధీ ప్రారంభించారని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా 26 లక్షల ఎకరాల ఆయు కట్టుకు నీరు అందుతుందని తెలిపారు. మరోవైపు.. శ్రీశైలం జలాశయానికి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆరు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి స్పెల్‌వే ద్వారా నీటిని నాగార్జున సాగర్‌కు విడుద చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,29,743 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 2,48,900 క్యూసక్కులుగా ఉంది. ఇక ఆరు స్పిల్ వే గేట్ల ద్వారా 1,62 ,942 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు.

## పాక్ అణ్వాయుధ

భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూ ర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు.కాల్పుల విరమణకు ఎందు కు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు.మరో వైపు లోక్‌సభలో హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్,ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## వినే ధైర్యం లేకుంటే ఆ పదవికి అర్హులు కారు

హోం మంత్రి అమిత్ షా ఇందుకు బాధ్యత వహించాలన్నారు. దేశంలో టెర్రర్ ఇన్‌ఫ్రా నడ్డివిరిగిందని కేంద్రం చెబుతున్నప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఎలా జరిగిందని నిలదీశారు. పహల్గాం ఉగ్రదాడిని నిలువరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైం దని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పో యిన కుటుంబాలకు తన సంతాపం తెలియ జేస్తున్నానని అన్నారు.గత ప్రభుత్వాల హయా ంలో జాతీయ భద్రత విషయంలో సాధించిన విజయాలను తక్కువ చేసి చూపిస్తూ బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఖర్గే విమర్శిం చారు. కాంగ్రెస్ ఆయుధాల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే వాళ్లు అబద్ధాల ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. విపక్షాలు పాకిస్థాన్‌కు మద్దతిస్తున్నాయంటూ ఆసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి అసత్యాలతో ప్రజలను ఎక్కువకాలం మభ్యపెట్టలేరని, తామెప్పుడూ పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వలేదని, ఇచ్చే ప్రసక్తే కూడా లేదని స్పష్టం చేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్‌పై

లోక్‌సభలో ఫసల్ బీమా యోజన అమలుపై రాజస్థాన్ ఎంపీ హనుమాన్ బేనివాలా అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం ఇచ్చారు. కొన్ని సార్లు రాష్ట్రాలు తమ వాటా ఇవ్వడం లేదన్నారు. మరికొన్ని సార్లు ఆలస్యం చేస్తున్నాయని పేర్కొన్నారు.

## ఆనందపడతారనుకుంటే

చేస్తున్నారని అన్నారు. ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచించాలంటూ హితవుపలికారు. ఉగ్రవా దులు చనిపోయారన్న సంతోషం వారిలో కనిపించలేదని చెప్పారు. ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు.. ఆధారాలు అన్న చిదంబరం ప్రశ్నకు అమిత్ షా స్పందించారు.

## సుప్రీంకోర్టులో

సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమ తివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. ఆమోద యోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసు పై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయి దా వేశారు.

## బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ

ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లా డారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పద వులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ పలికారు.

## టెర్రరిస్టుల ఏరివేతలో ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర : ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ:**ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందిం చారు. ఉగ్రవాదుల ను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు.ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించా రు.1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు.ఐక్యరాజ్యసమితి భద్రతామండలి లో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# పహల్గాం దాడి ఉగ్రవాదుల్లో ముగ్గుర్ని హతమార్చాం



**న్యూఢిల్లీ:** ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా ఇవాళ షా మాట్లాడారు. పహల్గాం ప్రతీకారాన్ని ధ్రువీకరించారు. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని మట్టుబెట్టినట్లు వెల్లడిం చారు.'పహల్గాంలో పర్యాటకులను హత్య చేశారు. టూరిస్టులను ఉగ్రవాదులు అతికిరాతకంగా హత్య చేశారు. కుటుంబ సభ్యులు ముందే కాల్చి చంపారు. మంతం, పేరు అడిగి మరీ చంపడం దారుణం. పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని హతమార్చాం. ఈనెల 22న శాటిలైట్ ఫోన్ సిగ్నల్ ద్వారా ఉగ్రవాదుల కదలికలను గుర్తించాం. ఆపరేషన్ మహాదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఉగ్రదాడి జరిగిన రోజునే జమ్ము భద్రతపై సమీక్షించాం. ఉగ్రవాదులను ఆశ్రయం ఇచ్చిన వారిని కూడా అరెస్ట్ చేశాం. ఉగ్రశిబిరాలను మట్టిలో కలిపేశాం. ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, జమ్ము పోలీసులకు అభినందనలు' అని అమిత్ షా తెలిపారు. ఉగ్రవాదుల్ని హతమార్చాం అంటే విపక్షాలు సంతోషిస్తాయనుకున్నానని, కానీ సందేహాలు వ్యక్తం చేస్తున్నారంటూ షా వ్యాఖ్యానించారు.నెల నుంచి జల్లెడ పట్టి..జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్ సమీపంలో ఉన్న హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో గడిచిన నెలరోజులుగా ఆ అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. లష్కరే, జైషే ఉగ్రవాదుల కదలికల కోసం గడిచిన 14 రోజులుగా మరింత ముమ్మరంగా నిఘాను పెంచాయి. ఈ క్రమంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో రెండు రోజుల కిందట అనుమానస్పద కమ్యూనికేషన్లను భారత సైన్యం పసిగట్టింది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో దాచిగామ్ నేషనల్ పార్క్ పరిసరాల్లో ముగ్గురు ఉగ్రవాదులను గుర్తించిన భద్రతాదళాలు.. మెరుపు వేగంతో కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఉగ్రవాది సులేమాన్ షాతో పాటు పహల్గాం దాడికి కారణమైన మరో ఉగ్రవాది యాసిర్ హతమైనట్టు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో మరో ఉగ్రవాది అబూ హామ్‌జా కూడా హతమైనట్టు పేర్కొన్నారు. వీరందరూ విదేశీ ఉగ్రవాదులేనని తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్ముకశ్మీర్ పోలీసులు పాలుపంచుకొన్నట్టు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్ అనంతరం జరిపిన సోదాల్లో 17 గ్రెనేడ్లు, ఒక ఎం4 కార్బైన్, రెండు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతాదళాలు స్వాధీనం చేసుకొన్నాయి.

# ఆపరేషన్ సిందూర్‌పై చర్చ



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ లోకతాంత్రిక్ పార్టీ ఎంపీ హనుమాన్ బెనివాల్‌లోక్‌సభలో నవ్వులు పూయించారు. వాడివేడిగా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న సమయంలో ఆయన తన సెటైర్లతో ఆకట్టుకున్నారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ తర్వాత ఇండియాకు పాకిస్థాన్ భార్య అయ్యిందని, ప్రభుత్వం ఆమెను ఇంటికి తీసుకు రావాలని ఆయన వ్యంగ్యంగా మాట్లాడారు. సిందూర్ అని ఎందుకు పేరు పెట్టారో తెలియదు, కానీ, పాకిస్థాన్‌కు ఇండియా సిందూరం పెట్టినట్లుగా ఉందని, హిందువుల నమ్మకం ప్రకారం భారతీయ మహిళలు తన భర్తను సిందూరంగా భావిస్తారని, పాకిస్థాన్‌కు భారత్ సిందూరం పెట్టిందని, అందుకే ఇండియాకు పాకిస్థాన్ భార్యగా మారిందని, ఇప్పుడు కేవలం వధువు అప్ప గింతలు మాత్రమే మిగిలి ఉన్నట్లు ఎంపీ బెనివాల్ పంచ్ వేశారు. వెళ్లి పాకిస్థాన్‌కు ఇంటికి తీసుకురావాలని ఆయన డైలాగ్ విసిరారు. దీంతో సభలో నవ్వులు పూశాయి.ఆయన దగ్గర కూర్చున్న ఎంపీలు కూడా నవ్వును ఆపుకోలేకపోయారు. చాలా సీరియస్‌గా డిస్కషన్ జరుగుతున్న సమయంలో ఎంపీ బెనివాల్ వేసిన సెటైర్‌తో అన్ని పార్టీల సభ్యులు కాసేపు నవ్వుకున్నారు. ఓ దశలో తొందరగా ప్రసంగాన్ని ముగించుకోవాలని ఓ ఎంపీ అరవడంతో.. ఆయన వైపు చూస్తూ మీరు అరగంట మాటా డారు, నన్ను అప్పుడే ముగించేయమంటారా అని అన్నారు. అదే సమయంలో ప్యానల్ స్పీకర్ బజర్ బెల్ కొట్టడంతో మళ్లీ పంచ్ విసిరారు. అయిపోయిందా అంటూ వ్యంగ్యంగా రియాక్ట్ అయ్యారు. దీంతో మళ్లీ ఎంపీలు అందరూ నవ్వుకున్నారు.

# మాజీ మంత్రి శ్రీరాములు సంచలన కామెంట్స్ మట్టి తినే దుస్థితికి తెచ్చారు

- అందరికీ అన్నం పెట్టే రైతులకు ఆకలిచావులు
- యూరియా లేదు.. ఏడాదిన్నరలో 980 మంది ఆత్మహత్య
- సిద్ధరామయ్యను మైసూర్ ఒడయార్‌తో పోల్చడం సిగ్గుచేటు: మాజీ మంత్రి శ్రీరాములు ధ్వజం



**బళ్లారి(బెంగళూరు):** రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత తీవ్రం అయ్యింది.. అందరికీ అన్నం పెట్టే రైతు కొప్పళ జిల్లాలో మట్టితిన్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదిన్నర కాలంలో 980 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారంటూ మాజీ మంత్రి శ్రీరాములు ప్రభుత్వంపై మండిపడ్డారు. బళ్లారిలోని తన నివాసంలో రైతు సంఘం నాయకులు దరూరు పురుషోత్తమగౌడ, జిల్లా ఫర్టిలైజర్స్ యజమానుల సంఘం అధ్యక్షుడు ఐనాత్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మోకా అనీల్ తదితర బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకరు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆత్మహత్య చేసుకున్న రైతులకు కనీసం పరిహారం కూడా ఇవ్వలేదని, మైసూర్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్స వాలు ఎందుకు జరుపుకుంటుందో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఏటా అతివృష్టి, అనావృష్టి లతో అన్నదాత విల విలలాడు తున్నారన్నారు.రైతులకు యూరి యాలు దొరక్క మట్టితింటూ నిరసన వ్యక్తం చేయడం దారుణ మన్నారు. కేంద్ర ప్రభుత్వం పంపే యూరియాను రాష్ట్రంల శ్రీలంక, బంగ్లాదేశ్‌లకు అక్రమంగా పంపిస్తోందని ఆరోపించారు. సిద్ధరామయ్య కుమా రుడు యతేంద్ర తండ్రిని మైసూర్ రాజు ఒడయా ర్‌తో పోలుస్తూ డబ్బాలు కొట్టుకోవడం సిగ్గు చేట న్నారు. రైతుసంఘ నాయకుడు పురుషోత్తమ గౌడ, ఐనాత్‌రెడ్డి తదితరులు ప్రభుత్వంపై మండిపడ్డారు.

# యాపిల్ ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తమిళనాడు

రూ.30 వేల కోట్ల పెట్టుబడులు
- 60 వేల మందికి ఉపాధి అవకాశాలు
- మంత్రి టీఆర్‌బీ రాజా



**చెన్నై:** తమిళనాడు రాష్ట్రం యాపిల్ సప్లయర్స్ అండ్ ఎకో సిస్టమ్ కంపెనీ (యాపిల్ ఎలక్ట్రానిక్స్) హబ్‌గా మారనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టీఆర్‌బీ రాజా వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రూపొందించిన తమిళనాడు ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పథకం కింద రూ.30 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి, 60 వేల మందికి ఉపాధి అవకాశాల రూపకల్పనే ధ్యేయంగా ముందుకుసాగుతున్నట్టు ఆయన తెలిపారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... యాపిల్ గ్రూప్ ఆఫ్ కంపెనీలు దేశంలోని ఇతర రాష్ట్రాల కంటే తమిళనాడులో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయన్నారు.రాష్ట్రంలో అత్యున్నత ప్రమాణాలతో కూడిన మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు ఇలాంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. గత ఏప్రిల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన తమిళనాడు ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పథకం గతంలో కేంద్రం ప్రకటించిన పథకంతో సమానంగా ఉందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక రాయితీలను ప్రకటిస్తూ పెట్టుబడిదారులను ఆకర్షిస్తుందన్నారు.ఈ పథకం కింద రూ.30 వేల కోట్ల పెట్టుబడులు, 60 వేల ఉపాధి అవకాశాలను సృష్టించనున్నట్టు తెలిపారు. యాపిల్ కంపెనీని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు తొలి ప్రాధాన్యత ఇచ్చామని, ఇది విజయవంతంగా పూర్తయిందన్నారు. రాష్ట్రంలోని మౌలికసదుపాయాలు, మానవవనరుల గురించి యాపిల్ కంపెనీ నిర్వాహకులు తెలుసుకుని, రాష్ట్రానికి తొలి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. యాపిల్‌కు వరల్డ్ సప్లయర్‌గా ఫాక్స్‌కాన్ ఉందని, ఇది తమిళనాడులో ఐఫోన్లు తయారు చేసి తొలి ఫోన్లను అమెరికాకు ఎగుమతి చేసిందన్నారు.దేశంలో తమిళనాడు రాష్ట్రం నుంచి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతులు 41.2 శాతం ఉందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 14.65 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను ఎగుమతి చేసినట్టు ఆయన వెల్లడించారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో ఇది 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కొత్త ప్లాంట్ ద్వారా కెమెరా, డిస్‌ప్లే మాడ్యుల్స్, సెన్సార్లు, హెచ్‌డీఐ, లి-ఐయాన్ సెల్స్ వంటి ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను తయారు చేస్తామని మంత్రి రాజా వెల్లడించారు.

# నా చేతులారా వాళ్లను కాల్చి చంపాలనుకునేదాన్ని ఉగ్రవాదుల హతంపై పహల్గాం మృతుడి భార్య



**పహల్గామ్:** మారణహోమానికి పాల్పడిన ఉగ్రవాదుల్లో ముగ్గురిని సోమవారం భద్రతాబలగాలు మట్టుబెట్టడంపై బాధిత కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. జమ్ముకశ్మీర్ లోని శ్రీనగర్ లో పహల్గాం దాడి ఉగ్రవాదులు దాగి ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతాబలగాలు 'ఆపరేషన్ మహదేవ్ పేరుతో వారిని వెతికి హతమార్చాయి. దాంతో ఆ ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబాలు తమకు న్యాయం జరిగిందని హర్షం వ్యక్తం చేస్తున్నాయి.పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్దాలే భార్య ప్రగతి జగ్దాలే ముగ్గురు ఉగ్రవాదుల హతంపై స్పందించారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో తమకు కొంత న్యాయం జరిగిందని అన్నారు. ఉగ్రవాదులను అంతం చేసిన భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన మూడు నెలలుగా తాను ఎంత క్షోభను అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేనని ఉబికి వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ గద్గద స్వరంతో చెప్పారు.'నువ్వు పహల్గాంకు ఎందుకు వెళ్లావు..? నువ్వు తప్ప కుంట ఇంటికి తిరిగి రావాలి' అని తాను తరచూ ఆయన ఫొటోతో మాట్లాడుతున్నానని మీడియా ప్రతిని ధులతో చెబుతూ ప్రగతి జగ్దాలే ఏడ్చారు. ఆ ఉగ్రవాదుల అంతం వార్త కోసం తాము ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. ఇప్పుడు ఆ వార్త విన్నామని అన్నారు. 'నా దగ్గర తుపాకీ ఎందుకు లేదు..? ఉంటే నేనే ఆ ఉగ్రవా దులను నా చేతులారా కాల్చి చంపే దాన్ని' అని తాను తరచూ అనుకు నేదాన్నని ప్రగతి జగ్దాలే చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



గద్వాల్/ఆముదాలపాడు జులై, 29 (తెలంగాణ పత్రిక) : యూత్ కాంగ్రెస్ మనపాడు మండల్ అధ్యక్షుడు కాశపోగు శేఖర్.కాంగ్రెస్ పార్టీ పెద్ద ఆముదాలపాడు గ్రామ అధ్యక్షుడు రవి సీఎం రేవంత్ రెడ్డికి కార్యదర్శి సంపత్ కుమార్.ఫోటోకు పాలాభిషేకం చేయడం జరిగింది అలం పూర్ నియోజ కవర్గంలోని మానవపాడు మండల పరిధిలోని పెద్ద ఆముదాలపాడు గ్రామలోనీ ఇంద్రఇండ్ల మంజూరు ఆయన సందర్భంగా ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగినదికాంగ్రెస్ పార్టీ పెద్ద ఆముదాలపాడు.గ్రామ అధ్యక్షుడు రవి గారు మాట్లాడుతూఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల ప్రభుత్వం నెరవేరుస్తుంది. అర్హుల ందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందిఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం ఇక్కడ ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు పట్టాలు వారి కలలను సహ కారం చేస్తున్నాయిరాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆశ్రయమైన ఇంటిని కల్పించడంలో ఎంతో కృషి చేస్తుందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను గ్రామస్తులను పాల్గొనడం జరిగింది

## శ్రీ రాజరాజేశ్వర నిత్యాన్నదానంకు లక్ష రూపాయల విరాళం



వేములవాడ జులై 29 తెలంగాణ దినపత్రిక :నిజామాబాద్ పట్టణానికి చెందిన మమత – రాజేందర్ దంపతుల వారి కుమార్తె కుమారి జి. రష్మిక పేరున వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ నిత్యాన్నదానం ట్రస్ట్ కు రూపాయలు లక్ష విరాళంగా ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి జి. శ్రవణ్ కుమార్ కు అందజేశారు. అన్నదానానికి విరాళం అంద జేసిన దాతలకు కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నదాన సేవా సమితి జహీరాబాద్ లో అన్నదాన కార్యక్రమం



తెలంగాణ పత్రిక జూలై 29 జహీరాబాద్ :అన్నదాన సేవా సమితి జహీరాబాద్ సుమారు 75 మంది అనాధలకు దిక్కులేని వారికి రోజు రెండు పూటలకు సరిపడు భోజనము ఇవ్వబడును అదేవిధంగా వర్షకాలం పురస్కరించుకొని గొడుగులు ఇవ్వడం జరిగినది చలికాలం రగ్గులు మరియు దసరా పండుగ సమయంలో అందరికి వస్త్రములు కూడా ఇవ్వడం జరుగుచున్నది అన్నదాన సేవా సమితి సభ్యులందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుచున్నాను

## యాద్గర్ పూర్ లో పోలంబాట, భద్రత పై అవగాహన

■ ఏఈ బుజ్జి బాబు ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 29 :కోటగిరి మండలంలోని కోటగిరి సెక్షన్ పరిధిలోని యాద్గార్‌పూర్ డిస్ట్రిబ్యూషన్ పోలం బాట భద్రత అవగాహన కార్యక్రమం కోటగిరి విద్యుత్ శాఖ ఏఈ బుజ్జిబాబుతో పాటు సిబ్బంది కలిసి నిర్వహించారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి భద్రతా చర్యల పై అవగాహన కల్పించారు. ఏ జి ఎల్ మోటార్లకు కెపాసిటర్ల ప్రయోజనాలపై పలు సూచనలు చేశారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు 1912 టోల్ ఫ్రీ నంబర్ సౌకర్యం ఉందని వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ బుజ్జిబాబు సీనియర్ లైన్మెన్ రాములు లైన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ దాస్ లైన్మెన్లు రాజు రవి ఏఎల్ఎం మైమూద్ మాజీ సర్పంచ్ కృష్ణ ఒడ్డెయ్య రైతులు విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగోబా ఆలయాన్ని దర్శించుకున్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 29 :-రాష్టం లోనే ప్రసిద్ధిగాంచిన ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ గ్రామంలో కొలువై ఉన్న అతిపురాతన నాగోబా ఆలయాన్ని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు దర్శించు కున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు ని ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. పూజ కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు మాట్లాడుతూ రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటి సరిగా నాగోబా దర్శించుకున్నానని, ఆ నాగోబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యతో ఉండలన్నారు. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎంపీ వెంట ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ ,మెస్రం వెంకట్ రావు, మెస్రం నాగనాథ్, శేఖర్ బాబు, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు కోసం తండావాసుల నిరాశన



సంగారెడ్డి జూలై 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి జిల్లా కంది మండలం వడ్డెర గూడెం తండావాసులు రోడ్డు కోసం మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు వ్యవసాయ పొలా లకు వెళ్లేందుకు గతంలో 312 నుంచి 35 సర్వే నంబర్లలో దారి ఉండేది. కొందరు రైతులు ఈ దారిని మూసివేయడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. రెవెన్యూ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ యొక్క రోడ్డు వెంబడి నడుస్తున్నాము పొలాల వెంట వెళ్లడానికి కల్పించినటువంటి రోడ్డును కబ్జాదారులు మూసివేయడంతో ఇబ్బందికరంగా మారిందని తండావాసులు వడ్డెనగూడా చెందినటువంటి పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సర్వే నంబర్ల ప్రకారము ఈ యొక్క దారి నడకదారిగా ఉండేది పొలాలకు వెళ్ళేది అందరం చూసినదే కాబట్టి దీన్ని కబ్జా చేయడం సరికాదని దారి విడిచి చేసుకోవడం బాగుంటుందని వారు విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అధికారులకు విన్నవించుకోవడం ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు నిరసనగా తెలపడం జరిగినది.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి వాటిని సంరక్షించాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం
- మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్



వేములవాడ, జూలై 29 తెలంగాణ దినపత్రిక :వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు. వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు.

### ● ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ కోసం కృషి: కలెక్టర్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు. కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మర్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వైద్యుడు "పశువులకు" వైద్యం చేయడం లేదు

- పెద్ద సారు ఎప్పుడు వస్తారో,ఎప్పుడు వెళ్తారో, తెలియని వైనం
- పరేషాన్ లో రైతు సోదరులు






వాంకిడి జూలై 29 (తెలంగాణ పత్రిక) :-వాంకిడి మండల కేంద్రం లోని పశు వైద్యశాల (వెటర్నరీ) వైద్యుడు మరియు సిబ్బంది సమయాయనికి విధులకు హాజరు కాకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఉదయం 11 గంటలు అయినా ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తున్నాయి. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సమయానికి వైద్యశాలకు రావడం లేదు.వచ్చిన వైద్యశాలను తెరచి ఉంచి,వాళ్ళ సొంత పనుల కోసం బయట తిరుగుతున్నారు.మళ్ళీ మధ్యాహ్నం ఒంటిగంట కాక ముందే వైద్యశాలను బంద్ చేసి వెళ్ళి పోతున్నారని ఆరోపణలు వెలు వెత్తుతున్నాయి. వర్షాకాలం లో పశువులకు వచ్చే వివిధ రకాల వ్యాధులకు చికిత్స నిమిత్తం మండలం లోని రైతులు తమ పశువులను టీకాలు, సూదులు మరియు మందుల కోసం దవాఖానకు తీసుకొని వస్తే,ఇక్కడ విధులు నిర్వహించే వైద్యుడు, సిబ్బంది ఎవరు కూడ అందుబాటులో ఉండరని, మేము (రైతులు) 1 గంట నుంచి రెండు గంటల వరకు వేచి చూసి ఇంటికి తీసుకొని వెళ్తున్నాం మళ్ళీ మధ్యాహ్నం 2 గంటలకు వచ్చి చూస్తే వైద్యశాల భవనం కు తాళం వేసి ఉంటుందని , రోజు ఇదే తతంగం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ వైద్యుడిని సంప్ర దించి తమ పైకం తో పశువులకు వైద్యం అందిస్తున్నాము అని, ఇక్కడ పశు వైద్యశాల ఉండి ఏ రైతుకు లాభం లేదని, వైద్యశాల సిబ్బంది పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. వైద్యశాల ఆవరణ పరిశుభ్రంగా లేదని కనీసం నిలబడటానికి కూడా స్థలం లేదని,ఆవరణ లో మొత్తం ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు,పిచ్చల విడిగాగడ్డి ఉందని, ఆవరణ మొ త్తం నీళ్ళు నిలువ ఉంటుంది.విచిత్రం ఏమిటంటే మేము (రైతులు) ఇప్పటి వరకు వైద్యుడిని చూడలేదని,సారు ఎలా ఉం టారో కూడా తెలియదని రైతులు తెలిపారు.ఇకనైనా జిల్లా అది కారులు స్పందించి,పశు వైద్యశాల వైద్యుడు మరియు సిబ్బంది సక్రమంగా విధులకు హాజరయ్యి, సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని రైతులు సంబధిత జిల్లా అధికారులను కోరు కుంటున్నారు.

# ప్రతి మహిళను ఆర్థిక బలోపేతం చేయడ మే ప్రభుత్వం లక్ష్యం

- రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)






కామారెడ్డి,జులై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారుమంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపెట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు.జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి ఈ రోజు పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లీ గవ్వ లేక పోయిన చదువుకోడానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్దింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని అన్నారు.మహిళా సంఘంలో ఎవరైన ఆపతిలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదేవిధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు, 15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని, ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లకు మిషన్ వాత్సాల్య కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు.షబీర్ అలీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు, ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మహిళలు కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ పంపులు, ఉచిత రవాణా సదుపాయం కల్పించామని, 5 లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇస్తున్నామని, ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులకు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వనమహోత్సవం కార్యక్రమలో భాగంగా మంతులు, కలెక్టర్ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి

- బహుజన నాయకులు,తాండ్ర వెంకటేశ్వర్లు



కొత్తగూడెం ఆర్ సి జూలై 29 (తెలంగాణ పత్రిక ) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. పాత కొత్తగూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతు,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ తో రేపు అనగా 30వ తారీకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ దగ్గర బహుజన సంఘాల ఐక్యవేదిక నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాత కొత్తగూడెంలో సన్నాక సమావేశం జరిగింది 78 సంవత్సరాల స్వాతంత్రంలో బీసీలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఎట్టి పరిస్థితులలో ఈసారి బీసీలకు న్యాయం జరగాలని న్యాయం జరిగే వరకు బహుజన సంఘాల ఆధ్వర్యంలో నిరంతర కార్యక్రమాలు నిర్వహిస్తామని కాబట్టి రేపు జరిగే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మేధావులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భూపతి శ్రీనివాస్ రావు బీసీ సంఘం జిల్లా కార్యదర్శినాగయ్య రజక సంఘం జిల్లా నాయకులు భవాని బీసీ సంఘ నియోజకవర్గ నాయకులుచర్మకారుల సంఘం వ్యవస్థాపకులు చదలవాడ సూరి కుంపటి నాగరాజ్ బొట్ల శ్రీనివాస్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తుంపూరి శివ కూరపాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ పంచమి విశిష్టత ప్రాముఖ్యత

**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 29 :**శ్రావణమాసం శుద్ధ పంచమి రోజును (నాగ పంచమి) అంటారు. బ్రహ్మదేవుడు , ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అన్నమాట. "నాగులచవితి" మాదిరిగానే "నాగ పంచమి" నాడు నాగ దేవతను పూజించి , పుట్టలో పాలు పోస్తారు. నాగ పంచమి రోజున నాగ దేవతను పూజించిన వారికి , సంవత్సరం పొడుగునా ఏ సమస్యలూ లేకుండా , అన్నీ సవ్యంగా నెరవేరుతాయి. అంతా అనుకూలంగా ఉంటుంది.చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు , రాయి – రప్ప , చెట్టు – చేమ , వాగు – వరద , నీరు – నిప్పు , అన్నిటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది . హిందువుల దృష్టిలో పాము కుడా పరమాత్మ స్వరూపమే . వేయి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తి కి పాన్పు. వాసుకి పమేస్వరుడి కంఠాభరణం. వినాయకుడు నాగ యజ్ఞోప వీతుడు



## ● నాగ జాతి జననం :

కశ్యప ప్రజాపతికి , కద్రువ దంపతులకు అనంతుడు , తక్షకుడు , వాసుకి , నగినాగుడు , శంఖుడు , కర్కోటకుడు , ఉగ్రకుడు పిందారకుడు , హహుషుడు , ఐరావతుడు మొదలగు వారు జన్మించి కనబడిన వారినల్లా కాటు వేస్తూ భయభ్రాంతులను చేయసాగారు.దాంతో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపానికి గురై వారంతా నశిస్తారని శపించాడు. అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు వినమ్రులై " మమ్మల్ని మీరే సృస్తించి మాకీ విధంగా శాపమివ్వడం న్యాయమా " అని వేడుకున్నారు ."విషయుక్తం గా పుట్టినంత మాత్రాన అందర్నీ కాటువేసి ప్రాణికోటిని నశింప జేయడం తప్పు కదా ' నిష్కారణం గా ఏ ప్రాణినీ హింసించరాదు. గరుడ మంత్రం చదివే వారిని , ఔషధ మని సమేతులను తప్పించుకు తిరగండి. దేవతా విహంగ గణాలకు , జ్ఞాతులైన మీరు మీమీ స్థాన గౌరవాలను నిలిపుకోండి . వాయు భాక్షకులై సాదుజీవులు గా మారండి. మీ నాగులంతా ఆటలా వితల పాతాళ లలో నివాసం చేయండి"అని బ్రహ్మ శాసించగా వారంతా ఆయన ఆజ్ఞను శిరసావహించారు.దాంతో దేవతలంతా నాగులను ప్రశంసించారు. భూలోక వాసులంతా ప్రార్ధనలు చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపన్నమయిన నాగజాతికి కృతజ్ఞతాపూర్వకం గా నాగుల జన్మదినమైన నాగపంచమి రోజున వారిని పూజచేయడం మొదలు పెట్టారు.వైదిక కాలం నుండి కార్తీక మాసం ఐదవ రోజు పంచమి ఉత్సవాలు జరుపుకునే సంప్రదాయం దేశమంతా ఉంది. పుట్టలో ఆవుపాలు , వడపప్పు , చలిమిడి , అరటిపండ్లు , కోడి గ్రుడ్లు జారవిడిచి నైవేద్యం గా సమర్పిస్తారు.పార్వతీ దేవికి పరమేశ్వరుడు చెప్పినట్లు గా పురాణాలలో చెప్పడం జరిగినది. ఓ పార్వతీ దేవి. శ్రావణ మాస శుక్ల పంచమినాడు నాగారాధన చేయడం అత్యంత శ్రేష్టమైనది. ఈ నాగ పంచమి నాడు ద్వారానికి ఇరువైపులా సర్ప చిత్రాలను గోమయంతో రాసి పూజ చేయడం ఎంతో శుభప్రదం. చతుర్థి రోజున ఉపవాస వ్రతాన్ని ఆచరించి పంచమి రోజున బంగారం వెండి , కర్రతోగానీ , లేదా మట్టితోగానీ వారి వారి తాహతుని అనుసరించి ఐదు పడగల పామును చేయించాలి. లేదంటే పసుపు , చందనంతోగానీ ఏడు తలల పాము చిత్ర పటములు గీచి ఆ రూపాలకు జాజి , సంపెంగ , గన్నేరు ఇత్యాది పుష్పాలతో పూజించాలి. పాయసము , పాలు నివేదన చేయాలని పరమేశ్వరుడు వివరించాడని పురాణాలు చెబుతున్నాయి.శ్రావణమాసం , శుక్ల పక్షంలోని పంచమి తిథి నాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర వచనం. ఇదేవిధంగా,కార్తీక మాసంలో వచ్చే శుక్ల పంచమినాడు జరుపుకునే నాగ పంచమి కూడా ఈ సంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారు.అందుచేత శ్రావణమాసమున వచ్చే (నాగపంచమి) రోజున నాగదేవతను పూజించాలి. నాగచతుర్థి రోజున (నాగపంచమికి ముందురోజు) ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి.గరుడ పంచమిగా పిలువబడే నాగపంచమి రోజున సూర్యోదయానికి ముందేలేచి శుచిగా స్నానమాచరించి , ఇంటిని శుభ్రం చేసుకోవాలి.ఇంటి గడప , పూజగదిని పసుపు , కుంకుమలు , పుష్పాలతో అలంకరించుకోవాలి. నాగదేవత ప్రతిమకు నేతితోనూ , పాలతోనూ అభిషేకం చేయించి పెరుగును నైవేద్యంగా పెట్టాలి. పూజ అయ్యాక బ్రాహ్మణుడికి తాంబూలం , పానకం, వడపప్పులతో సహా ఈ నాగప్రతిమను దానంగా ఇవ్వాలి. నాగపంచమి రోజంతా ఉపవాసం ఉండి రాత్రి జాగరణ చేయాలి. ఈ విధంగా చేసిన వారికి నాగరాజులు అనుగ్ర హిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అంతేగాకుండా పాపాల నుంచి విముక్తి లభించడం , సర్ప భయం తొలగిపోవడం వంటివి జరుగుతాయి.

## ● నాగ పంచమి వ్రత కథ

పూర్వము ధనవంతురాలైన ఒక గృహిణి వుడేది ప్రతిరోజూ సర్పాలు అనేకం వచ్చి తనను కాటు వేస్తున్నట్లు గా ఆమెకు కలలు వస్తుండేవి , దానితో ఆమె భయకంపితురాలైంది . ఒక రోజున వారి కులగురువు వారి ఇంటికి వచ్చి ఆమె దీన గాధను విన్నారు. విని "అమ్మా " నువ్వు గతజన్మలో పుట్టలో పాలు పోసేవారిని చూసి ఎగతాళి చేశావు , అందువలన నీకు ఈ జన్మలో ఈ జాడ్యము సంక్రమించినది అని చెప్పి నివారణకోసం నాగపంచమి నోము నోయమని , పాముల భయం తొలగి పోతుందని చెప్పెను. ఆమె అట్లాగే నోచి ఆ స్వప్నాల భయం నుండి విముక్తురాలైనది . నాగపంచమి వ్రత కథల్లో ఇది ఒకటి. ఈ కథ వెనుక ఒక సామాజిక మైన హితవు ఉన్నది .. ఇతరులకు ఎవ్వరికీ ఇబ్బంది కలగని విధంగా ఎవర్కైనా తన కుటుంబ ఆచారాన్ని తానూ పాటిస్తున్నట్లయితే వారిని పరిహసించకూడదు .. ఎవరి విస్వాశము వారిది.మన సంస్కృతిలో పాములు పూజింపబడుతున్నాయి. అలాగే యోగాలో కూడా ఇవి ఎంతో ముఖ్యమైన భూమిక పోషిస్తున్నాయి.. ఒక విధంగా చూస్తే, పాము 'కుండలినికి' సంకేతం. స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు. ఇంకో అంశం ఏమిటంటే పాము జీవ పరిణామ క్రమంలో చాలా ముఖ్యమయిన మలుపు. జీవపరిణామ క్రమంలో 'శరీరం పరంగా కోతి ప్రముఖ స్థానంలో ఉంటుంది , అలాగే 'శక్తి' పరంగా పాము విశిష్ట స్థానంలో ఉంటుంది. మరో అంశం ఏమిటంటే పాములు కొన్ని రకాల శక్తులకు ఎంతో స్పందిస్తాయి. ఎక్కడ ధ్యానానికి అనుకూలంగా ఉంటుందో లేక యజ్ఞయాగాదులు నిర్వహింప బడుతుంటాయో అక్కడికి పాములు ఆకర్షింపబడతాయి. అలాగే పాములు గురించి ఇంకా చాలా విషయాలు ఉన్నాయి.స్వభావం , కదలిక , నిశ్చలత్వం వంటి విషయాల్లో కుండలినికి పాములతో ఉండే పోలిక వల్ల , పామును కుండలినికి సంకేతంగా చూస్తారు.అందుకే ఈ సంస్కృతిలో మీరు పాముని చంపడం నిషిద్ధం. భారతదేశంలో ఒక పాముని చంపినా , ఒక పాము మృతదేహాన్ని చూసినా దానికి అంతిమ సంస్కారం చేయడం ఆనవాయితీ. జీవపరంగా మనిషికి పాముకి ఎంతో దగ్గర సంబంధం ఉండటం వల్ల , ఈ సంస్కృతిలో పాము కూడా మనిషిలాగే ఎప్పుడూ సరైన అంతిమ సంస్కారాన్ని పొందుతూ ఉంది. అందువల్ల ఒక పాముని చంపడం అంటే అది హత్యతో సమానమే.నాకు తెలిసినంత వరకూ పాము లేని గుడి అంటూ ఉండదు. ప్రతి గుడిలో ఎక్కడో ఒక చోట ఒక చిన్న పాము విగ్రహమైనా ఉంటుంది. అన్ని ప్రాచీన దేవాలయాల్లో పాములున్నాయి. క్రొత్తగా , షాపింగు కాంప్లెక్సులలా కట్టిన కొన్ని దేవాలయాల్లో పాములు ఉండకపోవచ్చు. కాని మీరు ఏ పురాతన దేవాలయాన్ని సందర్శించినా అక్కడ పాముల కోసం ప్రత్యేకంగా ఓ స్థానం ఉంటుంది. ఎందుకంటే అది జీవ పరిణామక్రమంలో చాలా ముఖ్యమయిన మలుపు. అంతేకాకుండా , ఎన్నో విధాలుగా జీవ ప్రేరేపణకు కారణం అదే.కాలసర్ప దోషం ఉన్నవారు , ప్రత్యేకంగా నాగ పంచమి రోజున నాగ దేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు. కాలసర్ప దోషం ఉన్నవారికి అనేక కష్టాలు ఎదురౌతాయి. శారీరక అనారోగ్యం కలుగుతుంది. వృత్తి ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురౌతాయి. సవ్యంగా జరగాల్సిన పని కూడా ఆగిపోతుంది. ఊహించని అవరోధాలు వస్తుంటాయి. ఏదో రూపంలో మానసిక అశాంతి కలుగుతుంది. అలాంటప్పుడు , నాగ పంచమి నాడు పుట్టలో పాలు పోసి , కాలసర్ప దోష శాంతి చేయించుకోవాలి. దాంతో దోష నివారణ జరిగి , సుఖసంతోషాలు అనుభూతికి వస్తాయి.

# సారు యూరియా కొరత తీర్చాలి

■ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నాయకులు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 30 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో యూరియా కొరతతో తీర్చాలని, తీవ్రంగా ఇబ్బంది పడుతున్న రైతుల పక్షాన మంగళవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి హాజరైన మంత్రి వివేక్ వెంకట స్వామికి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. రైతులకు మండలంలో యూరియా కొరత లేకుండా రైతులకు సరిపడా యూరియాను అందించాలని కోరారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో గత నెల రోజుల నుంచి కూడా యూరియా లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఇటీవలే చిన్నకోడూరు మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ ఫర్టిలైజర్ షాప్ లో ఉదయాన్నే రైతులు లైన్లో నిలబడి యూరియా కొరకు పడి



కాపులు కాసే పరిస్థితి ఏర్పడదని అన్నారు. గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా అవసరం ఉన్నంత మేరకు గ్రామాల్లోకి లారీలను పంపించి రైతులకు రవాణా చార్జీలు లేకుండా ఏ ఇబ్బంది లేకుండా, చూసుకున్నటువంటి కెసిఆర్, హరీష్ రావు అని అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరానికి ఒక యూరియా బస్తాను ఇస్తూ రైతులను ఇబ్బందికి గురుచేస్తూ ఉన్నారన్నారు.



ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని.. లేని యెడల రైతులతో కలిసి పెద్దఎత్తున నిరసన చేస్తాం అని అన్నారు. కార్యక్రమం లో బిఆర్ఎస్వి అధ్యక్షులు గుజ్జ రాజు, కొలను రఘు, మన్నే ఆనంద్, మిట్టపల్లి సుధాకర్, చెట్టుపల్లి భానుచందర్ , ఎదుల్ల రాజి రెడ్డి, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, పవన్, చందు, పలువురు ఉన్నారు.

# శ్రీ గణేష్ దేవాలయంలో వనమహోత్సవం

■ పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు..
■ వివిధ టెండర్లు వేలం నిర్వహించిన అధికారులు...

**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 29తెలంగాణ పత్రిక :** సికింద్రాబాద్ స్టేషన్ రోడ్ లోని శ్రీ గణేష్ దేవాలయంలో సోమవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ దేవాలయ ఆవరణలో దేవాయలం ఉపకమీషనర్,కార్య నిర్వాహధికారి,ఆలయ చైర్మన్,ధర్మకర్తల సభ్యులు, అర్చకస్వాముల చే వివిధ రకములైన మొక్కలు నాటి వనమహోత్సవం చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీ గణేష్ ఆలయానికి సంబంధించి వివిధ టెండర్లు వేలం నిర్వహించడం జరిగినది.ఆలయంలో వద్ద హోమం సామాగ్రి సరఫరా,చీరలు,దొతులు సేకరించుకొనుట, వివిధ పండుగలలో పూల అలంకరణ చేయుటకు,గాను టెండర్లు ఆహ్వానించడం జరిగినది.. ఈ సందర్భంగా టెండర్లు నిర్వహణ కార్యక్రమం దేవాలయం కార్య నిర్వాహనాధికారి,చైర్మన్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్,ధర్మకర్తల సభ్యులు సమక్షంలో చీరలు,డోతులు సేకరించుట కొరకై నలుగురు టెండర్ దారులు టెండర్లు వేయగా అందులో నవీన్ కుమార్ అనే టెండర్ దారుడు ఒక్క లక్ష 57 వేలకు రూపాయలు కు ఎక్కువగా ధర పెట్టి టెండర్ను దక్కించుకున్నాడు.మిగతావారు తక్కువ కు టెండర్ వేయడంతో వేలం నుంచి తప్పుకున్నారు.అదేవిధంగా ఆలయంలో హోమం





నిర్వహణ సామాగ్రి సరఫరా టెండర్ ఎవరు పాల్గొనలేదు. దేవాలయంలో వివిధ పండగలకు పూల అలంకరణ చేయూటకై టెండర్ ఆహ్వానించిన ఒకరు మాత్రమే టెండర్ వేయటం వల్ల వేలం నిర్వహించలేదు. ఇట్టి టెండర్లకై మరల ఆహ్వానించడం జరుగుతుందని దేవాలయ అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ టెంపుల్ ఈవో రామకృష్ణ,చైర్మన్ ప్రభాకర్ యాదవ్,వి.నరేష్,ముఖేష్ యా దవ్, సాయి,వేణు చారి, బిక్ష పతి,నరే ందర్ ,పిల్లి ప్రభు,వందన,నాగమణి పాల్గొన్నారు..

## కొత్త విధానంలో పెన్షన్ల పంపిణీ పోస్ట్ మాస్టర్ గంగాధర్ అన్నారు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక జూలై 29 :** ఆత్మకూర్ మండల కేంద్రంలో మంగళవారం పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వృద్ధులకు వితంతువులకు వృద్ధాప్య పెన్షన్లు కొత్త విధానం చేపడుతుందని ఆయన అన్నారు ప్రభుత్వం చేపట్టిన నూతన పద్ధతి ప్రకారం పెన్షన్ దారులకు ఫోటో తీసుకుని ఫోన్లో డౌన్లోడ్ చేసి తరువాతనే పెన్షన్ వస్తుందన్నారు ఫోటో సరిగా రాని వాళ్లకు ఏలిముద్ర సహాయంతో పంపిణీ చేయనున్నట్లు పోస్ట్ మాస్టర్ సూపర్డెంట్ ఒక ప్రకటనలో తెలిపారు

## ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన సదస్సు



**తెలంగాణ పత్రిక,(బోయినిపల్లి, జులై, 29) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సును నిర్వహించారు. మల్కాపూర్ గ్రామంలో ఇప్పటివరకు 41 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేశారు. ఇంకా 50 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలనుకున్న రైతులకు అవగాహన కల్పిస్తూ పంటను వేయడం వల్ల అధిక లాభాలు సాధించవచ్చు అని మండల ఉద్యాన శాఖ అధికారి లోకేష్,రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో రైతు సోదరులు, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆయిల్ ఫామ్ రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

## గంభీరావుపేట సామాజిక ఆసుపత్రినీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సమన్వయ అధికారి పెంచలయ్య



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 29 :**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ పెంచలయ్య మంగళవారం రోజున గంభీరావుపేట సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు డెంగ్యూ జ్వరంతో ఆసుపత్రిలో చేరి వైద్యం పొందుతున్న సింగారం గ్రామానికి చెందిన యువకున్ని పరామర్శించి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు ఓ పి సేవలు,ల్యాబ్ సేవలు,ఫార్మసీ మరియు అత్యవసర విభాగాలను పరిశీలించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రి కి వచ్చే రోగులకు అన్ని వేళలా అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.వీరి వెంట డాక్టర్ సింధు,సుష్మ,నాగరాజు, రంజిత్ తోపాటు ఇతర వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి ఘన సన్మానం

■ కొట్టం మనోహర్ ఆధ్వర్యంలో





**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 29 :** కోటగిరి మండల కేంద్రంలోని మాజీ ఎంపీటీసీ డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ స్వగృహం నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుసేన్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమం సందర్భంగా కొట్టం మనోహర్ మాట్లాడుతూ..... మండల అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ దంపతులతో కలిసి ఆజ్ యాత్ర సందర్శించుకొని మక్కాలో మదీనాలో 45 రోజులు ప్రత్యేక ప్రార్థనలు చేసి దైవ దర్శనం చేసుకొని స్వగ్రామానికి తిరిగి వచ్చిన శుభ సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మండల అభివృద్ధితో పాటు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి పంపిణీ చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన బడుగు బలహీన వర్గాల అందరికీ సంతృప్తికరంగా ఉందని కొనియాడారు. రేషన్ కార్డు రానివారు నిరాశ చందుద్దని తెలుపుతూ రేషన్ కార్డు నిరంతర ప్రక్రియ ఉందని రానివారు దరఖాస్తులు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపూర్ మాజీ సర్పంచ్ నారాయణరావు పటేల్ బర్ల మధుకర్ ఏఎంసి డైరెక్టర్ హైమద్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్ పొమ్మేడి గంగాధర్ అబ్బయ్య శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించాలి

### మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందుల లావణ్య-జలపతి



**గొల్లపల్లి జూలై 29 తెలంగాణ పత్రిక :**ఈ నెల 25 తేదీన హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో జగిత్యాల జిల్లా నుండి పాల్గొన్న గొల్లపెల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన చేపూరి మోక్షిత మెరుగైన ప్రదర్శన కనబరిచి కాస్య పదకం గెలిచిన చేపూరి మోక్షత ను గోవిందుల లావణ్య జలపతి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిరుపేద కుటుంబానికి చెందిన మోక్షిత రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అన్నారు గ్రామీన స్థాయిలో ఎంతో మంది క్రీడాకారుల్లో ప్రతిభ దాగి ఉన్నదని సదుపయాలు లేక వెనక బడు తున్నాంని గ్రామీన స్థాయి క్రీడాకారులకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తే జాతీయ స్థాయి అకాడమీలను తల ధన్నే ఫలితాలు తీసుకు వస్తారని క్రీడాకారులకు గ్రామీణ స్థాయిలో సరైన శిక్షణ అందుకే క్రీడాకారులు వెనక బడుతున్నారు అన్నారు రాష్ట్ర స్థాయిలో పథకం గెలి చిన మోక్షిత ని తన విజయానికి గ్రామీణ స్థాయి క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్న కోచ్ మహేందర్ పటేల్ కి కృతజ్ఞతలు తెలిపారు విజయం సాధించిన క్రీదాకారిణిని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ గువ్వా శ్రీనివాస్ డి వై ఎస్ ఓ రవికుమార్, పాదం తిరుపతి అసోసి యేషన్ సభ్యులు రాజు రాజేందర్ సీనియర్ జాతీయ స్థాయి క్రీడాకారిని సోనియా అభినందించారు

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**నర్సంపేట జులై 29 తెలంగాణ పత్రిక :**మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. పాఠశాల ఆవరణ అంతా ఆమె పర్యవేక్షిస్తూ అదే సమయంలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడగడం జరిగింది. మెనూ ప్రకారం మీకు అన్ని అందుతున్నాయా అని విద్యార్థులను అడగడం జరిగింది. దానికి విద్యార్థులు అన్ని వసతులు బాగున్నాయని చెప్పడం జరిగింది. తదనంతరం సంధ్యారాణి వంటగదిని మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి అన్ని బాగున్నాయని సంతృప్తిని వ్యక్తపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య ఏటీపీ సతీష్ డిప్యూటీ వార్డెన్ సమత ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
బుధవారం,
జూలై 30, 2025
కరీంనగర్



# వీధి కుక్కల దాడిలో 200 నాటు కోళ్లు మృతి

■ ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 29 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో వీధి కుక్కలు దాడి చేయడంతో 200 కు పైగా నాటు కోళ్లు మృతి చెందాయి నర్మాల గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు నాటు కోళ్లను పెంచుతున్నాడు ఒక్కసారిగా కుక్కలు గుంపుగా షెడ్డులోకి ప్రవేశించి కోళ్లపై దాడి చేయడంతో 200 కోళు మృతి చెందిన దుర్ఘటన జరిగింది. మరికొన్ని కోళ్లు తప్పించుకుని పారిపోతుండగా వాటిని కూడా వెంటాడి చంపేశాయని నర్సింలు తెలిపాడు ఈ ఘటనతో తనకు సుమారు రూ.1లక్ష 50వేల రూపాయలు నష్టం వాటిల్లిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తు తనను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నాడు

## మంగాపురం లో డెంగ్యూ పై ఉచిత డెంగ్యూ టెస్టులు



తల్లాడ తెలంగాణపత్రిక జూలై29 :మండలం లోని మంగాపురం గ్రామం లో డెంగ్యూ టెస్ట్ చేస్తున్న ఏ ఎన్ ఎం. ఆశ వర్కర్. గ్రామ దీపికా.అంగన్వాడి సిబ్బంది. గ్రామంలోని కాలువలు మరియు చెత్తాచెదారం ఉన్న ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో నివసించే వద్దని డెంగ్యూ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ ప్రజలకు తెలిపారు.డెంగ్యూ నివారణకు ముఖ్యమైన మార్గం దోమల వ్యాప్తిని నియంత్రించడం, ముఖ్యంగా నిలిచిపోయిన నీటిలో. ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి లోపల, చుట్టుపక్కల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. దోమతెరలు ఉపయోగించడం, దోమల నివారణ మందులు వాడడం వంటివి కూడా ఉపయోగపడతాయి. డెంగ్యూ నివారణ చర్యలు: దోమల వృద్ధిని తగ్గించవచ్చని తెలిపారు ఇంటి చుట్టూ నీరు నిలిచిపోయే ప్రదేశాలను తొలగించండి. పూల కుండీలు, పాత టైర్లు, డ్రమ్ములలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోండి. డ్రైనేజీ వ్యవస్థను శుభ్రంగా ఉంచండి. పైకప్పు మీద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తపడండి. దోమ కాటు నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి అని గ్రామం లో తిరుగుతూ గ్రామ ప్రజలకు వివరించారుం

## వెంకటాపురం నూతన సిఐ కి ఘన స్వాగతం పలికిన వాడ బలిజ సేవా సంఘం




వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జూలై 29 :ములుగు జిల్లా వెంకటాపురం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నూతనంగా బాధ్యత స్వీకరించిన సిఐ ముత్యం రమేష్ గారికి తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర వాడబలిజ సేవా సంఘంఈ కార్యక్రమంలో తెలంగాణ వి బి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్, అధికార ప్రతినిధి తోట మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు గగ్గూరి రమణయ్య, రాష్ట్ర నాయకులు అల్లి సూరిబాబు, సీనియర్ నాయకులు అల్లి నాగేశ్వరరావు, యువ నాయకులు కొక్కూరి ముత్యాలరావు, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రమేష్, వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్, వాజేడు మండల అధ్యక్షులు గార నాగార్జున్ , వాజేడు మండల అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, కోశాధికారి పానెం సురేష్, వెంకటాపురం అధికార ప్రతినిధి వాదం సుధాకర్, ఉపాధ్యక్షులు సుగంధపు సాంబశివరావు, కొప్పుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డెక్క శేఖర్, బొల్లె మల్లికార్జున్, తోట సతీష్ ,డర్ర గోపి,డర్ర చంటి, ఎర్రాల కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బండ వేణు మిత్ర బృందం



వేములవాడ, జూలై, 29, తెలంగాణ పత్రిక :వేములవాడ పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన రామిని వరలక్ష్మి కి బండ వేణు మిత్ర బృందం తరుపున 25 కేజీల రైస్ బ్యాగ్ ను, 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రామిని వరలక్ష్మి యొక్క పరిస్థితి చూసి బండ వేణు మిత్రబృందం చలించి ఆమె కుటుంబానికి సహాయం చేయాలని అనిపించి బండ వేణు,మిత్రబృందం అందరు కలిసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇలాగే ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని బండవేణు మిత్ర బృందం తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో బండ వేణు, సింహాచలం హరీష్, చేకుర్తి నవీన్, కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్,టీ గ్యారేజ్ ప్రవీణ్, మామిడి రాములు, కట్కమ్ అనిల్ ,బండవేణు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు





ఇల్లంతకుంట జూలై 29 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో పురోహితుడు మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రావణ మంగళవారం ఉదయం కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు.అదేవిధంగా నాగుల పంచమి సందర్భంగా ఎల్లమ్మ గుడి ఆవరణలో పుట్టలో పాలు పోసి అమ్మవారిని దర్శనం చేస్తున్న మహిళలు.

## నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ :తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ నాగ దేవత ఆలయం లో నిర్వహించిన నాగదేవత కళ్యాణ మహొత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత శుభదినమైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురాగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి (సాయి కిరణ్), రమ్మీ, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్.ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్.కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహిళల చైతన్యం తోనే రాజ్యాధికారం

■ జిల్లాఅధ్యక్షులుడాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్



కామారెడ్డి, జులై 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ముదిరాజ్, మహిళల చైత్యన్యంతోనే రాజ్యాధికారంలో వాటా సాధ్యమని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభఅధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ అన్నారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మహాసభమహిళా శక్తి సంఘం" సమావేశంలో ఆయన,మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలోని ముదిరాజ్ మహిళలు,రాజకీయ చైతన్యం పొందితేనే తెలంగాణ రాష్ట్రం లో ముదిరాజ్ జాతికి,రాజ్యాధికారం సాధ్యమని డాక్టర్ విఠల్ ముదిరాజ్,అన్నారు.జాతి,సంస్కృతి,పోరాటం స్ఫూర్తిని ఆయన వివరించారు. జాతి చరిత్రలో మహిళల భాగస్వామ్యం గూర్చివివరించారు.విరోచిత పోరాటాలకు జాతి మహిళ మణులు నాయుకత్వం వహించారన్నారు చరిత్ర హీనూలు గా మరద్దంటే జాతి సాంస్కృతిక సామాజిక, ఆర్థిక రాజకీయ ధర్మ పోరాట యుద్ధం లోభాగస్వాములుగా వుండాలని పిలువు నిచ్చారు. ఇందుకు,ముదిరాజ్ మహసభ నిరంతరంగా మహిళా శక్తి సంఘాల"ను గ్రామ గ్రామాన ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. మహిళ జాతికి రాజ్యాంగం ప్రకారంరావాల్సిన ఆర్థిక,సమానమైన విద్యహక్కు, రాజకీయ హక్కు ఉద్యోగం ఉపాది లతో పాటు "ఓటు హక్కు" విలువను తెలుసుకొనేలా చైతన్యం,కల్గిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాబోయే స్థానిక సంస్థలఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలలో తమ బలాన్ని,బలగన్ని, తెలివినిప్రదర్శించి జాతి బిడ్డలనే, గెలిపించుకోవాలని కోరారు. రాబోయే తరాలకు నేటి ముదిరాజ్ మహిళలే ఆదర్శనంగా నిలవాలని కోరారు. మహిళసంఘాలలో ఉన్నా మన జాతి మహిళలు నాయకురాలుగా రానించాలని సూచించారు.మహిళ,సంఘాలల్లో ఆర్థిక ప్రగతికి, సంబందించిన అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకత్వలను ఛేజిక్కించుకోవాలని వివరించారుమహిళలు ముందుండి నాయకత్వం వహిస్తే జాతికి ప్రభుత్వంలో మార్పు కల్గి జాతికి మేలు జరుగుతుందన్నారు.నేటి,పరిస్థితులను బట్టి మహిళల నాయకత్వం అనివార్యమని జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి. కొరివి నర్సింలు బిబిపేట్ మండల్ చెందిన మాట్లాడుతూముదిరాజ్,తెలిపారు ఈ కార్యక్రమంలో మండల మహా సభ అధ్యక్షురాలు జ్యోతి ముదిరాజ్, గ్రామఅధ్యక్షురాలు, పోచవ్వము దిరాజ్,స్వ ప్నము దిరాజ్,రామక్కముదిరాజ్ బాలమణి ముదిరాజ్,హరిత ముదిరాజ్ కీర్తన ముదిరాజ్ ఎలారెడ్డి మండల అధ్యక్షులు ప్యాలల రాములు ముదిరాజ్, నాగిరెడ్డిపేట మండల,అధ్యక్షులు బాలయ్య ముది రాజ్, జిల్లా నాయకులు సంతోష్ ముది రాజ్, తదితరులుపాల్గొన్నారు

# పిహెచ్ సిని సందర్శించిన డిఎంహెచ్ఓ





తెలంగాణ పత్రిక జులై 29 ఖమ్మం స్టాపర్/ చింతకాని :ఖమ్మం జిల్లా చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయ్ సందర్శించారు ఈ సందర్భంగా మండలంలో సీజనల్ వ్యాధులకు స్పెషలాఫీసర్ గా నియమించిన నాగులంచ గ్రామంలో పర్యటించి పలు విభాగాల సీజనల్ వ్యాధులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు గ్రామంలో జ్వర పీడితులు ఉన్నారని స్వయంగా అడిగి తెలుసుకున్నారు అలాగే ఇప్పటినుంచి ఆశాలు వర్కర్లు సిబ్బంది ప్రతిరోజూ ఫ్రైడే డ్రై డే నిర్వహించి జర్వాలు గ్రామంలో సర్వే చేసి ప్రజలకు తెలియజేయవల్లని సూచించారు. అదేవిధంగా వర్షాలు అధికంగా ఉన్న సందర్భంలో లార్వాణి వెంటనే తొలగించి దోమల బాధ నుండి అరికట్టుకోవాలని దోమతెరలు వాడవలనని మరియు యాంటీ లార్వా మెథడ్స్ ను తీమ పాస్ లాంటివి మొదలైనవి పిచికారి చేపించవలెనని సూచించారు అలాగే మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సందర్శించినారు గ్రామంలోని ప్రజలకు తగు సూచనలు.కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగవలెనని సూచించారు. ఆరోగ్యం మీద అశ్రద్ధ చేయకుండా వెంటనే ఆరోగ్య ఆశ కార్యకర్త వద్దకు వెళ్లి రక్త పరీక్షలు చేయించుకొని తగ్గని పక్షంలో వెంటనే చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి వైద్యాధికారి ఆధ్వర్యంలో చికిత్స చేయించుకోగలరని సూచించినారు. అలాగే చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినారు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మండలంలో ఏ గ్రామంలో జ్వర పీడితులకు వెంటనే రక్త పరీక్షలు జరిపి తగు చికిత్సలు అందించవలసిందిగా సూచించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు మాధవ్.సిహెచ్ఓ వీరేందర్ సూపర్వైజర్ కృష్ణారావు సిస్టర్ లక్ష్మి ఆశాలు దైవమా సుజాత పద్మ అదేవిధంగా గ్రామ సెక్రెటరీ రామారావు పంచాయతీ సిబ్బంది నాగేశ్వరావు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

■ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
■ 18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
■ 40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు





వేములవాడ, జూలై,29, తెలంగాణ పత్రిక :వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు ,కళాశాలలు , రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు.హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.నూతనంగా 11 వేల టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేసి ప్రభుత్వ పాఠశాలలో నియమించామని అన్నారు.ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు పదోన్నతులు పారదర్శకంగా చేశామని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నామని, ఐటిఐ కళాశాలను రతన్ టాటా కంపెనీతో అనుసంధానం చేసుకొని అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్లుగా మారుస్తున్నామని అన్నారు. 200 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 20 నుంచి 25 ఎకరాల స్థలంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేసుకున్నమని అన్నారు. వేదాలకు సంబంధించిన ఆల్ ఇండియా పరీక్షలు వేములవాడ రాజన్న ఆలయంలో జరగాయని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను వేములవాడ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని తెలిపారు.

# రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తుండ్రు

■ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల, కర్మాగారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి







సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 29 (తెలంగాణ పత్రిక):రాష్ట్రంలో 10 సంవత్సరాలుగా ప్రజలు కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల, కర్మాగారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.మంగళవారం సిద్దిపేట పట్టణంలోని కొండా మల్లయ్య గార్డెన్స్ లో సిద్దిపేట అర్బన్ మండలం మరియు సిద్దిపేట రూరల్ మండలాలకు... చిన్నకోడూరు, నారాయణరావుపేట మండల కేంద్రాల్లో రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల, కర్మాగారాల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవ చేయాలని అలోచించి.. ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, మరియు కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు ఏమాత్రం ఉపయోగం లేదని.. పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.9 వేల కోట్లు సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేసిందని.. రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం మాత్రమే కాకుండా 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు ఇలా అనేక పథకాలు రేషన్ కార్డుల ద్వారా అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇంకా కొత్త కార్డులు అందిస్తాము, అదనంగా పేర్లను చేర్చుతాము...రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 8 లక్షల కోట్ల రుణాలున్నప్పటికీ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అపలేదన్నారు. వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజి రుణాలను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం అని గుర్తుచేశారు. మన రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల్ని చూసి ఇతర రాష్టలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన పేద ప్రజలకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 12 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చాము.. అదేవిధంగా పేద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తూ మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినామని, జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేస్తామన్నారు. క్యాబినెట్ మీటింగ్ లో సీఎం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా.., ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా పరిరక్షించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు కట్టేందుకు ప్రభుత్వం చర్య తీసుకుందని... సిద్దిపేట అభివృద్ధి కోసం అవుసరమైన నిధులు తీసుకొస్తానని... అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిదే అని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కె.హైమావతి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇప్పుడు అందిస్తుందని చెప్పారు. జిల్లాలో 26000 కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో 9971 కొత్త కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని... ఈ కార్డులలో 30000 మంది సభ్యులున్నారని. 21300 సభ్యులకు పాతకార్డులలో చేర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్,ం సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు

# సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

సంగారెడ్డి జూలై 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :సంగారెడ్డి పట్టణంలో సాయి నగర్ కాలనీలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున (నాగుల పంచమి) అని అంటారు బ్రహ్మదేవుడు ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అన్నమాట నాగుల చవితి మాదిరిగాని పూజించి పుట్టలో పాలు పోస్తారు నాగపంచం రోజున నాగదేవతను పూజించిన వారికి సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా అన్ని స్వయంగా నెరవేరుతాయి అని అంతా అనుకూలంగా ఉంటుందని అందరూ ఆచరిస్తుంటారు. చలి చీమల నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు రాయిరప్పా చుట్టూ చీమ, వేప, వాగు వరద, మీరు, నిప్పు అని అంటారు దైవాన్ని దర్శించే విశిష్టతను కూడా పరమాత్మ పరమేశ్వరుడు వెయ్యి పడగల ఆదేశిషుడు విష్ణుమూర్తికి పరమేశ్వరుడికి కంఠాభరణం అని అంటారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరికీ దంపతులకు అనంతుడు శత్రుడు వాసునికి అఖండ ఉగ్రరూపుడు హనుమంతుడు ఈ శర్యవంతుడు మొదలగు వారు జన్మించి కనబడిన వారి నల్లా కాటు వేస్తూ గారు. దానితో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపాన్ని గురై



వారంతా నశిస్తారని స్థాపించాడు అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు నిమృతులై మిమ్మల్ని మీరే స్వస్తికి మంచిగా వేడుకున్నారు. విశక్తంగా పుట్టినంత మాత్రాన అందరినీ కాటు వేసి ప్రాణిని నశింపజేయడం తప్పు కదా'దాంతో దీవులతో నాగులను ప్రశంసించారు భూలోకము వాసులంతా ప్రార్థన చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపూర్ణమైన నాగజాతికి శుద్ర నాగుల జన్మదినమైన నాగుల పంచమి రోజున వారిని పూజించడం మొదలుపెట్టారు. శ్రావణమాసం శుక్లపక్షంలోని పంచమి తిథినాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర పంచడం ఇదే విధంగా కార్తీక మాసంలో వచ్చి శుక్ల పంచమి నాడు జరుపుకునే నాగపంచమి కూడా ఈ సాంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారు. అందుచేత శ్రావణమాసం మున వచ్చే నాగ పంచమి రోజు నాగదేవతను పూజించాలి నాగ చతుర్థి రోజున నాగపంచం ముందు రోజు ఉపవాస పత్రాన్ని ప్రారంభించాలి. ఇలాంటి పూర్వ ధనవంతులైన ఒకరులో గృహిణి ఉండేది ప్రతిరోజు సర్పంచు అనేకం వచ్చేవి తనను కాటు వేస్తున్నట్లుగా ఆమెకు కలలు వస్తుంది దీనితో ఆమె భయభక్తులు అయింది ఒక రోజున వారి కల గురువు వారి ఇంటికి వచ్చి ఆమె దిన వాతన విన్నారు విని అమ్మ నువ్వు అజ్ఞాతంలో పుట్టలో పాలు పోసి వారికి చూసి ఎగతాళి చేశావు. కాలసర్ప దోషం ఉన్నవారు ప్రత్యేకంగా నాగపంచం రోజున నాగదేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు. సకల సర్పాల దోషం ఉన్నవారికి అనేక కష్టాలు ఎదురవుతాయి ఈ శారీరక అనారోగ్యం కలుగుతుంది వృత్తి ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి నవ్యంగా పెరగాల్సిన పని కూడా అయిపోతుంది. ఇలాంటి అప్పుడు నాగుల పంచము రోజు కాల్ సర్ప దోష శాంతి చేయించుకోవాలని దీంతో దోష నివారణ జరిగి సుఖసంతోషాలు అనుభూతికి పొందుతారని నాగల పంచమి విశిష్టత.

# కేసీఆర్ గారే ముఖ్యమంత్రి కావాలి అని అంటున్న పల్లెలు

- స్థానిక సంస్థల ఎన్నికలు సిద్ధంగా ఉండండి
- అబద్దాల హామీలతో అధికారంలో వచ్చిన పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 29 :- ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని భీంపూర్ మండలంలో గల వడ్డం,డబ్బకుచ్చి,లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన 100 మంది కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీ నుంచి బిఆరెస్ పార్టీ లో చేరిన నాయకులకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీ లో సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఏ పల్లెకు వెళ్లినా ఏ వాడకు వెళ్ళి మళ్ళీ కేసీఆర్ సరే కావాలి మళ్ళీ ముఖ్యమంత్రి అయి రావాలి మాకు సమయానికి రైతు బంధు వేయాలి అని అంటున్నారు అని అన్నారు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థలు కోసం సిద్ధం కావాలి స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా రావచ్చు అబద్ధపు హామీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు రబ్బీ పంట రైతు బందు ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే కనీసం 40 % మంది రైతులకు కూడా రుణమాపి చేయలేదు అని అన్నారు కేసీఆర్ కళ్ళు మొక్కి పదవి తేచ్చున్న నాయకులు కూడా ఈ రోజు కేసీఆర్ మీద విమర్శలు చేస్తున్నారు అని అన్నారుగ్రామంలో తమ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంబించారు..అనంతరం మాజీ ఎంపీటీసీ తొడసం అమృత్ రావ్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మాలలో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ

- ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి
- మండల సమావేశంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 29 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి హాజరయ్యారు జెండా ఆవిష్కరణ అనంతరం మండల కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసంధ్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ జిఎస్ కింద గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగింది
ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ అభివృద్ధి కి రూ. 12 లక్షల కోట్ల నిధులు మంజూరు చేశారు 10 యేండ్ల బిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీ లో జరిగిన అభివృద్ధి ఏం లేదు భారతీయ జనతా పార్టీ కి కార్యకర్తలే బలం బలగం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు కచ్చితంగా గెలుస్తారనీ ధీమా వ్యక్తం చేశారు జిల్లా నాయకత్వం మీకు అండగా ఉంటుంది మీరు ఎప్పుడు పిలిచినా వచ్చి ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నాను బి ఆర్ఎస్,కాంగ్రెస్ వైఫల్యాలు చెబుతూ కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు గంభీరావుపేటలో వార్డ్ మెంబెర్ నుంచి 13 ఎంపిటిసిలు జడ్పిటిసి వరకు అన్ని మనమే గెలువాలి అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడె రమేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్ స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పొన్నాల తిరుపతిరెడ్డి జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ,గడ్డమీది ప్రసాద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ మండల ప్రధాన కార్యదర్శి విగ్నేష్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

- 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి
- వలిగొండ లో జరిగిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివ రావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి..



తెలంగాణ పత్రికా వలిగొండ మండలం జూలై 29 : కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవే పెట్టడతో అందులో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తెలిపిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్లో దాని ప్రవేశ పెట్టకుండా ఆడుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.మంగళవారం రోజున సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను

**● సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు.**

మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్లు రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని అన్నారు.

**● సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో**

మతోన్మాదం రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను రారా దత్తం చేస్తున్న దాని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు.

**● సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ**

గత కేసిఆర్ ప్రభుత్వంలో బునాదిగాని కాలువకు పూర్తి చేయక పోవడంతో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు.ఈ మహాసభకు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, చేడే చంద్రయ్య,అధ్యక్ష వర్గం వహించగా మాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలోగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, నాయకులు పులిపలుపుల మల్లేష్, పట్టణ కార్యదర్శి సల్వార్ది రవీందర్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, కోయ గూర రా మల్లు, సుద్దాల సాయికుమార్, బోడిగే సుదర్శన్, బోడ సునీత, మారోజు నరసింహ చారి, నార్కట్ పల్లి మచ్చగిరి, ఆ ఆంజనేయులు, బంధయ్య, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, చొప్పరి వెంకటేశం పాల్గొన్నారు.

# 6వ తరగతి కోసం స్పాట్ అడ్మిషన్లు

- ఆగస్టు 1న హాజరు కావాలి
- ప్రత్యేకాధికారి ఎ. శివరంజని



చేర్యాల, జూలై 29 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా ధూల్ మిట్ట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ప్రస్తుతం కొమురవెల్లి కమాన్) పాఠశాల యందు 6 వ తరగతి ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్ చేసుకుంటున్నట్లు ప్రత్యేకాధికారి ఎ. శివరంజని తెలిపారు. మంగళవారం ప్రత్యేకాధికారి మాట్లాడుతూ 2025 ఆగస్టు 1న శుక్రవారం నిర్వహించే స్పాట్ అడ్మిషన్స్ కు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యార్థి మరియు తల్లిదండ్రుల పాస్ పోర్ట్ సైజు ఫొటోలు తీసుకొని రావాలని కోరారు. పూర్తి వివరాలకు ధూల్ మిట్ట ప్రత్యేకాధికారిని 7396843646 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు అని తెలిపారు.

## నాగుల పంచమి సందర్భంగా ఆవుపాల పంపిణీ

- లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్స్ ఆధ్వర్యంలో



కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 29 :కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం నాగుల పంచమి సందర్భంగా ఆవుపాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ తెల్ల రవికుమార్ యువసేన సంయుక్త ఆధ్వర్యంలో ఆవుపాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు పెద్ద బజార్ రోడ్డులో ఉదయం ఆవుపాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు పండగ సందర్భంగా ఆవు పాలు ఎంతో విశిష్టతను కలిగి ఉండడంతో వాటిని ఉచితంగా ప్యాకెట్ల రూపంలో అందించారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ అధ్యక్షులు తెల్ల రవికుమార్ కార్యదర్శి హనుమంతరావు పటేల్ సభ్యులు పప్పుల యోగేష్ యువకులు కట్టు రఘువీర్ మహేష్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆపదలో మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ఆపన్నహస్తం

- ఎల్ వో సి లు అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో :నిజామాబాద్ జిల్లాలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చేరిన ముగ్గురికి మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఎల్ వో సి లు మంజూరు చేయించారు.. ఈమేరకు వేల్పూర్ లోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ వో సి కాపీలు అందజేశారు.. సయ్యద్ పీర్ అహ్మద్, బాబాపూర్ గ్రామం రెండు లక్షలు, రాజ్ దూదిగాం గ్రామము, లక్షా 20 వేలు, బాదవత్ షీలా కారేపల్లి గ్రామం రెండు లక్షల ఆర్థిక సాయం కోసం ఎల్ బివో సి లు అందించారు.. పేదవారమైన తమకు చికిత్స కొరకు ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు..

## బోనస్ పేరుతో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



మునగాల - ప్రతినిధి, జూలై 29, (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పిందంతా బోగస్ అని తేలిపోయిందనీ మునగాల మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కోల ఉపేందర్ రావు అన్నారు. మంగళవారం తాడ్వాయి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో ప్రభుత్వానికి విక్రయించిన ధాన్యానికి ఇప్పటివరకు బోనస్ రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. సన్నాలు సాగు చేసిన రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి, ధాన్యం కొను గోలు కేంద్రాల్లోనే అమ్మితే మద్దతు ధర రూ. 2320తో పాటు రూ. 500 బోనస్ ఇస్తామనడంతో ధాన్యాన్ని బయట అమ్మ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. క్వింటాలు ధాన్యానికి 5 కిలోల తరుగుపోతున్నా బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే తీరా మద్దతు ధర రూ. 2320 మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తోంది. మద్దతు ధర డబ్బులే ఖాతాలో పడినట్లు మెసేజ్ రావడంతో రైతులు అయోమ యంలో పడ్డారు. అధికారులను అడిగితే సమాధానం దాట వేస్తున్నారని వాపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు రైతులంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాతంగి వెంకన్న, బీసీ సంఘం నాయకులు కోల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నర్మాల గురుకుల కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి 31న స్పాట్ అడ్మిషన్స్

- ప్రిన్సిపాల్ ఎం సృజన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 29 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల నందు 2025 – 26 విద్య సంవత్సరానికి ఎంపీసీ, బైపిసి మొదటి సంవత్సరానికి మిగిలి ఉన్న సీట్ల భర్తీకి జూలై 31న స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం సృజన తెలియజేశారు విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్(కులం, ఆదాయం, జనన ధ్రువీకరణ) ఎస్ఎస్ సి మార్కుల జాబితాతో కళాశాలకు హాజరుకావాలని మార్కుల మెరిట్ ఆధారంగా అదేరోజు సాయంత్రం ఎంపికైన విద్యార్థినిల జాబితాను తెలియజేస్తామని ప్రిన్సిపల్ తెలిపారు

# ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

- ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న సమక్షంలో



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూలై 29 :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి





**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జూలై 29 :**-ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండలం లోని శుభాష్ నగర్ కాలనిలో మంగళవారం రోజునా పీహెచ్ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు.. సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త గా...రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డ్రైడే ను... ఎస్సి కాలనీ ఇచ్చోడ లో మెడికల్..హెల్త్ క్యాంపు నిర్వహిం చడం జరిగింది. ఇందులో భాగంగా.. రక్తపోటు (బీపీ), మధుమేహ (షుగర్) వ్యాధిగ్రస్తులు టెస్టులు చేశారు.. అలాగే గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా మందులు వాడలని సూచించారు.. ..సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు. అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు...మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో,రాథోడ్ కైలాష్, సుభాష్ (హెల్త్ అసిస్టెంట్), సుధారాణి, పద్మ ఎఎన్ఎమ్స్,..సునీత ఆశ కార్యకర్తలు.. కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్కూల్స్ హాస్టల్స్ భవనాలు పట్టవా

- శిథిలావస్థలో ఉన్న భవనాలు వెంటనే మరమ్మతులు చేయాలి
- పి డి ఎస్ యూ డిమాండ్





**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు స్టూడెంట్ మేనేజ్ మెంట్ హాస్టల్స్ భవనాల మరమ్మతులు చేయించాలనీ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.. పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో మీడియాతో మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్స్ లో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పరిసరాలు పరిశుభ్రంగా లేనందున దోమలతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని చెప్పుకొచ్చారు. అన్ని హాస్టల్స్ స్కూల్స్ లో కిటికీలకు దోమ తెరలు పెట్టాలని, హాస్టల్స్ లో ఏ ఎన్ ఎం లను నియమించాలని ఫుడ్ పాయిజన్ ఘటనలు పునవృతం కాకుండా నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు.. స్థానిక వార్డెన్స్ విద్యార్థులకు అందుబాటులో ఉండాలని రాత్రి వేళల్లో ర్యాగింగ్ జరగకుండా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు హాస్టల్స్ లను సందర్శించాలని కోరారు.. శిథిలా వ్యవస్థలో ఉన్న స్కూలు బిల్డింగ్స్ హాస్టల్స్ మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు.. పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ కార్తీక్, జిల్లా నాయకులు దేవిక,మనోజ్,రాహుల్, మారుపాక రాజేష్, తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు..

# మహోదయ పాఠశాలలో నాగుల పంచమి వేడుకలు



**తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, జూలై 29 (రిపోర్టర్ వంకాయల కార్తీక్) :** చందుర్తి మండలం లింగంపేట గ్రామం లో మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కృష్ణ మాట్లాడుతూ, శ్రావణ మాసంలో శుక్లపక్ష పంచమిని నాగుల పంచమి అంటారు. ఇది హిందువులు జరుపుకునే సాంప్రదాయమైన పండగ అని చెప్పుకొచ్చారు. పాఠశాల ఆవరణంలో ఉన్న పుట్టలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆవు పాలు, పువ్వులు, గోధుమల తో చేసిన పాయసాన్ని నైవేద్యంగా పెట్టి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మంగలి కవిత, ఇందూరి సౌమ్య, కముటం స్వప్న, పాహిమ, మున్నిర, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒపెన్ కరాటే చాంపియన్ పవన్ రాజ్ ను శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,జూలై,29, తెలంగాణ పత్రిక :** నేషనల్ ఒపెన్ కరాటే చాంపియన్షిప్ 2025 లక్ష్మీ గార్డెన్స్ మేడ్చల్ తెలంగాణ లో జరిగిన పోటీలో అండర్ 45 కేజీ కేటగిరీలో ఏజ్ అండర్ 14 -15 లో ఉప్పుల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ గెలుపొందగా, కతాస్ విభాగంలో గోల్డ్ మెడల్ స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ రెండు గోల్డ్ మెడల్, గ్రాండ్ చాంపియన్షిప్ సంపాదించుకున్న సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పవన్ రాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేషనల్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని వేములవాడ ప్రాంతం తెలంగాణ రాష్ట్రనీకి, దేశానికి మరిన్ని మేడల్స్ తీసుకు రావాలని ఆకక్షించారు. దానికి కావలసిన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షుడు బింగి శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి సోమినేని మహేష్, ఉపాధ్యక్షుడు ఉప్పుల దేవరాజు, పొన్నం బాలయ్య, తదితరులు పాల్గొన్నారు. వేములవాడ పట్టణ మున్నూరు కాపు సంఘం తరుపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

# సైబర్ నేరాల పట్ల కస్టమర్లు జాగ్రత్తగా ఉండాలి



**పరకాల నియోజకవర్గం జూలై 30 తెలంగాణ పత్రిక :** అడవి రంగాపురంలో కొమ్మల యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద బ్యాంకులో జరిగే వివిధ రకాల కార్యక్రమాలపై అవగాహన మీటింగ్ జరిగింది. ఈ మీటింగుకు ముఖ్య అతిథిగా లీడ్ బ్యాంకు జిల్లా అధికారి ఆవేలి రాజు హాజరై ఉపన్యాసిస్తూ బ్యాంకులో అమలవుతున్న బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకం 18 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాలు ఉన్నవారు చేరితే సంవత్సరానికి 436 /-రూ. చెల్లిస్తే సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు వస్తాయి. 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వారు ప్రధానమంత్రి జీవన్ సురక్ష పథకంలో 20 రూపాయలు చెల్లించి ఒకవేళ ప్రమాద మరణం జరిగితే నామినీకి రెండు లక్షల రూపాయలు బ్యాంకు చెల్లిస్తది. బ్యాంకు లో అటల్ పెన్షన్ సౌకర్యం, ఆడపిల్లలకు సుకన్య జీవన పథకం లో చేరాలన్నారు. బ్యాంకు వినియోగదారులు తీసుకున్న రుణాలను రెగ్యులర్గా సమయానికి చెల్లించాలని కోరారు. రెగ్యులర్గా సమయనికి చెల్లించిన వారి సివిల్ స్కోర్ బాగా ఉంటుందని అన్నారు. సివిల్ స్కోర్ బాగా ఉంటే ఇతర రుణాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. రుణాలు కావలసిన వారు బ్యాంకును సంప్రదించాలని కోరారు. కొమ్మల యూనియన్ బ్యాంక్ మేనేజర్ సర్వేశ్వరరావు మాట్లాడుతూ పంట రుణం తీసుకున్న రైతులు ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా కట్టుకొని తిరిగి రుణం పొందాలని కోరారు. రెగ్యులర్గా కట్టుకున్న వారికి ప్రభుత్వం రుణ మాఫీ ఇస్తే వర్తిస్తుందని అన్నారు. జి ల్లా ఫైనాన్స్ లిటరసీ కోఆర్డినేటర్ తోగిటి భాస్కర్ మాట్లా డుతూ సైబర్ నేరగాళ్ల వలలో పడద్దని కస్టమర్లను కోరారు. మీ యొక్క ఫోనుకు ఓటీపీ నెంబర్ వచ్చింది మేము బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాము అని మాట్లాడితే ఓటీపీ నెంబర్ చెప్పొద్దని అన్నారు. బ్యాంకు నుంచి ఎవరు ఓటీపీ నెంబర్ చెప్పమని అడగరు. ఒకవేళ ఓటిపి నెంబర్ చెప్తే మీ బ్యాంక్ అకౌంట్ లో ఉన్న డబ్బులు సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తారని చెప్పారు. కావున కస్టమర్లు జాగ్రత్తగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కొండం విజేందర్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ సింగతి కిరణ్ కొమ్మల యూనియన్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ తొగిటి బ్రహ్మచారి, శ్రీకాంత్, బ్యాంకు మిత్ర అనురాధ, గీసుకొండ మండలం ఫైనాన్స్ లిటరసీ కోఆర్డినేటర్లు శ్రీకాంత్,రాజేష్, మౌనిక , మొదలగు వారు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఆకస్మిక తనిఖీలు

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్





**భద్రాచలం జూలై 29 (తెలంగాణ పత్రిక) :** భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్య శాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వర్షాకాలంలో ఆదివాసి గిరిజన గ్రామాలలో వైరల్ ఫీవర్ డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపి, అన్ని రకాల టెస్టులు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయితే తప్పనిసరిగా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ అన్నారు. అనంతరం లేబరేటరీ, ఆపరేషన్ థియేటర్, గర్భిణీ స్త్రీల కాన్పుల గది, కంటి ఆపరేషన్ల వార్డు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ గది, రికార్డులను పరిశీలించారు. గిరిజనులకు అందిస్తున్న వైద్య సౌకర్యాల గురించి ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వివిధ రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి గిరిజనులు వస్తుంటారని, వారికి సరైన వైద్యం చేసి మందులు అందజేయాలని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడకుండా వారి గ్రామాల నుండి అంబులెన్స్ లో తీసుకు రావాలని, డెలివరీ అయ్యే వరకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉన్నది లేనిది పరిశీలించి, తల్లితోపాటు బిడ్డ కూడా సక్రమంగా వైద్య చికిత్సలు చేయాలన్నారు. పీ హెచ్ సీ పరిధిలో పనిచేసే సిబ్బంది గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రత్తలు తీసుకొని, వారికి నెలసరి చికిత్సలు ఏ విధంగా తీసుకోవాలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. లేబరేటరీ, వార్డులలో ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తనకు సమర్పించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం హెచ్ వో సైదులు, ఏటీడీవో అశోక్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, డిప్యూటీ డీ ఎం హెచ్ వో చైతన్య, టీ ఏ శ్రీనివాస్, హెచ్ ఈ వోలు కృష్ణయ్య, లింగా నాయక్, శిక్షణ కేంద్రం ట్యూటర్లు లక్ష్మి, పావని, వార్డెన్ సుశీల, ఏరియా ఆసుపత్రి డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయింది



**తుర్కపల్లి , జూలై 29 (తెలంగాణ పత్రిక) :** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో హిందూ దేవాలయాలకు రక్షణ లేకుండా పోయిందని బిజెపి మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తూ కేవలం వాళ్ల ఓట్ల బ్యాంకు కోసం హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను పట్టించుకోవడం లేదని అన్నారు. రోడ్లపై ఎన్ని దేవాలయాలు, మసీదులు, చర్చిలు ఉన్నా కానీ బంజా రాహిల్స్ పెద్దమ్మ గుడిని కూల్చివేయాల్సిన అవసరం ఏమిటని అన్నారు. కనీసం గుడి యాజమాన్యానికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అర్థరాత్రి దేవాలయం కూల్చివేయడం సిగ్గుచేటని అన్నారు. ఫాతిమా కాలేజ్ పూర్తి చెరువులో కబ్జాలో ఉంటే పట్టించుకోరని అన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీసేలా చేస్తున్నారని, తక్షణమే దేవాలయాన్ని కూల్చిన అధికారులను సస్పెండ్ చేయాలని లేని పక్షంలో హిందువులంతా ఏకమై తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 29 :** బీర్పూర్ మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్దిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలకు కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాల పనులను ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే నిర్మాణాలు ప్రారం భించిన వారు నిర్దేశిత గడువు లోపు, నిబంధ నలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పను లను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశిం చారు.వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటుగురించి వివరిస్తూ అవ గాహన కల్పించాలన్నారు. ఇండ్ల నిర్మా ణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి,ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బం దులు ఉన్నాయా అని ఆరా తీశారు.నిర్మాణాల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను మీ ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.కలెక్టర్ వెంట హౌసింగ్ డి ఈ. భాస్క ర్, డి.పి.ఓ మదన్ మోహన్, తహసిల్దార్ సుజా త,ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సాగిన నాగ పంచమి వేడుకలు



**వీణవంక ప్రతినిధి, జూలై 29( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండల కేంద్రంలో పాటుగా గ్రామ గ్రామాన నాగ పంచమి వేడుకలు మంగళవారం హిందువులు ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాస శుద్ధ పంచమిని నాగపంచమిగా హిందూ భక్తులు గరుడ పంచమి గా జరుపుకుంటారు. నాగ పంచమి పురస్కరించుకొని ఉదయత్ పూర్వం స్నానమాచరించి, కొత్త వస్త్రాలు ధరించి శివాలయం దర్శించి, అనంతరం ఆవు పాలు, పుష్పములు, నైవేద్యములు, పసుపు కుంకుమ, గంధం, ఆగరువత్తులు, కొబ్బరికాయలు, నైవేద్యం తో సహా అన్ని రకాల పూజా సామాగ్రి తో సమీపంలో ఉన్న పుట్ట వద్దకు ఏడు ప్రదర్శనలు చేసి, పసుపు కుంకుమ వేస్తూ, పుష్పములు వేస్తూ, అగరుబత్తులు ముటిస్తూ, ఆవు పాలు పుట్టలో పోస్తూ, నైవేద్యాన్ని నివేదిస్తూ, పుట్ట మట్టి తిలకంగా ధరిస్తూ, నాగదేవత అనుగ్రహ సిద్ధి కొరకు ప్రత్యేక పూజలు చేస్తూ, సంకల్ప సిద్ధితో, కుటుంబ సమేతంగా నాగ దేవతలను దర్శించుకుని, మనసులో స్మరించుకుని టెంకాయలు కొట్టి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు.

# "అడ్లూర్ ఎల్లారెడ్డిలో హైమస్ లైట్లు ప్రారంభం"

- ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపిన నాయకులు



**ఎల్లారెడ్డి, జులై29(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామాభివృద్ధి కోసం ఎంపీ ప్రత్యేక నిధులతో నూతనంగా హైమస్ లైట్లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధి కోసం శాసన సభ్యుడు మదన్ మోహన్ రావును హైమస్ లైట్లు కోరడంతో నిధులు మంజూరు చేసి ప్రారంభించడంతో గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ మహ్మద్ ఇర్షాదొద్దిన్,సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఆకుల సిద్ధిరాములు,చెట్కూరి రాజేశ్వర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ బక్కన్న గారి భాస్కర్,అజీమ్,మాజీ వైస్ ఎంపిపి ఆకుల విఠల్,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ సంకరి రాజలింగం,కాలమల్ల అశోక్,సోషల్ మీడియా ఇంచార్జి నితిన్ గౌడ్,ఆకుల గంగరాజం,చెరుకు ప్రసాద్,శేకెల్లి మహేందర్,దాసరి నర్సింలు పాల్గొన్నారు.

# దేవాలయ శాఖ అసైన్డ్ భూములను రక్షించండి

- సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి

**కామారెడ్డి, జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు దేవాలయ భూములు అసైన్డ్ భూములను కబ్జాల నుండి రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములు దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని రియల్ ఎస్టేట్ వారు కబ్జాలు చేస్తూ వెంచర్ల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు బిక్నూర్ సిద్ధ రామేశ్వర టెంపుల్ సంబంధించిన వెయ్యి ఎకరాల భూమి, మాచారెడ్డి చౌరస్తా వెంకటేశ్వర టెంపుల్ భూములు ,నగర రామయ్య భూములతో పాటు జంగంపల్లి గ్రామంలో 1200 ఎకరాల అసైన్డ్ భూమి, దోమకొండ మండల కేంద్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని పలు ఆలయాల భూములు కబ్జాకు గురైన విషయం ప్రజలకు, నాయకులకు ,అధికారులకు విధితమే దీనిని వెంటనే చర్యలు తీసుకొని రక్షించాలని మంత్రి ని కోరారు. దేవాలయ భూముల



ఆక్రమణ ల వెనక రాజకీయ పలుకుబడి ఉన్న నాయకులు

ఉన్నారని వారి చెర నుండి భూముల సర్వే చేసి కాపాడాలని అన్నారు.అదేవిధంగా జిల్లాలో చెరువులు, కుంటలు కూడా కబ్జాలు చేస్తున్నారని జిల్లా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు ఉంటుందని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్, పాతరాజంపేట్ దగ్గర రైల్వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ఆటోనగర్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో మధ్యలో ఆగిన సమీకృత మాంసం మార్కెట్ , కూరగాయల మార్కెట్ ని పున ప్రారంభించి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. వెంటనే పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రివర్యులతో కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ,మోతీరామ్ నాయక్ ,కొత్త నరసింహులు ,జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ లు పాల్గొన్నారు.

# పదేళ్లలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది

- రానున్న రోజుల్లో మిగతా హామీల అమలుకు కృషి
- ఆదివాసీ గిరిజనులు హక్కుల కోసం సంఘటితం కావాలి మంత్రి సీతక్క






**తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో :**తెలంగాణ ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ పట్టణంలోని హరిత హోటల్లో జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్. బెల్లయ్య నాయక్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసులు గిరిజనులు అమాయకులు అన్నారు. వారు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. వారిపై కొన్ని దుష్టశక్తులు మను వాదాన్ని రుద్దే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఇందిరాగాంధీ హయాం నుండి ఆదివాసుల కోసం దళిత గిరిజనులకు సమాజంలో సమానత్వం కోసం నేటి వరకు కాంగ్రెస్ పార్టీ పనిచేస్తూనే ఉందని గుర్తు చేశారు.. ఆదివాసిల మేలుకోరకు కుల గణన సర్వే అన్నారు. తెలంగాణలో చేసిన సర్వే పై దేశ వ్యాప్తంగా చర్చ జరగుతుందని పేర్కొన్నారు. కుల గణన సర్వే 90 శాతం పూర్తయింది గిరిజనులు న్యాయపరమైన హక్కుల కోసం సంఘటితం కావాల్సిన అవసరం ఉందని ఆకాంక్షించారు. గిరిజనులు మొదట విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గిరిజనులు అటవీ భూములు ,ఇతర వనరులు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లపుడూ పోరాడుతూనే ఉంటుందని చెప్పుకొచ్చారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణాను అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. రానున్న రోజుల్లో మిగతా హామీల అమలు కోసం కృషి చేస్తామని వివరించారు. షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ జల్ - జమీన్ - జంగిల్ ( నీరు,అటవీ, భూ వనరులు) పై గిరిజన హక్కుల కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. సహజ వనరులపై గిరిజనుల హక్కుల కోసం రాహుల్ గాంధీ యాత్ర చేశారని గుర్తు చేశారు. ప్రధానిగా రాహుల్ గాంధీ చూడాలని మనందరి కల అని ఈ కల నిజం చేయడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.. ప్రజల ఆక్రందన, ఆవేదనను అర్థం చేసుకోవడమే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లక్ష్యం అని పేర్కొన్నారు.. గిరిజనుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శించారు. పెట్టుబడి దారుల లబ్ధి కోసం మోదీ ప్రభుత్వం గిరిజనుల హక్కులను లాక్కోవడానికి కుట్ర పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ ఇప్పటికీ మతం పేరిట రాజకీయాలు చేసి ఓట్ల లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోందని అన్నారు. గిరిజనుల కోసం పరితపిస్తున్న నాయకుడు రాహూల్ గాంధీ అని చెప్పుకొచ్చారు.. కాంగ్రెస్ పార్టీ ఆదివాసిల పరిరక్షణ కోసం ఎనలేని కృషి చేసిందన్నారు

# గంభీరావుపేటలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 29 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున (నాగుల పంచమి) అని అంటారు బ్రహ్మదేవుడు ఆదిశేషువును అనుగ్రహించిన రోజు అన్నమాట నాగుల చవితి మాదిరిగాని పూజించి పుట్టలో పాలు పోస్తారు నాగపంచం రోజున నాగదేవతను పూజించిన వారికి సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా అన్ని స్వయంగా నెరవేరుతాయి అని అంతా అనుకూలంగా ఉంటుందని అందరు ఆచరిస్తుంటారు. చలి చీమల నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు రాయిరప్పా చెట్టూ చీమ, వేప, వాగు వరద, మీరు, నిప్పు అని అంటారు దైవాన్ని దర్శించే విశిష్టతను కూడా పరమాత్మ పరమేశ్వరుడు వెయ్యి పడగల ఆదేశిషుడు విష్ణుమూర్తికి పరమేశ్వరుడికి కంఠాభరణం అని అంటారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరికీ దంపతులకు అనంతుడు శత్రుడు వాసునికి అఖండ ఉగ్రరూపుడు హనుమంతుడు ఈ శర్వవంతుడు మొదలగు వారు జన్మించి కపడిన వారి నల్ల కాటు వేస్తూ దానితో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపాన్ని గురై వారంతా నశిస్తారని స్థాపించాడు అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు నిమ్మలుత్తై మిమ్మల్ని మీరే సృష్టికి మంచిగా వేడుకున్నారు. విశ్వంగా పుట్టినంత మాత్రాన అందరినీ కాటు వేసి ప్రాణిని నశింపజేయడం తప్పు కదా'దాంతో దీవులతో నాగులను ప్రశంసించారు భూలోకము వాసులంతా ప్రార్థన చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపూర్ణమైన నాగజాతికి శుద్ధ నాగుల జన్మదినమైన నాగుల పంచమి రోజున వారిని పూజించడం మొదలుపెట్టారు. శ్రావణమాసం శు క్లపక్షంలోని పంచమి తిథినాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర పంచడం ఇదే విధంగా కార్తీక మాసంలో వచ్చి శుక్ల పంచమి నాడు జరుపుకునే నాగపంచమి కూడా ఈ సాంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారు. అందుచేత శ్రావణమాసం మున వచ్చే నాగ పంచమి రోజు నాగదేవతను పూజించాలి నాగ చతుర్థి రోజున నాగపంచం ముందు రోజు ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి. ఇలాంటి పూర్వ ధనవంతులైన ఒకరిలో గృహిణి ఉండేది ప్రతిరోజు సర్పంచు అనేకం వచ్చేవి తనను కాటు వేస్తున్నట్లుగా ఆమెకు కలలు వస్తుండ దీనితో ఆమె భయభక్తులు అయింది ఒక రోజున వారి కల గురువు వారి ఇంటికి వచ్చి ఆమె దిన వాతన విన్నారు విని అమ్మ నువ్వు అజ్ఞానంతో పుట్టలో పాలు పోసి వారికి చూసి ఎగతాళి చేశావు. కాలసర్ప దోషం ఉన్నవారు ప్రత్యేకంగా నాగపంచం రోజున నాగదేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు. సకల సర్పాల దోషం ఉన్నవారికి అనేక కష్టాలు ఎదురవుతాయి ఈ శరీరక అనారోగ్యం కలుగుతుంది వృత్తి ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి నష్టంగా పెరగాల్సిన పని కూడా అయిపోతుంది. ఇలాంటి అప్పుడు నాగుల పంచమి రోజు కాల్ సర్ప దోష శాంతి చేయించుకోవాలని దీంతో దోష నివారణ జరిగి సుఖసంతోషాలు అనుభూతికి పొందుతారని నాగుల పంచమి విశిష్టత.

# వనవాసీ విద్యార్థుల చదువులకు టీవి బహూకరించిన చీమకుర్తి

- తక్షణమే ప్రభుత్వం ఉపాధ్యాయుడు రూ 2,400 లతో టీవీ రీ చార్జ్
- దాతలకు కృతజ్ఞతలు తెలిపిన వనవాసీ గౌరవ సలహాదారులు బీవీఎస్ఎల్ఎన్



**చర్ల, జూలై 28 (తెలంగాణ పత్రిక) :**చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థులకు వినోదం అందించేందుకు రైస్ పేట గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు చీమకుర్తి సాయిచరణ్ (వంశి) మంగళవారం 32 అంగుళాల ప్యానాసోనిక్ ఎల్ ఈ డి టీవీని బహుకరించారు. చదువుతో పాటు క్రమశిక్షణ అందించి విద్యార్థులకు వనవాసీ కళ్యాణ పరిషత్ భరోసా కల్పిస్తుందని, సంస్థ గౌరవ సలహాదారు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బీవీఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు మాట్లాడుతూ సాయి చరణ్ లాంటి యువకుడు ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని, చిన్ననాటి నుండే పేద విద్యార్థులకు భారీ వితరణ అందజేసిన చరణ్ యువకులకు స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థుల అవస రాలకు అనుగుణంగా దాతలు సహకరించడం సంతోష కరమన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరికొందరు చేపట్టి విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేయాలని విజ్ఞప్తి చేసారు. వనవాసీ సంస్థ దేశ వ్యాప్తంగా 256 విద్యార్థి నిలయాల ద్వారా పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతోందని, ఇందులో తామంతా భాగస్వాములు కావడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్వినియోగ పరుచుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అప్పుడే దాతల వితరణకు సార్థకత ఉంటుందని అన్నారు. కాగా ఏడాది పాటు విద్యార్థులు నిరాటంకంగా టివి చూసేందుకు ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు రూ 2,400 లతో రీ చార్జ్ చేయించారు. ఈ కార్యక్రమంలో దాత చీమకుర్తి సాయిచరణ్, వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, నిలయ కమిటీ ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, నిలయ కమిటీ సభ్యులు శివరాజు కిషోర్, రాజేష్, నిలయ కమిటీ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, చెరుకూరి శ్రీకర్, మామిడి శ్యామ్ పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళాపరిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలరేషన్ ప్రోగ్రాం" పైన అవగాహన




**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 29జూలై ( తెలంగాణ పత్రిక) :** వి హబ్ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళలు మరియు మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. వరల్డ్ బ్యాంక్ మరియు కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎం ఎస్ ఎం ఈ నిధులతో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు/ లకు బిజినెస్ యక్సలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుంది అని వీ హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ తెలిపారు. దీనిలో భాగంగా టెక్నాలజీ, ఫుడ్ మాన్యుఫాక్చరింగ్, మరియు హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ %c% డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ %c% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ శ్రీ ఊహ తెలిపారు.కాగా నిర్వహించిన ఈ బూట్క్యాంప్ లో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ విద్యాచందన, డీ. పి.ఎం అనురాధ మరియు వీ హబ్ సభ్యులు పాల్గొన్నారు..

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**గొల్లపల్లి జూలై 29 (తెలంగాణ పత్రిక) :**గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామలో నాగుల పంచమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు శ్రావణమాసం శుద్ధ పంచమి రోజున (నాగుల పంచమి) అని అంటారు బ్రహ్మదేవుడు ఆదిశేషువును అనుగ్రహించిన నాగుల చవితి మాదిరిగాని పూజించి పుట్టలో పాలు పోస్తారు నాగపంచం రోజున నాగదేవతను పూజించిన వారికి సంవత్సరం పొడుగునా ఏ సమస్యలు లేకుండా అన్ని స్వయంగా నెరవేరుతాయి అందరూ ఆచరిస్తుంటారు. చలి చీమల నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు రాయిరప్పా చెట్టూ చీమ, వేప, వాగు వరద, మీరు, నిప్పు అని అంటారు దైవాన్ని దర్శించే విశిష్టతను కూడా పరమాత్మ పరమేశ్వరుడు వెయ్యి పడగల ఆదేశిషుడు విష్ణుమూర్తికి పరమేశ్వరుడికి కంఠాభరణం అని అంటారు. ఇలాంటి అప్పుడు ప్రజలందరికీ దంపతులకు అనంతుడు శత్రుడు వాసునికి అఖండ ఉగ్రరూపుడు హనుమంతుడు ఈ శర్వవంతుడు మొదలగు వారు జన్మించి కపడిన వారి నల్ల కాటు వేస్తూ దానితో సకల దేవతలు బ్రహ్మను వేడుకోగా ఆయన కోపించి తల్లి శాపాన్ని గురై వారంతా నశిస్తారని స్థాపించాడు అప్పుడు వాసుకి మొదలైన నాగులంతా విధాత ముందు నిమ్మలుత్తై మిమ్మల్ని మీరే సృష్టికి మంచిగా వేడుకున్నారు. విశ్వంగా పుట్టినంత మాత్రాన అందరినీ కాటు వేసి ప్రాణిని నశింపజేయడం తప్పు కదా'దాంతో దీవులతో నాగులను ప్రశంసించారు భూలోకము వాసులంతా ప్రార్థన చేశారు నాగులకు. దివ్య ప్రభావ సంపూర్ణమైన నాగజాతికి శుద్ధ నాగుల జన్మదినమైన నాగుల పంచమి రోజున వారిని పూజించడం మొదలుపెట్టారు. శ్రావణమాసం శు క్లపక్షంలోని పంచమి తిథినాడు నాగపంచమి పండుగ వస్తుందని శాస్త్ర పంచడం ఇదే విధంగా కార్తీక మాసంలో వచ్చి శుక్ల పంచమి నాడు జరుపుకునే నాగపంచమి కూడా ఈ సాంప్రదాయానికి చెందినదేనని పండితులు అంటున్నారు. అందుచేత శ్రావణమాసం మున వచ్చే నాగ పంచమి రోజు నాగదేవతను పూజించాలి నాగ చతుర్థి రోజున నాగపంచం ముందు రోజు ఉపవాస వ్రతాన్ని ప్రారంభించాలి. ఇలాంటి పూర్వ ధనవంతులైన ఒకరిలో గృహిణి ఉండేది ప్రతిరోజు సర్పంచు అనేకం వచ్చేవి తనను కాటు వేస్తున్నట్లుగా ఆమెకు కలలు వస్తుండ దీనితో ఆమె భయభక్తులు అయింది ఒక రోజున వారి కల గురువు వారి ఇంటికి వచ్చి ఆమె దిన వాతన విన్నారు విని అమ్మ నువ్వు అజ్ఞానంతో పుట్టలో పాలు పోసి వారికి చూసి ఎగతాళి చేశావు. కాలసర్ప దోషం ఉన్నవారు ప్రత్యేకంగా నాగపంచం రోజున నాగదేవతకు విశేష పూజలు నిర్వహిస్తారు. సకల సర్పాల దోషం ఉన్నవారికి అనేక కష్టాలు ఎదురవుతాయి ఈ శరీరక అనారోగ్యం కలుగుతుంది వృత్తి ఉద్యోగాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి నష్టంగా పెరగాల్సిన పని కూడా అయిపోతుంది. ఇలాంటి అప్పుడు నాగుల పంచమి రోజు కాల్ సర్ప దోష శాంతి చేయించుకోవాలని దీంతో దోష నివారణ జరిగి సుఖసంతోషాలు అనుభూతికి పొందుతారని నాగుల పంచమి విశిష్టత.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి జిల్లా కలెక్టర్



**బీర్కూర్ మండలం (తెలంగాణ పత్రిక) జూలై 29 :**బీర్కూర్ మండలంలోని పల్లె దవాఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.డెంగ్యూ,మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఓ.పి సేవలు,రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్,మెడికల్ ఫార్మసీ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ డిఎంఎచ్ఒ డాక్టర్ శ్రీనివాస్,ఎమ్మార్వో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జంగంపల్లి పల్లె దావకాన ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి ,జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**ఆసుపత్రి పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ తెలి పారు. మంగళవారం భిక్కనూరు మం డలం జంగంపల్లి పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఏఎన్సి చెకప్, తదితర వివరాలను వాకబు చేశారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, సామ్/మామ్ పిల్లల ఆరోగ్య సంరక్షణక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు వాటి ని ధృవీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇస క, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డిప్యూటీ విద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోటగిరిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు

- నాగమ్మ ఆలయం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం





**కోటగిరి తెలంగాణ పత్రిక జూలై 29 :**కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా గల నాగమ్మ ఆలయంలో భక్తులు నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగమ్మ ఆలయం చేయడంతో స్థానిక భక్తులు ఆలయానికి మరమ్మత్తులు చేయించి నాగుల పంచమికి ముస్తాబు చేశారు. నాగుల పంచమి సందర్భంగా నాగమ్మ ఆలయం వద్ద స్తంభం ఏర్పాటు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నాగమ్మకు పాలు పోసి నాగులు సమర్పించుకున్నారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు పాల్గొని నాగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సాయిబాబా, ఈర్గంట రావు, రుద్రంగి సందీప్, మామిడి వెంకటేష్,తెల్ల రవికుమార్, మామిడి శ్రీనివాస్, ఏముల నవీన్, రవి, బ్రహ్మం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను సన్మానించిన నాగేంద్ర వర్మ



**కామారెడ్డి, జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను దోమకొండ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు పిస్సెల నాగేంద్ర వర్మ కేంద్రంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు వినీత్ తో పాటు పలువురు ఉన్నారు.

## 'కాంగ్రెస్ పార్టీలో చేరిన సదాశివనగర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు:మహేందర్ రెడ్డి



**ఎల్లారెడ్డి, జూలై29(తెలంగాణ పత్రిక) :**సదాశివనగర్ మండల బిఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది.ఆ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని విడి హస్తం గూటికి చేరారు.అలాగే అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ముదం సత్యం,శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....గత పాలకుల పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి చెందడంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## వెల్దుర్తి మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించిన మహిళలు



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,29 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం నాగుల పంచమి పురస్కరించుకొని గ్రామంలోని పోచమ్మ,శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, నాగులమ్మకు పాలు పరమాన్నం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నాగులమ్మకు పూజలు చేయడం ద్వారా కోరిన కోరికలు తీరుతాయని, కష్టాలు తొలగిపోతాయని నమ్మకంతో ప్రతి సంవత్సరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని మహిళలు తెలిపారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అమ్మవారికి నైవేద్యం సమర్పించారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

## శ్రీ పంచముఖ హనుమాన్ దివ్య దర్శనం సుభాష్ చంద్రబోస్

- శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామివారి దివ్య క్షేత్రం దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు గవర్నర్ చే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్





చిగురుమామిడి,జూలై29 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల గ్రామ పరిధిలోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రము నాగుల పంచమి సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ నాగదేవతను పుట్టను పంచముఖ హనుమాన్ ను ప్రదక్షణ చేసి అభిషేకం చేసి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రసిద్ధి పొందుతున్న శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రము హనుమాన్ పూజించే భక్తజనం ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆయన వేడుకున్నారు ప్రకృతి సిద్ధంగా ఉన్న ఈ దివ్య క్షేత్రము దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు పశుపక్షాలు బాగుండాలని ఆయన కోరారు పంచముఖ హనుమాన్ దివ్య దర్శనం ఎంతో మహా భాగ్యమని ఆయన పేర్కొన్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పంచముఖ హనుమాన్ దేవాలయ ఉపవాసకులు దేవాలయ వ్యవస్థాపకులు శ్రీ శ్రీ పూజ ఉమేష్ స్వామీజీ వారి వెంట సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చిగురుమామిడి మండల కోఆర్డినేటర్ కోనేటి రవీందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి రక్తదానం



(తెలంగాణ పత్రిక) జులై 29 గరిడేపల్లి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి దామరచర్ల మండలం కళ్ళపల్లి గ్రామంలో నరేష్ కి రక్తదానం చేసే ప్రాణాలు కాపాడిన వ్యక్తులు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లో మేకపోతుల భరత్,మట్టపల్లి వేణు రాక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన ఔదార్యంను పలువురు వైద్యులు అభినందించారు.

## ములకలపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో హై కోర్టు అడ్వకేట్స్, మద్దిశెట్టి బృందం



సత్తుపల్లి, జులై 29 (తెలంగాణ పత్రిక) :హైదరాబాద్ హై కోర్ట్ అడ్వకేట్స్ ప్రశాంత్ గడిపే, రవి కుమార్, ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు వారి బృందం ములకలపల్లి ఎమ్మార్వో కార్యాలయంలో సందర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పొగళ్ళపల్లి గ్రామానికి చెందిన కొత్తూరు జానయ్య భూమి సర్వే నంబరు 269 లో గల 14 ఎకరాల 18 గుంటల భూమిని కొలిచి అప్పచెప్పాలని ఎమ్మార్వో గన్యా నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మార్వో స్పందించి సర్వేయర్ లేరని వారు రాగానే కొలిచి అప్పచెప్తామని ఎమ్మార్వో తెలిపారు. అదే విధంగా ఫారెస్ట్ రేంజర్ రవి కిరణ్ ని కూడా కలవడం జరిగింది. ఫారెస్ట్ రేంజర్ కూడా సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చి సర్వే కి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె సత్యం, పలగాని శ్రీనివాసరావు గౌడ్, పర్స సతీష్ కుమార్ గౌడ్, దొడ్డ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ పి ప్రావిణ్య రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు శుభాకాంక్షలు

- సబ్ కలెక్టర్ ఉమా హారతి



తెలంగాణ పత్రిక జూలై 29 ప్రతినిధి సంగారెడ్డి జిల్లా :నారాయణఖేడ్ డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గారినిమర్యా దపూర్వ కంగా కలిశారు ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు

## డిసెబులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగుల ఉచిత ఆపరేషన్స్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 29 తెలంగాణ పత్రిక : రాజ్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో సమావేశం అయిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి,డిసెబులు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్, డాక్టర్ కీర్తన యాదవ్,ప్రీతి ఫౌండేషన్ గోపాల్ సింగ్ ప్రమోద్.డిసెబులు ఫౌండేషన్ ద్వారా జరిగే ఈ గొప్ప కార్యక్రమం చాలా మంది వికలాంగులకి ఉపయోగపడుతుంది అని చైర్మన్ డాక్టర్ విజయ్ భాస్కర్ తెలిపారు.అదే రోజు మహావీర్ వికలాంగుల సహాయ సమితి ద్వారా వికలాంగులకి ఆర్టిఫీషియల్ లింబ్స్, కాలిఫెర్స్,ట్రైసైకిలు ఇస్తారు అని తెలియచేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ మాసాబ్ ట్యాంక్ లోని బ్లడ్ బ్యాంక్ నిర్మాణం గురించి, ప్రధాన మంత్రి జనరిక్ మెడిసిన్ గురించి వివరించారు.

# పొన్నం మాటలు బాధ్యతారహిత్యం

- ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు



హుజురాబాద్ జూలై 29 (తెలంగాణ పత్రిక) :రైతులకు కావలసిన ఎరువులను సకాలంలో అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని, కానీ మంత్రి పొన్నం ప్రభాకర్ తమకేమీ సంబంధం లేదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వం సరైనటువంటి ఎరువులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని అబద్ధాలు చెప్పడం అతని బాధ్యతరాహిత్యానికి నిదర్శనమని సంపత్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి రాష్ట్రంలో రైతులు వేసే పంటల వివరాలు, వాటికి కావలసిన ఎరువుల విషయంలో ఒక నివేదిక తయారు చేసుకొని దాని ఆధారంగా ఎరువులు తెప్పించి రైతులను ఆదుకోవడానికి ప్రయత్నించవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడం కారణంగానే రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడవలసి వస్తుందని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని సంపత్ రావు ఘాటుగా విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్రంలో ఎలాంటి ఎరువుల కొరత లేదని చెప్పడం అతని యొక్క అసమర్థ పాలనకు నిదర్శనమని సంపత్ రావు చురకంటించారు. రైతులు ఎరువుల కొరకు వ్యవసాయ పనులు పక్కనపెట్టి ఎరువుల షాపుల వద్ద పడిగాపులు కాస్తున్నారని, ఈ విషయాలు వ్యవసాయ శాఖ మంత్రికి తెలవకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ మంత్రి వాస్తవ పరిస్థితి తెలుసుకొని రైతులను ఆదుకోవాలని సంపత్ రావు కోరారు. లేనట్లయితే రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రాష్టమంతా పండుగలా రేషన్ కార్డుల పంపిణీ

- అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తాం
- గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు పంపిణీ
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర జూలై 29 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం మంగపేట జి.వి.ఆర్ గార్డెన్ లో మండలంలోని వివిధ గ్రామాలలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ పమేలాసత్పతితో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ .. నూతన రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్రమంతా ఒక పండుగ ల ఈ కార్యక్రమం కొనసాగుతోంది అని అన్నారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రేషన్ షాపుల ద్వారా 9 రకాల వస్తువులను అందజేసింది అని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దొడ్డు బియ్యం పంపిణీ చేశారు అని ఆ బియ్యం తినలేక ప్రజలు వాటిని అమ్ముకున్నారు పేర్కొన్నారు. అధికారులు సామాన్యుడు అందరూ ఒకేలా సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందిఅని పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకూడదని మూడు నెలలకు ఒకేసారి రేషన్ బియ్యం పంపిణీ చేసింది.మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో చాలామంది మహిళలు పథకాలకు దూరమైనారు అని తెలిపారు. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వరిస్తే ఉరి అని చెప్పాడు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను బందు చేస్తామన్నాడు.నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకే వడ్లు కొనుగోలు చేసింది. సన్న వడ్లకు రూ. 500 చెల్లించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అనిరైతు భరోసా కింద 9 రోజుల్లోనే 9 వేల కోట్లు పెట్టుబడి సహాయాన్ని ప్రభుత్వం రైతు ఖాతాల్లో జమ చేసింది అని తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో 10 ఏళ్లలో ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు. చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తి చేయడంతో పాటు, కుడికాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు. దశాబ్ద కాలం తర్వాత కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి ప్రజల కళ్ళల్లో ఆనందం నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు . జిల్లా కలెక్టర్ పమేలసత్పతి పనితీరు గొప్పగా ఉంది అని హర్షం వ్యక్తం చేసారు.జిల్లాలో వినూత్న కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభినందనలు అందుకుందని తెలిపారు.

- జిల్లా కలెక్టర్ పమేలసత్పతి మాట్లాడుతూ

చాలా కాలంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ నిలిచిపోయింది అని ప్రజలు రేషన్ కార్డులు కావాలని అడిగి అలసిపోయారు. అధికారుల దగ్గర కూడా చెప్పడానికి సమాధానం లేకపోయింది. నూతన రేషన్ కార్డుల కోసం రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని జిల్లాలోని 15 మండలాల్లో 78,500 కొత్త కార్డులు, మార్పులు చేర్పులు రేషన్ కార్డులు వచ్చాయి.జిల్లాలో అత్యధికంగా గంగాధర మండలంలో 5515 రేషన్ కార్డులు మంజూరు అయ్యాయి అని తెలిపారు. రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వం సన్న బియ్యం అందజేస్తుండడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లాభం చేకూరుతుంది అనిఇలాంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఎమ్మార్వో అనుపమ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, అజయ్ రావు, తోట సంధ్య,రోమాల రమేష్, సత్తు కనుకయ్య,కర్ర విద్యా సాగర్ రెడ్డి, గుజ్జుల బాపు రెడ్డి గంగాధర సుదర్శన్,రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముచ్చ శంకర్, చందు, వంగల శ్రీనివాస్,మంత్రి మహేందర్, పానుగంటి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డు దారులకు గుడ్‌న్యూస్

- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



కల్లూరు జులై 29 (తెలంగాణ పత్రిక) :తెలంగాణలో కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు త్వరలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులోకి రానున్నాయి అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ విషయంపై వైద్య, ఆరోగ్యశాఖకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశించడంతో ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు రేషన్ కార్డుల్లో నమోదైన కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుతున్న సంగతి తెలిసిందే. అయితే 2025 జనవరి 1 నాటికి రాష్ట్రంలో ఉన్న మొత్తం 89.95 లక్షల రేషన్ కార్డులకు అనుబంధంగా 2.81 కోట్ల మంది పేర్లు ఆరోగ్యశ్రీ పోర్టల్‌లో నిక్షిప్తమయ్యాయి. వీరికి నెట్‌వర్క్ ఆసుపత్రుల ద్వారా నిబంధనల మేరకు ఉచిత వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

- కొత్తగా 6 లక్షల కార్డులు 30 లక్షల మందికి అవకాశం

ఈ ఏడాది జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 6 లక్షల కొత్త కార్డులు జారీ కాగా, వాటితో కలిసి మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 95.56 లక్షలకు చేరుకుంది. ఇందులో కొత్తగా చేరిన లబ్ధిదారుల సంఖ్య 30 లక్షలు. వీరి వివరాలు త్వరలో ఆరోగ్యశ్రీ పోర్టల్‌లోకి ఎక్కించనున్నట్లు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ తెలిపారు. దీనికి సంబంధించి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ద్వారా అధికారులను తగిన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు.

- 10.72 లక్షల మందికి సేవలు రూ.1,590 కోట్ల బిల్లులు చెల్లింపు

డిసెంబరు 2023లో ప్రభుత్వం మారిన తర్వాత ఆరోగ్యశ్రీ సేవల వినియోగం మరింత పెరిగింది. మంత్రి దామోదర వెల్లడించిన వివరాల ప్రకారం, కొత్త ప్రభుత్వ పాలనలో ఇప్పటి వరకు 10.72 లక్షల మందికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు లభించాయని అన్నారు. ఈ సేవల కోసం ప్రభుత్వం ఆసుపత్రులకు మొత్తం రూ.1,590 కోట్లకు పైగా బిల్లులు చెల్లించినట్లు తెలిపారు.

- ప్రైవేట్ ఆసుపత్రులు ఆసక్తితో ముందుకు

ప్రతి నెలా సగటున రూ.100 కోట్ల వరకు ప్రభుత్వం బిల్లుల చెల్లింపులు చేయడంతో ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్‌లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రస్తుతం 461 ప్రైవేట్ మరియు కార్పొరేట్ ఆసుపత్రులు ఈ సేవలు అందిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన అన్ని ఔషధాలు కూడా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గురుకుల పాఠశాలల్లో రాజకీయాలు తగవు

- యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్



హుజురాబాద్ జూలై 29 (తెలంగాణ పత్రిక) :హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి నిత్యం పత్రికల్లో ప్రసార మధ్యమాల్లో, సోషల్ మీడియా లో కనిపించడం కోసం తనకు నచ్చినట్లు మాట్లాడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిత్యం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడమే టార్గెట్ గా పెట్టుకుని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన నోటికి వచ్చినట్లు అద్దు అదుపు లేకుండా మాట్లాడుతున్నారని ఆయన తీరు చూస్తుంటే హుజురాబాద్ ప్రజలు తలదించుకునే పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తి విమర్శించడం తగదని కాంగ్రెస్ కు బి ఆర్ ఎస్ కు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని పది సంవత్సరాలు అధికారంలో ఉండి చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపించిందని కెసిఆర్ కేటీఆర్ మెప్పుకోసం మరియు ఏదో ఒకటి మాట్లాడి నిత్యం వార్తల్లో ఉండాలని కౌశిక్ రెడ్డి పిచ్చిపిచ్చిగా నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలను మభ్యపెట్టి బ్లాక్ మెయిల్ చేసి చస్తానని గెలిచిన కౌశిక్ రెడ్డి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని తగిన విధంగా బుద్ధి చెబుతామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకుల పాఠశాల వసతులలో మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచడమే కాకుండా గత బిఆరెస్ ప్రభుత్వం కంటే అదునాతన సౌకర్యాలు అందిస్తుంటే అది చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నవని ప్రభుత్వం పట్ల లేని పోనీ నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# సంగారెడ్డి జిల్లా గోవా మద్యం పట్టి వేతకారుతో మద్యం బాటిళ్ల సీజ్

■ పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు



తెలంగాణ పత్రిక జూలై29 :సంగారెడ్డి జిల్లా గోవా మద్యం పట్టి వేతకారుతో పాటు 162 మద్యం బాటిళ్ల సీజ్ సర్పంచి ఎన్నికలు త్వరలో రానున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాలంటే మాత్రం ఇప్పటి నుంచి గ్రామస్థులను, ఓటర్లను కాకా పట్టక తప్పదు. ఈ అలోచలను మదిలో పెట్టకొని కుటుంబ సభ్యులతో గోవాకు వెళ్లారు. అక్కడ గోవా అంతటా పర్యాటించారు. కారులో వెళ్లిన కుటుంబం పెద్ద అడిసెపల్లి నల గొండ జిల్లాకుబయలుదేరారు. తిరుగు ప్రయాణం లో ఏకంగా 162 మద్యాం బాటిళ్లను తక్కువకు వస్తున్నాయని కొనుగోలు చేసుకొని కారులో నింపుకొని వస్తున్న సమయంలో పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న నమస్తే విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. మద్యాంతోపాటు కారును కూడ సీజ్ చేశారు. 112 ఫుల్ మద్యాం బాటిళ్లు ,50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ లిక్కర్ కేసులో జయంత్ రెడ్డి అనే వ్యక్తి అరెస్టు చేయబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం తెలిపారు .ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జీహీరాబాద్ ఎక్సైజ్ స్టేస్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు. గోవా మద్యం బాటిళ్లను పట్టు కున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షాన్‌వాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చంద్‌లు అభినందించారు.

# ఉమ్మడి జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేయాలి



కామారెడ్డి, జులై 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : ఉమ్మడి జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని డాక్టరేట్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రి సీతక్కను కోరారు. ఈ మేరకు మంగళవారం దోమకొండకు వచ్చిన మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు డా.సంతోష్ గౌడ్ మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా ఉమ్మడి నిజామాబాద్జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోతుందన్నారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హెూదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ విశ్వ విద్యాలయంలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. ఇదే విషయమై ప్రభుత్వ పెద్దల ఆదేశానుసారం ఉన్నత విద్యా మండలి కమిటీ ప్రభుత్వానికి నివేదిక అందజేసినప్పటికీ తాత్సరమవుతోందన్నారు.సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కేబినెట్? సమావేశం సోమవారం జరుగగా జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేస్తారని జిల్లా ప్రజలు, విద్యార్థులు ఆశగా ఎదురుచూశామని అసోసియేషన్? అధ్యక్షుడు సంతోష్ గౌడ్ వాపోయారు. ఇప్పటికైనా కళాశాల కోసం అడుగుగు ముందుకు పడితే సంతోషిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ డాక్టరేట్స్ అసోసియేషన్ సభ్యులు సరిత, రాహుల్, రమాదేవి, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలను పరిరక్షించాలి

■ బీజేపీ మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి




ఎల్లారెడ్డి, జులై29(తెలంగాణ పత్రిక):దేవాలయాలను పరిరక్షిస్తూ హిందూ ధర్మాన్ని కాపాడాలని సదాశివనగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుంట రాంరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడే ప్రతి ఒక్కరిని గౌరవిస్తామన్నారు .హైదరాబాదులోని ఓ ప్రాంతంలో పెద్దమ్మ ఆలయం ధ్వంసం అలాగే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ హిందువులను ఉద్దేశించి వ్యాఖ్యానించిన విధానాన్ని ఆయన ఖండించారు.దేశ ప్రజల్లో ఎవరి ధర్మం వారిదని ఎవరి ధర్మాన్ని వారు కాపాడుకోవాలని రాజకీయాల కోసం హిందూ ధర్మాన్ని అవమానిస్తే ఊరుకోమన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రానున్న కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు.మండల ప్రధాన కార్యదర్శి చక్రధర్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు గంగాధర్,గురుడు సాగర్ సాగర్,మండల కార్యవర్గ సభ్యులు మాజీ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి,మండల మాజీ ఉపాధ్యక్షులు మోహన్,మండల కార్యదర్శులు క్యామ నరేందర్, త్రిశెట్టి భాస్కర్,సత్యంరెడ్డి,తిర్మన్ పల్లి సీనియర్ నాయకులు పైడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ వైరా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రికబీ జులై 29 ఖమ్మం స్టాపర్/ వైరా : వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం వైరాలో మిట్టపల్లి గార్డెన్ నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా లీడ్ ఫోర్స్ జిల్లా మానిటర్ యూత్ లీడ్ ఫోర్స్ మాజీ గవర్నర్ పి ఎం జె ఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ విచ్చేసి మాట్లాడుతూ ఈ నెల నుండి 2025 ,26 లయన్స్ నూతన సంవత్సరం ప్రారంభమైందని ఈ సంవత్సరం ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను ఎలా సాధించాలో ఆలోచించే సమయం ఇదని ప్రతి సభ్యుడు తమ లక్ష్యాలను వాటిని ఎలా సాధించాలో ఆలోచించాలని ప్రతి ఒక్కరు నాయకత్వం కోసం సేవ చేయండి సేవ కోసం నాయకత్వం వహించండి అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఎందుకంటే నాయకత్వం మరియు సేవ పరస్పరంగా సహజంగా కలిసి నడుస్తాయని ఒకటి మరొక దానిని ప్రేరేపిస్తాయని అన్నారు మనమందరం సేవా నాయకులం గా ప్రవర్తిస్తే అది గొప్ప ఉద్దేశంతో కూడుకున్న చర్యగా ఉంటుందని ఇప్పటికే ప్రపంచంలోనే అతి పెద్ద సేవ సంస్థగా నిలిచిన లయన్స్ క్లబ్ సేవలు ముందున్న నాయకులుగా నిలుస్తాయని ఇది ప్రారంభం మాత్రమే కానీ ఇంకా చాలా మందిని మరింత ప్రభావం చూపాలి మన సమాజాన్ని ఇంకా మెరుగుపరచాలని అన్నారు మనందరం కలిసి పని చేస్తూ దీని గొప్ప నాయకత్వం మానవతా సేవ అభివృద్ధి మరియు విజయం సాధిస్తామని అన్నారు నూతన క్లబ్బుల ప్రమాణ స్వీకారం ఇన్స్టాలేషన్ ఆఫీసర్ అమృతవల్లి కోటేశ్వరరావు వైరా అధ్యక్షులుగా వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులుగా జాల పుల్లారావు మరియు నూతన కార్యవర్గాన్ని ప్రమాణస్వీకారం చేయించారు ఇండక్షన్ ఆఫీసర్గా యానాల మోహన్ రెడ్డి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నూతన కార్యవర్గం మరింత ఉత్సాహంతో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించి జిల్లాను ముందంజలో ఉంచాలని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం పాస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ పుట్టినరోజు వేడుకలను జిల్లా 320 గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆదేశాల మేరకు అత్యంత ఘనంగా క్లబ్బులు కేక్ కటింగ్ చేసి సభ్యుల మధ్య శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా నిరుపేద నలుగురు మహిళలకు కుట్టుమిషన్లను అతిధులచే అందించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ చిలుకూరి రామకృష్ణ వైస్ డిస్టిక్ గవర్నర్ టు సతీష్ కుమార్ కోడె జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు బెల్లంకొండ ఆంజనేయులు ఇనస్టాలేషన్ ప్రోగ్రాం చైర్పర్సన్ ఉంద్రు శ్యాంబాబు కో చైర్పర్సన్ కొమ్మినేని ఆంజనేయ శివప్రసాద్ రీజన్ చైర్పర్సన్ పెనుగొండ ఉపేంద్రరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు చింత నిప్పు వెంకటయ్య ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్స్ తోటకూర శ్రీకాంత్ చింతలపూడి వెంకటేశ్వరరావు చైల్డ్ వుడ్ క్యాన్సర్ కోఆర్డినేటర్ కొరకుప్పల శ్రీధర్ గౌడ్ లయన్స్ క్లబ్బు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ గద్దె నీరజ వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ జాల మహాలక్ష్మి ఏపూరి రాజారావు పి ఆర్ ఓ పులి కృష్ణ అర్జున్ రావు ఘాట్ సభ్యులు కొల్లా రాంబాబు కన్నదారి హనుమాయమ్మ షేక్ లాల్ అహ్మద్ మచ్చ రామారావు జాల మహాలక్ష్మి ఎలమద్ది శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు మిట్టపల్లి సత్యంబాబు నేని భారతి డాక్టర్ శ్రీధర్ గౌడ్ రాయపూడి రజిని రంగ వాసవి చింతోజు సీత ఏడు నూతల శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# సినారె కలానికున్న ప్రత్యేకత శబ్దశక్తి అర్థ యుక్తి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 29:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం మిర్యాలగూడ మండలం నందు ప్రముఖ కవి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి (సినారె) 94వ జయంతి కార్యక్రమం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారు అని అలాగే ఇప్పటి యువకులకు యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయాలు ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీ ప్రామాణికంగా ఉండటమే వారి యొక్క ప్రతిభకు నిదర్శనమని, వారి రచనల్లో శబ్దశక్తి, అర్థయుక్తి ఎంతోమంది ని ఆకర్షించిందని,సినీ వినీలాకాశంలో నిలిచిన అభినవ అక్షర కర్ణుడుగా "నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని దగ్గర నుండి నేటి అరుంధతి సినిమాలోని జేజమ్మ""""పాట వరకు ఎన్నో వందల పాటలను అందించి సినీ కవిగా కీర్తి గడించారని, ప్రపంచ సాహిత్య సమ్మేళనంలో తెలుగు భాష ప్రతినిధిగా పాల్గొంచుకున్నారని "పల్లెపరిమలం నింపుకొని మట్టిని ముద్దాడిన తెలంగాణ తేజం"కనక వారి సాహిత్య కృషిని నేటి తరం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నదని అందుకే నేటి యువకులు, సాహితివేత్తలు వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి, పి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టె మాధవి, టి శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ ఈవో కి పట్టణ పారిశుద్ధ్యం పట్ల మెమోరాండం అందజేసిన బిజెపి నాయకులు



ముస్తాబాద్ జూలై 29(తెలంగాణ పత్రిక) : ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఈవో కి మండల బిజెపి నాయకులు పరిశు భ్రత గురించి మెమోండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రంలో గత ప్రభుత్వ పెద్దలు ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ముస్తాబాద్ కి ఎవరైనా అతిథులు వస్తే మురికితోని స్వాగతం పలికే పరిస్థితి నెలకొన్నదని అన్నారు. గత ప్రభుత్వం వాళ్ల గ్రామాల్లోకి అవార్డులు తెచ్చుకున్నారు. పచ్చదనం పరిశుభ్రత మీద అనేక అభివృద్ధి పథకాలు చేశారు. ముస్తాబాద్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా చేస్తామని చెప్పి ముస్తాబాద్ పట్టణ ప్రజలకు అందని ద్రాక్ష పండు లాగా చూపించి 10-12 వేల ఓట్ల ప్రజలను మోసం చేశారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కానీ 2011లో కాంగ్రెస్ ప్రభుత్వం 11 లక్షలు రూపాయలు మత్స్య శాఖ నుంచి, మరో 12 లక్షలు జెడ్పి నిధుల నుంచి మంజూరు కాగా వాటితో చేపల మార్కెట్,కూరగాయల షెడ్డు లను నిర్మించారు. గతంలో పొన్నం ప్రభాకర్ వాటిని ప్రారంభిస్తే గత 15 సంవత్సరాల నుంచి అవి అట్లనే ఉన్నాయి వాటిని పట్టించుకునే నాధుడే లేరన్నారు.అట్టి ప్రదేశంలో చెత్తాచెదారం బీర్ బాటిల్స్ మరియు అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారని,సామాన్య ప్రజలు అక్కడినుండి వెళ్లడానికి వీలు లేకుండా ఉందని అన్నారు. ముస్తాబాద్ పరిసర ప్రాంతాల రైతులు నడిరోడ్ల మీద దుకాణాలు పెట్టుకోవాల్సిన దుస్థితి వచ్చింది ఎందుకంటే గత ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం కూరగాయల మార్కెట్లు చాపల మార్కెట్ ని నిర్లక్ష్యం వల్ల ఈ దుస్థితి వచ్చింది అన్నారు. మండలంలోని మురుగునీరు మొత్తం పెద్ద చెరువులోనే కలుస్తుంది మరి పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా ఎట్లా మారుస్తారని అన్నారు. పెద్ద చెరువు కింద చిల్డ్రన్స్ పార్క్ నిర్మిస్తామని గత ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారు కానీ అక్కడ ఉన్న రెండు ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతుందని అధికారులు చర్యలు తీసుకోవాలని బిజెపి మండల పక్షాన డిమాండ్ చేశారు.లేనియెడల భారతీయ జనతా పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లపై విచారణ జరపండి

■ కామారెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం మంగళవారం అంద చేశారు



కామారెడ్డి ,జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : బిక్కనూరు గ్రామంలో ఉన్నటువంటి పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వకుండా జాబ్స్ ఉన్నటువంటి వారికి మరియు అర్హులకు కాకుండా అనర్హులకు ఇవ్వడంతో నిరాశ మిగిలింది కావున తాసిల్దార్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో కేటాయించడం జరిగింది దాంట్లో మాలాంటి నిరుపేద కుటుంబాలకు తీరని అన్యాయం జరిగింది కావున వెంటనే ఇటీవల కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేయడం జరిగింది అప్పటినాటి సర్పంచ్ తునికి వేణు గారి ఆధ్వర్యంలో కొంతమంది నాయకులు మరియు అధికారులు కుమ్మక్కై నిరుపేద లబ్ధిదారుల కుటుంబాలకు ఎంక్వయిరీ చేయకుండానే అదికారులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది వెంటనే మళ్ళీ ఎంక్వయిరీ చేసి నిజమేనా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ అందించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి అందజేశారు

# శారదాంబ మాత విగ్రహం బహుకరణ

■ తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా



శివంపేట/తెలంగాణ పత్రిక 29 :శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో మరో మందిరం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. వేద పండితులు శ్రీ భగలాముఖి శక్తిపీఠం ఉపాసకులు శాస్తుల వెంకటేశ్వర శర్మ సొంత నిధులతో దాదాపు 30 లక్షల రూపాయలతో శారదంబ మాత ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. శృంగేరి జగద్గురు ఆశీస్సులతో జగదాంబ ఆలయ నిర్మాణానికి పూనుకోగా పనులు చివరి దశకు చేరుకున్నాయి త్వరలోనే విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయంలో ప్రతిష్టించేందుకుగాను శారదాంబ మాత పంచలోవ విగ్రహాన్ని సమకూర్చేందుకు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ముందుకు వచ్చారు. దాదాపు 5. లక్షల రూపాయల సొంత నిధులతో ఈ విగ్రహాన్ని నిర్మించడానికి శ్రీ భగలాముఖి శక్తిపీఠం కు తీసుకువచ్చారు శృంగేరి జగద్గురు ముహూర్తం నిర్ణయించి శారదాంబ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం నిర్వహించేందుకు గాను ఏర్పాటు చేస్తున్నట్లు వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మరియుబగలాముఖి అమ్మవారి శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శారదాంబ మాత విగ్రహ దాత తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తెలిపారు.

# నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ ఆలయాల్లో భక్తుల రద్దీ

■ పుట్టలో పాలు పోసి మొక్కలు చెల్లించిన భక్తులు



వేములవాడ జూలై 29 తెలంగాణ దినపత్రిక :వేములవాడ పట్టణంలో నాగుల పంచమి పర్వదినం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం,భీమేశ్వర ఆలయం, సాయిబాబా ఆలయం, నాగులమ్మ గుడి వంటి ప్రముఖ దేవాలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. ప్రతీ ఏడాది శ్రావణ మాసంలోని శుక్ల పక్ష పంచమి నాడు జరుపుకునే ఈ పర్వదినానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. నాగ దేవతను ఆరాధిస్తూ, పుట్టల వద్ద పాలు పోసి, చల్లగా చూడు తల్లి అంటూ భక్తులు వేడుకుంటారు. మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి కుటుంబ సమేతంగా ఆలయాలకి హాజరయ్యారు. పుట్టల వద్ద పాలు పోసి పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయాల వద్ద పూజారులు ప్రత్యేక హెూమాలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తమ ఇంట్లోనూ నాగదేవతకు పూజలు చేసి, పత్రులు, పాలు, పెరుగు, తేనెతో పుట్టలు అలంకరించారు. "నాగదేవత పూజ ద్వారా వంశవృద్ధి, ఆరోగ్యం, శాంతి చేకూరుతుందని భక్తులు తెలిపారు. అలాగే, దేవాలయాల పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

# ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం వేడుకలు




భీమారం జులై 29 తెలంగాణ పత్రిక: జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ లో అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థుల కు మెదటి, రెండవ, మూడవ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా డిప్యూటీ రేంజి ఆఫీసర్ సుధాకర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత మరియు అటవీ సంరక్షణ లో టైగర్ య్నెక్క ప్రాముఖ్యత గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎఫ్ ఎస్ ఓ బి. రాజవ్వ, ఎఫ్ బి ఓ లు బి.శ్రీకాంత్ కె.శివ కుమార్ మరియు పాఠశాల హెడ్ మాస్టర్ఏ.వెంకటేశ్వర్ రావు జి.తిరుపతి వి.కవిత, ఎం.జ్యోతి పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

■ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
■ బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సాయంత్రం
■ 3 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో జిల్లా కలెక్టర్



పెద్దపల్లి , ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) :సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ పేదలకు వరం గ్రామ అధ్యక్షుడు చింత ఆంజనేయులు



(తెలంగాణ పత్రిక న్యూస్ )జులై 30ఉమ్మడి పుల్కల్ :మండల పరిధిలోని బద్రి గూడెం గ్రామానికి చెందిన మ్యాతరి మహేశ్వరి, చింత చంద్రమ్మ, , చింత బిక్షపతి, లకు సీ,ఎం,ఆర్ ,రిలీఫ్ ఫండ్ బద్రి గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింత ఆంజనేయులు గారి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ,ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ సీ,ఎం,ఆర్ ,రిలీఫ్ ఫండ్ దేవుడిచ్చిన వరం లాంటిదని నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు, అందుకు విద్యాశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఈ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని చింత ఆంజనేయులు అన్నారు ,ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటేశం యూత్ అధ్యక్షులు చింత నాగరాజు ఉపాధ్యక్షులు బైరు కృష్ణ , కలాలి రంగా గౌడ్, పార్టీ నాయకులు దశరథ ,చంద్రయ్య, మైసయ్య ,లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు

# తహశీల్దార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సమాచార హక్కు చట్టం సభ్యులు



వాంకిడి జూలై 29 (తెలంగాణ పత్రిక):- వాంకిడి మండల తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్డి.కవిత మరియు నాయబ్ తహశీల్దార్ రాంలాల్ గారిని మంగళవారం జిల్లా సమాచార హక్కు చట్టం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మండలంలో సమాచార హక్కు చట్టం ఏవిధముగా అమలు చేస్తున్నారో జిల్లా సభ్యులు తహశీల్దార్ గారిని అడిగి తెలుసుకున్నారు. తమ సొసైటీ సభ్యులు ప్రభుత్వ అధికారుల సమన్వయంతో నిరంతరం చట్టం బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. మండ లంలోని ప్రతి గ్రామ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేసి, బోర్డు మీద తాజా సమాచారాన్ని ప్రదర్శించాలని ,ప్రజలకు పూర్తిస్థాయిలో అవహాన కార్యక్రమాలు నిర్వహించాలని తహశీల్దార్ గారిని జిల్లా సభ్యులు కోరారు. దానికి డి. కవిత గారు సానుకూ లంగ స్పందించారని జిల్లా సమాచార చట్టం ఉపాధ్యక్షులు జాడి ప్రవీణ్ గారు వెల్లడిం చారు.డివిజన్ కార్యదర్శి రత్నం తిరుపతి సమాచార హక్కు చట్టం కార్యకర్తలు మున్న,సునీల్, పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

- ఆసుపత్రి విధులకు సకాలంలో హాజరు కావాలి
- మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో నలుగురు సిబ్బందికి మెమోలు జారీ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





పెద్దపల్లి ,ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) :విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలో ఉదయం 11.30 గంటల వరకు ఆర్.ఎం.ఓ డాక్టర్ టి.వి. రాజశేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజశేఖర్, ఎం.ఎన్.ఓ శంశీర్ ఖాన్, ఎన్.సి.డి కాంట్రాక్ట్ ఉద్యోగి సాహితీ ప్రియ లు విధులకు హజరు కాకపోవడాన్ని జిల్లా కలెక్టర్ గమనించారు.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం లేదా సమయపాలన పాటించకుండా ఆసుపత్రికి లేటుగా రావడం, బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేయకపోవడం పై 3 రోజులలో వివరణ ఇవ్వాలని తెలుపుతూ కలెక్టర్ మెమో జారీ చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఆసుపత్రి విధులను వైద్య సిబ్బంది, వైద్యులు ఖచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఘనంగా సి. నారాయణ రెడ్డి జయంతి వేడుకలు

- అక్షర శిల్పి, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి నా రే జయంతి
- కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్



కోదాడ : జూలై 29 :పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ సి నారాయణ రెడ్డి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ. తెలుగు సాహిత్యానికి సీనారే చేసిన కృషిని కొనియాడినారు, సి. నారాయణ రెడ్డి ఫోటో కు పూలమాలంకరణతో ఘనంగా నివాళులర్పించారు. తెలుగు సాహిత్య రత్నం, అక్షర శిల్పి, జ్ఞానపీట్ అవార్డు గ్రహీత, కవి, రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని తెలిపినారు. పాఠశాల తెలుగు డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు ఎం. వీర బ్రహ్మచారి, ఎం. జానకి రామ్, ఎం, చిన్నప్ప మాట్లాడుతూ తెలుగువారి సాహిత్య ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన డాక్టర్ సి. నారాయణ రెడ్డి జీవిత విశేషాలు జూలై 29, 1931 తెలంగాణ రాష్ట్రంలో వేములవాడ సిరిసిల్ల జిల్లాలో జననం, రచనలు, అవార్డులు, సాహిత్య సేవ , సినిమా పాటల రచయిత, గురించి విద్యార్థులకు వివరించి చెప్పినారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్ప మనసు చాటుకున్న గ్రీన్ కో ఫౌండేషన్





భీమారం జులై 29 తెలంగాణ పత్రిక: భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల లో గ్రీన్ కో ఫౌండేషన్ (సోలార్ కంపెనీ) వారు 22 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ ను పిల్లలకు మంచి త్రాగు నీరు లేదని తెలుసుకొని పాఠశాలకు సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , సైట్ ఇంచార్జ్ సీహెచ్. రాజు, హెచ్ఆర్ ఏం. సంతోష్ , సీనియర్ అసోసియేట్ కె. రమేష్ మరియు కె. ప్రశాంత్, డి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిపిడ్ మొక్కలు నాటిన ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క

- మొక్కలు నాటిన దివ్యాంగ్ విద్యార్థిలు
- నిపిడ్ లో ఇస్మాయిలీ సివిక్ కమ్యూనిటీ, అగాఖాన్
- సోషల్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యం లోని వనమహోత్సవం













సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 29తెలంగాణ పత్రిక : వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఉపముఖ్య మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు.బోయిన్ పల్లి మనోవికాస్ నగర్లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్ మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చ్యువల్ డిసేబిలిటీస్(ఎంఐఈపిఐడి) లో ఇస్మాయిలీ సివిక్ కమ్యూనిటీ ఆధ్వర్యంలోని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు పర్యావరణ పరిరక్షణ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు స్థానిక ఎమ్మెల్యే, అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ అంజుమ్ ఖేతాని, సికింద్రాబాద్ ఇస్మాయిలీ కౌన్సిల్ కార్యదర్శి నాజిల్ విరానీ,డాక్టర్ శ్రావణ్ రెడ్డి కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ అనంతరం చైర్మన్ అంజుమ్ ఖేతాని మాట్లాడుతూ మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరు తుందని,ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని మంగళవారం ఇస్మాయిలీ సివిక్ కమ్యూనిటీ,అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో నిపిడ్ సంస్థ లోమొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామని అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ అంజుమ్ ఖేతాని తెలిపారు..ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ఇస్మాయిలీ సివిక్ కమ్యూనిటీ,అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు ఆధ్వర్యంలో వనమహోత్సవంలో సికింద్రాబాద్ ఇస్మాయిలీ కౌన్సిల్ అధ్యక్షుడు ఇక్బాల్ మందాని మాట్లాడుతూ రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని,వాతావరణ సమతుల్యం పర్యావరణ పరిరక్షణకు ప్రతి పౌరుడు బాధ్యతగాతమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని,అలాగే మా సంస్థ ఆధ్వర్యం లో కన్స్ట్రక్షన్ వర్కర్స్ కోసం హెల్త్ ప్రోగ్రాం,బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తున్నామని ఇస్మాయిలీ కౌన్సిల్ అధ్యక్షుడు ఇక్బాల్ మందాని తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు కార్యదర్శి నజిల్ ధమాని మాట్లాడుతూ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ మేధో వికలాంగుల (నిపిడ్ )లో జరిగింది.నిపిడ్ సహకారంతో ఇస్మాయిలీ సివిక్,అగా ఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఇండియా నేతృత్వంలో మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల నైపుణ్యాలను గౌరవించడానికి 110 మంది పాల్గొనే వారిని ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమం సమ్మిళిత చర్య శక్తి ద్వారా వైకల్యం చుట్టూ ఉన్న కథనాలను పునర్నిర్వచించడమే లక్ష్యంగా పెట్టుకుంది.
తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెట్ల పెంపకం కార్యక్రమానికి హాజరై పచ్చని భవిష్యత్తు పట్ల సమిష్టి నిబద్ధతను ప్రదర్శించారు.రూట్స్ ఫర్ చేంజ్' అనే ప్రపంచవ్యాప్త చెట్ల పెంపకం చొరవలో భాగంగా ఉప ముఖ్యమంత్రి,ప్రత్యేక వికలాంగులతో కలిసి నిపిడ్ క్యాంపస్లో 175 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిలీ సివిక్ ఈ ఏడాది కాలంలో 1 మిలియన్ చెట్లను నాటాలని ప్రతిజ్ఞ చేసింది.ప్రత్యేక వికలాంగులను చేర్చడం ద్వారా వారికి సాధికారత భావన పర్యావరణ సంరక్షణ అనే పెద్ద లక్ష్యానికి సహకారం లభించింది.ఖాబిల్ కదమ్హాద్ 110 మంది ఉత్సాహభరితమైన పాల్గొనేవారిలో స్వచ్ఛంద సేవకులు, సంరక్షకులు, విద్యావేత్తలు, సమాజ నాయకులతో పాటు విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తులు ఉన్నారు.ఇస్మాయిలీ సివిక్ చేపట్టిన ఈ చొరవ ప్రశంసనీయం, పర్యావరణ బాధ్యతను సామాజిక సమ్మిళితంతో మిళితం చేసే ఆదర్శప్రాయమైన అడుగు ఇటువంటి కార్యక్రమాలు పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా సమాజ బంధాలను బలోపేతం చేస్తాయి, సమాజంలోని అన్ని వర్గాలకు సాధికారత కల్పిస్తాయిఅని ఉప ముఖ్యమంత్రి అన్నారు.తోటల పెంపకం కార్యకలాపాల తర్వాత, ఒక సాంస్కృతిక కార్యక్రమం పాల్గొనేవారు తమ నృత్యం, సంగీతం,నాటకాల ద్వారా సృజనాత్మకంగా ప్రతిభను ప్రదర్శించారు. తమ ప్రయాణాలను ఆకాంక్షలను జరుపుకున్నారు, ప్రేక్షకులను ప్రేరేపించారు.ఖాబిల్ కదమ్ కేవలం చెట్ల పెంపకం చొరవగా మాత్రమే కాకుండా, ప్రతి వ్యక్తి వారి నేపథ్యాలు లేదా సామర్థ్యాలతో సంబంధం లేకుండా ప్రపంచాన్ని ప్రభావితం చేసే మరియు మార్చగల శక్తిని కలిగి ఉన్నారని గుర్తు చేస్తుంది అనిసికింద్రాబాద్ ఇస్మాయిలీ కౌన్సిల్ కార్యదర్శి నజిల్ ధమాని అన్నారు. ప్రస్తుతం 300 మంది వికలాంగులకు (పిడబ్ల్యూడిఎస్) ఆశ్రయం కల్పిస్తున్న నిపిడ్.ఈ వ్యక్తులకు సాధారణ జీవితాన్ని సృష్టించడానికి వారు ఎలా ప్రయత్నిస్తున్నారో పంచుకుంది.ఇలాంటి అనుభవాలను పంచుకునే ఇతరులను కలిసిన ప్రతిసారీ,అది వారి ఉత్సాహాన్ని పెంచుతుంది, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. గౌరవప్రదంగా సాధికారతతో మరే ఇతర వ్యక్తిలాగే సాధారణమైన జీవితాన్ని వారితో నిర్మించడమే మా ఏకైక లక్ష్యం,ఇక్కడ చేరిక అనేది కేవలం ఒక పదం కాదు,కానీ ఒక వాస్తవికత అని నిపిడ్ మానసిక వైద్యుడు డాక్టర్ శ్రావణ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణ్ రెడ్డిపెద్ద సంఖ్యలో దివ్యాంగ్ విద్యార్థులు, వారితల్లి తండ్రులు,ఉపాధ్యాయులు, సికింద్రాబాద్ ఇస్మాయిలీ కౌన్సిల్ కార్యదర్శి నాజిల్ విరానీ,చైర్మన్ అంజుమ్ ఖేతాని, సికింద్రాబాద్ ఇస్మాయిలీ సివిక్ కౌన్సిల్ అధ్యక్షుడు ఇక్బాల్ మందాని,అగాఖాన్ సోషల్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు,నిపిడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం

- విద్యార్థులకు లాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, 5 లక్షల విద్యా భరోసా కార్డు లు ఎప్పుడిస్తారు
- ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలి.
- ప్రైవేట్ విద్యా సంస్థలకు చట్టాలు, ప్రభుత్వ జీవో లు వర్తించవా
- ఫీజు రియంబర్స్మెంట్ మరియు గురుకులాల అద్దె బకాయిలు తక్షణమే చెల్లించాలి,
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్



హుజురాబాద్ జూలై 29 (తెలంగాణ పత్రిక) :ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం అయ్యిందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలుగూరి సూర్య కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల పేరిట లక్షల రూపాయలు దోచుకుంటుంటే ప్రభుత్వం మరియు ప్రభుత్వం యంత్రాంగం నిద్రమత్తులో ఉందని మండిపడ్డారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని విద్యా సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో అనేక కళాశాలలో ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల హామీలు ఇచ్చిన ఐదు లక్షల విద్యా భరోసా కార్డు మరియు ఎలక్ట్రిక్ స్కూటర్లు లాప్ టాప్ లు ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు గురుకులాల అద్దె బకాయిలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు చూస్తుంటే చాలా బాధగా ఉందని హుజురాబాద్ పట్టణంలో ఉన్న గురుకులాల్లో విద్యార్థులను ఎలుకలు కొరికిన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే గురుకులాలలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలానికి ఒక ఇంటర్నేషనల్ మోడల్ స్కూల్ నిర్మిస్తాం అని ఇచ్చిన హామీ ప్రకారం ఒక్క స్కూలు కూడా నిర్మించలేదని ప్రజా ప్రభుత్వం అని చెప్పి పబ్బం గడుపుకుంటుంది తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తక్షణమే విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్, నవీ న్, సందీప్, రాజు, రాజశేఖర్, అనిల్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ

- రేషన్ కార్డు సంక్షేమ పథకాలకు ఒక వరం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు





కోదాడ : జూలై 29 :రేషన్ కార్డులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్ వి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసినటువంటి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రేషన్ కార్డులు ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కు ఘన సన్మానం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో చేయలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో చెప్పిన మాట తప్పకుండా దృష్టి పెట్టి ఈ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టి నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతంలో ప్రారంభించటం కోదాడ నియోజకవర్గంలో మండల ప్రజలు రేషన్ కార్డులను లబ్ధిదారులు అందుకోవడం సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ పద్మావతి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీఓ సిహెచ్ సూర్యనారాయణ, తాహసిల్దార్ వాజిద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, పిఎసిఎస్ చైర్మన్ లు కొత్త రఘుపతి, నలజాల శ్రీనివాసరావు, మందలపు శేషు, సురేష్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, సోమపంగు శ్రీనివా సరావు, రెవెన్యూ సిబ్బంది రేషన్ డీలర్లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

## పుట్టలో పాలు పోసి భక్తిని చాటుకున్న సుహాసినిలు







**తెలంగాణ పత్రిక జులై 29 జగిత్యాల : జిల్లా ప్రతినిధి :** జగిత్యాల జిల్లా లోని ఆలయాలు, పుట్టలవద్ద బారులు తీరిన మహిళలు పాలుపో సి మొక్కులు చెల్లించి నాగపంచమి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు.జగిత్యాల జిల్లా టి ఆర్ నగర్ 47 వార్డ్ లోని కొత్తగా వెలిసి న పుట్టకు అంగరంగ వైభవంగా పూజలు చేసిన మహిళలు చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి-రప్ప, చెట్టు-చేమ, వాగు-వంక, నీరు-నిప్పు ఇలా అన్నింటా దైవత్వాన్ని దర్శించే దివ్య సంస్కృతి మనదని పెద్దలు చెబుతుంటారు.అందులో భాగంగానే శ్రావణ మాసం లో ఐదవ రోజు జరుపుకునే రోజు సనాతన సాంప్రదాయం ప్రకారం పాము కూడా పరమాత్మ స్వరూపమే అని నాగుల పంచమికి విశిష్టత ఉన్నది.అందులో భాగంగానే ఉదయత పూర్వమే లేచి ఇంటిని అలంకరించి మహిళలు తలంటూ స్నానా లు ఆచరించి, ఇంట్లో పూజాది కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహి ళలంతా కలిసి పుట్టల వద్దకు చేరుకొని నాగ పంచమిన మహిళలు పుట్టల్లో పాలుపోసి మా కుటుంబాలను చల్లగా చూడాలని పామును దేవతగా కొలుస్తూ వేడుకలను తెలుగురాష్ట్రల్లో ఘనంగా జరుపుకున్నారు., పుట్ట వద్ద మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని పుట్టలో పాలు పోసి పుట్ట వద్ద పేలాలు, బెల్లం, పుట్నాలు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.చిన్న పుట్ట కనిపించిన మహిళలు అక్కడికి చేరుకొని పసుపు,కుంకుమ, బుక, గులాలు చల్లి, అగర్బత్తిలు ముట్టించి పాలను పోసి ఎలాంటి సర్ప దోషం లేకుండా చల్లంగా చూడమని నాగుపాముకు పూజలు చేశారు. నాగులాపంచమి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు .భక్తులు ఆలయాల్లో గోత్రనామాధులతో అర్చన చేయించుకుని భక్తితో పూజలు చేశారు.అర్చన,తదితరులు పాలుపోసి భక్తితో మొక్కులు చెల్లించుకున్నారు.కాముని నాగరాణి లక్ష్మీ ప్రసన్న లలిత సౌందర్య మానస మనపూరి సమత నాగలక్ష్మి మల్లేశ్వరి రాధాబాయి వైష్ణవి మహేశ్వరి తదితరులు పూజలు చేసి ఘనంగా నిర్వహించారు

# బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు

- మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి,జూలై 29 ( తెలంగాణ పత్రిక ) :**బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దెలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,ఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. గద్దెలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ మరియు ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందరు హెల్త్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి
- అని విభాగాల్లో అందుతున్న వైద్య సేవలు






**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 29 తెలంగాణ పత్రిక :** పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా జిహెచ్ఎంసి సర్కిళ్లలో ఉచిత హెల్త్ క్యాంపలు చేపట్టి వైద్య సేవలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.మంగళవారం బేగంపేటలోని పాటిగడ్డ ఫంక్షన్ హాల్ లోవైద్య ఆరోగ్యశాఖ, దర్పన్ ఫౌండేషన్,రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హెల్త్ క్యాంప్ ను ఆమె సందర్శించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలోని గల సర్కిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరిరక్షణ కై హెల్త్ క్యాంపులు చేపట్టి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు.హైదరాబాద్ జిల్లాను పరిశుభ్రంగా ఉంచటంలో కార్మికుల పాత్ర చాలా ముఖ్యమని ఆమె అన్నారు.ఈ హెల్త్ క్యాంప్ ద్వారా శానిటేషన్ కార్మికులు 500కు పైగా వివిధ వైద్య పరీక్షలు చేయించుకొని వివిధ రకాల మందులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా మహిళల కార్మికులు వైద్యసదుపాయాలను వినియోగించు కోవాలని ఆమె సూచించారు.అలాగే పాటిగడ్డ ప్రాంతంలోని ప్రజలు కూడా ఈ హెల్త్ క్యాంప్ తప్పక సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడుతూ జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ కార్మికులు ప్రభుత్వం కల్పించిన ఉచిత వైద్య శిబిరాలను తప్పక సద్వినియోగంచేసుకోవాలని అలాగే వైద్య సదుపాయాల తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ క్యాంపులో ప్రత్యేకంగా కిమ్స్ వైద్యుల బృందం కూడా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.అనంతరం ఉచిత క్యాంప్ లో ఏర్పాటుచేసినజనరల్ మెడిసిన్, ఈ ఎన్ టి, ఆర్థో,డెర్మటాలజీ,టిబి,లెప్రసీ, మలేరియా విభాగాలతో పాటుల్యాబ్ సర్వీస్ ను ఆమె పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి,డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జయశ్రీ, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ దాకు నాయక్, తహసిల్దార్ పాండు నాయక్, వివిధ విభాగాల వైద్యులు,జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ మాతృమూర్తికీ నివాళులర్పించిన డిఎన్ఆర్



**ఊరుకొండ జులై 29 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా :**కలెక్టర్ బదావత్ సంతోష్ మాతృమూర్తి శాంతమ్మ ఇటీవలే మృతి చెందారు.మంగళవారం నాడు మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి(డిఎన్ఆర్) నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ స్వగ్రామం జనగామ జిల్లా సురారం చేరుకొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.డిఎన్ఆర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సమి, యువజన విభాగం మండల మాజీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, వహీద్ తదితరులు ఉన్నారు.

## కామారెడ్డి జిల్లాలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**కామారెడ్డి ,జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లాలోని మండలాలు ఆయా గ్రామ, పట్టణాలలో నాగుల పంచమి పండగ ను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లాలోని అన్ని మండల గ్రామాలలో నాగుల పంచమి రోజున పాముల పుట్టల వద్ద, కొబ్బరికాయలు కొట్టి, నాగదేవతకు పాలు పోసి భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు

# నాగేంద్రుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

- బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్
- నాగ దేవుడికి ప్రత్యేక పూజలు చేసిన సంటి మహేష్




**వేములవాడ,జూలై,29 తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలో మంగళవారం నాగులచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్కండేయ నగర్ లో శ్రీ సాయినాథుడి ఆలయంలో బీజేపీ దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్ పుట్టలో పాలు పోసి, ప్రత్యేక పూజలతో నాగేంద్రుడిని కొలిచారు. ఈ సందర్భంగా సంటి మహేష్ మాట్లాడుతూ హిందూ పురాణాలలో నాగేంద్రుడికి విశిష్టమైన ప్రత్యేకత ఉందని, ప్రతీ ఏటా నాగులచవితిని పురస్కరించుకుని నాగేంద్రుడికి పాలు పోసి కొలవడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ హిందూ పురాణాలు, హిందూ ధర్మంపై విశ్వాసం ఉంచుతూ భావి తరాలకు, ప్రపంచ దేశాలకు సనాతన ధర్మాన్ని చాటి చెప్పాలన్నారు. ఆ నాగదేవుడి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ నాగులచవితి శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ప్రణవ్ బాబు



**వీణవంక ప్రతినిధి, జులై 29( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 20 గ్రామాలకు గాను 35 మంది లబ్ధిదారులకు 12 లక్షల 19 వెయ్యిలు ఐదు వందల రూపాయల చెక్కులు రాగ, మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ బాబు చేతుల మీదుగా హుజురాబాద్ పార్టీ ఆఫీసులో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, మాజీ సర్పంచ్ లు గంగాడి తిరుపతిరెడ్డి, పుల్లూరి కుమార్, మ్యాక వీరయ్య,పంజాల సతీష్, నాయకులు చదువు జైపాల్ రెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,మసాడి చొక్కారావు,అలె మధుసూదన్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, డైరెక్టర్ లు కామిడి శ్రీపతి రెడ్డి, ఎండీ రషీద్,గ్రామ అధ్యక్షులు ఎల్కపల్లి లక్ష్మణ్, కోమల్ రెడ్డి, సంపత్ రెడ్డి, ఆలేటి శ్రీపాల్ రెడ్డి,అందె కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత గుడుంబా పట్టివేత



**భీమారం జులై 29 తెలంగాణ పత్రిక:**భీమారం మండల కేంద్రం లో మంగళవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు ఉదయం 7:00 గంటల ప్రాంతం లో పులిమడుగు గ్రామానికి చెందిన కుంసోత్ వెంకటేష్ తండ్రి రాజారాం వయస్సు 25 సంవత్సరాలు కులం లంబాడా అను వ్యక్తి తన ఆటో టి ఎస్ 19 టటి 7615 లో ప్రభుత్వం చే నిషేధించబడిన గుడుంబానీ తరలిస్తున్నారని ముందస్తు సమాచారం మేరకు భీమారం ఎస్ ఐ శ్వేత తన సిబ్బంది మహేందర్, సంతోష్ మరియు ఎక్సైజ్ ఎస్ ఐ శంకర్, సిబ్బంది రాజేంద్ర ప్రసాద్.ప్రసాద్.మహేష్ తో కలిసి ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించి చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద నుండి సుమారు 10 లీటర్ లు దాని విలువ 4000 రూ. అక్రమంగా తరలిసతుండగా భీమారం గ్రామం లోని ఎస్సీ కాలనీ వద్ద వెంబడించి పట్టుకున్నారు. ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసుకొని ఆటో తో పాటు గుడుంబని స్వాధీన పరుచుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమారం ఎస్ ఐ కె.శ్వేత మాట్లాడుతూ గుడుంబా తయారు చేసిన లేదా దాన్ని రవాణా చేసిన ఎవ్వరిని వొదిలే ప్రసక్తి లేదని చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయి అని అక్రమ కార్య కలపాలకు పాల్పడ వద్దని హెచ్చరించారు.

## భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియాపై అవగాహన శ్రీ లతలి




**అక్కన్నపేట్ మండల్...29. తెలంగాణ పత్రిక :**ఈరోజు అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో లింగాల ఆగ య్య గారి వరి పంటలో బాసరాన్ని కరిగించే బ్యాక్టీరియాపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించి, రెండు కిలోల %PSB (phosphorus solubilizing bacteria%)విత్తన శుద్ధి, నారు కట్టల ముంచే పద్ధతి, ప్రధాన పోలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం అనే మూడు పద్దతులు ఉంటాయన్నారు.ఇందులో ప్రధాన పొలంలో చల్లె పద్ధతిపై ప్రదర్శన కల్పించడం జరిగింది.వాడకం వల్ల భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుంచి 25 లీటర్ల నీటిలో 500 మీ.లీటర్ల పీ.ఎస్.పి ద్రవాన్ని లేదా ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువుల రెండు నుంచి మూడు కిలోల పౌడర్ ను కలిపి ప్రధాన పొలంలో చల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి,వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

- అన్ని పాఠశాలల్లో వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నాం.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ఏటూరునాగారం(ములుగు) జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం వెంకటాపూర్ మండలం పాలంపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ, 10 వ తరగతి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ లను పరిశీలించి,విద్యార్థులకు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చేశారు. అనంతరం పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగుపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవచూపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం పాలంపేట లోని రామప్ప రిజర్వాయర్, తుమ్ ను పరిశీలించి వివరాలను అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ రాజి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- ఫెర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




**ఏటూరునాగారం(ములుగు) జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హెచ్చరించారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పురుగుమందులు రైతులకు సరిపడ అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను వ్యవసాయ శాఖ వారికి తెలపాలని, రిజిస్టర్ లు సక్రమంగా పాటించాలని సూచించారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు నానో యూరియా వినియోగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం. శైలజ, ఏ ఈ ఓ లు సుకుమార్, మహి పవన్,

పి ఏ ఎస్ సీఈఓ శంకరయ్య, రమేష్, రైతులు ఐలయ్య, రజినీకర్, సురేష్ తదితరులు ఉన్నారు.

# ఫ్రైడే డ్రై డే పక్కగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.




**ఏటూరునాగారం(ములుగు) జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ వార్డును సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు వైద్యాధికారులు అందిస్తున్న సేవలు, ఏ విధంగా ఉన్నాయని రోగులనుఅడిగితెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ పేషంట్ వైద్య సేవలకు రోజుకు ఎంతమంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారని, డ్రగ్స్టోర్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్పెట్టిన మకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ఆరోగ్య కేంద్రంలో మానవ వనరుల కొరత ఏమైనా ఉన్నాయా అని డాక్టర్ను అడిగి తెలుసుకోనగా, ల్యాబ్ టెక్నీషియన్ ఖాళీగా ఉందని తెలిపారు. త్వరలోనే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును భర్తీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రిషిత ఆయుష్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పాషా, పి హెచ్ ఎన్ శోభ హెల్త్ సూపర్వైజర్ పుష్పకుమారి, ఫార్మసి ఆఫీసర్ రాజమణి, స్టాఫ్ నర్స్ మునెమ్మ రజిత, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించాలి

- విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ఏటూరునాగారం(ములుగు) జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలపై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుతో కలిసి నిర్వహించారు.షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నమోదైన అట్రాసిటీకేసులు,పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కేసు పూర్వాపరాలను పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగే విధంగా అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఎస్సీ ఎస్టీహాస్టళ్లనుసందర్శిస్తున్నామని, హాస్టల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ పరిధిలో బోర్ల మంజూరు అసలైన లబ్ధిదారులకు అందించామని అన్నారు.ఈ సందర్భంగా మానిటరింగ్ కమిటీ సభ్యులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కేంద్రం లో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మించాలని సభ్యులు కోరారు. ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని సభ్యులు కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు చేపట్టాలని కోరగా, రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, డ్రగ్స్ నిర్మూలనకై అన్ని శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా చేసే పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ అన్నారు. డి ఎస్ పి కిషోర్ కుమార్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో త్వరిత గతిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎఫ్ఐఆర్, చార్జిషీట్, పరిష్కారం అయిన కేసులు, విచారణలో ఉన్న కేసుల కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మణ్ నాయక్, మునిస్పల్ కమిషనర్ సంపత్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జొన్న రవి, సునర్కని రాంబాబు, మురకుంట్ల నరేందర్, చింత కృష్ణ, బానోతు రాము నాయక్, తహసీల్దార్లు, జిల్లా అధికారులు, ఎంపి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిఆలయ వార్షికోత్సవం

- దర్శించుకున్న యం.ఎల్.ఏ మహేశ్వర్ రెడ్డి
- మాజీ మినిస్టర్ ఐకే రెడ్డి
- బి ఆర్ యస్ ఇంచార్జ్ రాంకిషన్ రెడ్డి




**మామడ మండల రిపోర్టర్ జులై 29 ( తెలంగాణ పత్రిక) :** మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామిఆలయ నాలుగో వ వార్షికోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది.శ్రీ విష్ణు భట్ల రాజశేఖర్ శర్మ వైదిక బృందం ఆధ్వర్యంలో గణపతి హెూమం, మహాలక్ష్మీదేవి, అభిషేకాలు, అలంకారాలు, అష్టోత్తరం పూజలు, అంగ పూజలు,లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దివ్యలీలా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం రథోత్సవం నిర్వహించరు ఈ వేడుకలో ఆలయ కమిటీ, వి.డి.సి, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి



**తెలంగాణ పత్రిక చారకొండ మండలంలోని :**అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ,రేషన్ కార్డులను మంజూరు చేయాలని బిజెపి నాయకులు కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూములు రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సొంతిల్లు లేని నిరుపేదలందరికీ , చారకొండ మండల కేంద్రంలో బైపాస్ రోడ్ లో మరియు సిరసన గండ్ల గుట్ట వద్ద ఇండ్లను కోల్పోయి నిరాశ్రయులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అర్హులైన వారికి కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఇస్తే సహించేది లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవకతవకలు జరిగిన అర్హులైన వారితో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం.

# భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలి
## జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి




**వరంగల్ జిల్లా జులై 29 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండల రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం రోజు భూ భారతి దరఖాస్తుల పురోగతిపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని. భూ భారతి, రెవిన్యూ సదస్సు లో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల పురోగతిని అడిషనల్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూభారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను సత్వరమే వాటిని ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 10 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని తాహసిల్దార్ రాజేశ్వరరావుకు ఆదేశాలు జరిచేశారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని . అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రాజేశ్వరరావు, డిటి ఉమారాణి, ఆర్ ఐ రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు




**మామడ మండల రిపోర్టర్ జులై 29 ( తెలంగాణ పత్రిక) :** మామడ మండలంలోని పలు గ్రామాల్లో మహిళలు మంగళవారం రోజున నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు మామడ మండలం లోని బండల్ ఖానాపూర్ గ్రామానికి చెందిన మహిళలు మంగళవారం ఉదయం తమ పంట చేలల్లో ఉన్న నాగమ్మ పుట్ట వద్ద నాగమ్మకు నైవేద్యం పుట్ట వద్ద అమ్మవారికి సమర్పించి పుట్టలో పాలు పోశారు పోసిన అనంతరం అమ్మవారిని వేడుకున్నారు మమ్మల్ని సుఖసంతోషాలతో ఆరోగ్యలతో ఉంచాలని అమ్మవారిని వేడుకున్నారు మా పంట చేలాల్లో పంటలను కాపాడాలి తల్లి అంటూ వేడుకున్నారు ఈ కార్యక్రమంలో ఈ గ్రామం తో పాటుగా మండలంలో పలు గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున నాగుల పంచమి పండుగను నిర్వహించారు

# జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్

- కేజీబీవీ లలో స్పాట్ అడ్మిషన్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

**పెద్దపల్లి ,ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) :**జూలై 30, 31 తేదీలలో కేజీబీవీ లో ఇంటర్మీడియట్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న 8 కస్తుర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో ఇంటర్మీడియట్ వివిధ కోర్సులకు, అంతర్గాం లో 10 బై.పి.సీ, జూలపల్లి లో 15 బై.పి.సి, మంథని ముత్తారం లో 16 సీఈసీ, 19 ఎం.పి.హెచ్.డబ్ల్యూ , ఓదెల లో 18 ఎం.పి.సి , 27 బై.పి.సి, పాలకుర్తిలో 19 ఎం.ఎల్.టి, 19 బై.పి.సి , రామగిరి లో 10 ఎం.పి.సి, కంప్యూటర్ సైన్స్ 25, శ్రీరాంపూర్ లో 20 సి.ఈ.సి, 2 ఎం.పి.హెచ్.డబ్ల్యూ, సుల్తానాబాద్ లో 21 ఎం.పి.హెచ్.డబ్ల్యూ సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఆసక్తిగల విద్యార్థులు నేరుగా జూలై 30, 31న స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆదార్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమితులైన అలెం వెంకటేశ్వర్లు

- మర్యాదపూర్వకంగా భేటీ అయిన భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్




**కొత్తగూడెం ఆర్ సి జూలై 29 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఆధార్ పార్టీ ఇల్లెందు నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమితులైన హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు ఆలే వెంకటేశ్వర్లు ,ని రాష్ట్ర అధ్యక్షులు డా.ఈడా శేషగిరి రావు గౌడ్, ఆదేశాల అనుసారంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరవు గౌడ్, కంటే కేశవ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సెలవా మరియు బొకేతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఊకే ముత్తయ్య దొరగారు, ములకలపల్లి ఆదార్ పార్టీ నాయకులు నాగేశ్వరరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రామక్కపేట గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

■ ప్రిన్సిపాల్ డాక్టర్ శారద వెంకటేష్



దుబ్బాక, జూలై29 (తెలంగాణ పత్రిక):దుబ్బాక మండలం రామక్కపేటలో గల సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో, 2025-26 విద్యా సంవత్సరానికి సిఈసి గ్రూప్ లో మిగిలిపోయిన ఇంటర్ సీట్లకు కార్యదర్శి ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ శారద వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబందించి 2025 మార్చిలో పదవతరగతి మొదటి అటెంప్ట్ లో ఉత్తీర్ణులైన, విద్యార్థినిల నుండి నెల 31న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. 2 గంటల తరువాత మెరిట్ ఆధారంగా అడ్మిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావాలసిన ఒరిజినల్ దృవపత్రాలు కుల, ఆదాయ ధ్రువపత్రాలు, టెన్త్ ఆన్లైన్ మెమో, టీసి, బొనఫైడ్ లతో పాటు ఆధార్ కార్డు, పైన తెలిపిన అన్ని సర్టిఫికెట్లు జిరాక్స్ లు తీసుకురావాలని ఇతర వివరాలకు 9502776552, 9949073083 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహొత్సవం



గొల్లపల్లి జూలై 29 తెలంగాణ పత్రిక :గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూరు గ్రామం లో గౌడ సొసైటీ 4,ఎకరాల భూమిలో 6000 ఈత,ఖర్జూర మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామ్ రెడ్డి, ఎక్సైజ్ ఎస్సై జమీల్, ఏపీవో వేణు ,టిఏ రాజేందర్ ఎఫ్ఏ పాషా, గౌడ సొసైటీ అధ్యక్షుడు తాండ్ర చెన్నయ్య , ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ సంఘం కులాస్తులు సభ్యులు పాల్గొన్నారు

## పలు కుటుంబాలను పరామర్శించిన

■ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పనుమా రాఘవేంద్రరావు





కొత్తగూడెం ఆర్సి జూలై 29 (తెలంగాణ పత్రిక ) :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని.రామవరం ప్రాంతానికి చెందిన 9వ వార్డు బి ఆర్ యస్ పార్టీ నాయకులు ఎండీ మాజ్జీ, యొక్క ఆరోగ్యం బాగా లేదని తెల్సుకుని మరియు చుంచుపల్లి మండల ప్రశాంతి నగర్ కాలనీ కి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు తాళ్ల నగేష్,యాక్సిడెంట్ అయి కాలు ప్యాక్చర్ అయిందని తెల్సుకుని వారి స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్న రాష్ట్ర బి ఆర్ ఎస్, నాయకులు వనమా రాఘవేందర్,వారి వెంట ఎండీ గౌస్, సురేందర్, రెడ్డి, కోయ్యడ శ్రీనివాస్, బి,శ్రీను, లచ్చి రామ్,అచ్చ నరేందర్, అవునూరి చంద్రయ్య, సయ్యద్ అహ్మద్, బొందుగుల శ్రీధర్,గార్ల శ్రీను, ఎండీ జావీద్, గదాం రాజేందర్, ఎస్.కె,అక్బర్, చాపల మడుగు రాకేష్,కొయ్యడ సాయికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందిస్తూ ఆరోగ్య అవగాహన కల్పించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సుందరయ్య నగర్ అర్బన్ పీ.హెచ్.సీ లో ఆకస్మిక తనిఖీ**





రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 29 :ప్రభుత్వ దవాఖానల్లో వచ్చే రోగులకు ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో ఆయా వార్డులు, రికార్డులు, మందులను పరిశీలించారు.అనంతరం ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ మాట్లాడారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో గల సీ.సీ. కెమెరా ఊడిపోవడం గమనించి వాటిని సరి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ దవాఖానకు వచ్చే వారికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరం, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే ప్రభుత్వ వైద్య సేవలు పొందాలని సూచించారు.

## కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి హాజరైన మండల నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 29 :మంగళవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం సందర్భంగా మండలం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మండలంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను గురించి తెలంగాణ ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ లను కలిసి వివరించారు

## దాతలు నా కొడుకుని కాపాడండి



మల్లాపూర్ జూలై 29 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ నవీన్. ఇటీవల దుబాయ్ లో అనారోగ్యం సరిగ్గా లేనందున ఐదు రోజుల క్రితం ఇండియాకు రావడం జరిగింది. అతనికి. మెదడులో రక్తం గడ్డ కట్టడం వల్ల. యశోద హాస్పిటల్ వారు. సర్జరీ చేయాలి అని చెప్పడంతో. దానికి అయ్యే ఖర్చు వారి కుటుంబ సభ్యులు 5 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పగా. మా కుమారుని ఎలాగైనా బతికివ్వాలని. వేడుకుంటుంది. వారి కుటుంబం చాలా. నిరుపేద కుటుంబ కావున. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి. సహాయం చేయాలని వేడుకోవడం జరిగింది.

# దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే

■ శిలాపలకం ఆవిష్కరణ.

■ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





ఏటూరునాగారం(ములుగు)జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:దేశ భవిష్యత్తు దశ దిశను మార్చేది విద్యనే అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం బండారుపల్లి, టి.జి.మోడల్ స్కూల్ పి.యం.శ్రీ. తెలంగాణ మోడల్ స్కూల్ జిల్లాలో ఉత్తమ పి.యం.శ్రీ. స్కూల్ గా ఎంపిక కావడం వలన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో కలసి శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య పట్ల సానుకూల శక్తితో ముందుకు వెళ్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో ఎదగడానికి అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్ కావాలన్నా మంచి కలలను కనాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థి, విద్యార్థినిలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం ఉందని, ప్రతి విద్యార్థి శ్రద్ధ, నిబద్ధత, క్రమశిక్షణతో ఎన్ని సమస్యలు వచ్చిన వాటిని ఎదుర్కొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ తెలిపారు.పాఠశాల కోసం విడుదలైన నిధులను విద్యార్థులు చదువులో అతున్నత ప్రతిభ ప్రదర్శించడానికి, సృజనాత్మక పెంపొందించుకోవడానికి ఉపయోగించు కోవాలని కోరారు. పి.యం.శ్రీ. పథకంలో భాగంగా టి.జి., మోడల్ స్కూల్ కి విడులైన నిధులను పాఠశాల అవసరాలకు అత్యుత్తమంగా ఖర్చు చేసి జిల్లాలో ఉత్తమ పాఠశాలగా నిలిచినందుకు పాఠశాల ప్రిన్సిపల్ కి, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా స్వయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఉండడం వల్ల విద్యాశాఖకి అత్యధిక నిధులు కేటాయిస్తున్నారని, ఇది మనలాంటి వెనుకబడిన ప్రాంతాలలో విద్యా అభివృద్ధికి, విద్యార్థులకి చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా పి.యం.శ్రీ.పథకంలో భాగంగా పాఠశాలకు మంజూరు అయిన సంగీత పరికరాలను కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ తో కలసి విద్యార్థులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సింగారం దేవకి, మండల విద్యాధికారి తిరుపతి, జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ అర్షం రాజు, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్యపడవద్దు అండగా ఉంటాము మంత్రి సీతక్క

■ దసరా కానుకగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి మీ అందరిని ఆదుకుంటాం





ఏటూరునాగారం(ములుగు) జులై29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఏటూరు నాగారం మండల పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కొండాయి గ్రామం లో ఉన్నా. ఎస్సి కాలని హరిజన వారు జంపన్న వాగు పై రోడ్డు తెగడంతో ఇంటి స్థలాల కోసం దొడ్ల గ్రామ శివారు అడవిలో గుడిసెలు వేసుకొని ఉన్నా విషయం మంత్రి సీతక్క దృష్టికి పోవడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను వారి వద్దకు పోయి వారి సమస్యలను అడిగి తెలుసుకోమని ఆదేశించగా సీతక్క ఆదేశాల మేరకు అక్కడికి ఫారెస్ట్ అధికారులు, పోలీస్ అధికారులు తహసిల్దార్ అధికారులు ఉన్నతాధికా యంత్రాంగం తో కలసి కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు పోవడం జరిగింది.పార్టీ నాయకులు వారితో మాట్లాడుతూమంత్రి సీతక్క మీకు అందరికీ నాయం చేస్తారని అదేవిధంగా మీరు అందరూ కలిసి ఎక్కడైతే కొండాయి గ్రామస్తులు అందరూ కలిసి ఇల్లు కట్టుకుంటారో చెప్పమని ముందుగా అడిగినారని అందరూ కూడా ఒక దగ్గరా కట్టుకుంటామంటే రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి 15 ఎకరాల భూమిని కొండాయి గ్రామస్తుల ఇండ్లకు కేటాయించడం జరిగిందని, మరల గ్రామస్తులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొంత విరామం ఏర్పడిందని, మళ్లీ మినీ గోవిందరాజుల జాతర సందర్భంగా ప్రజలందరితో మాట్లాడితే ఒకే దగ్గర కట్టుకుంటామంటే కొండాయి మల్యాల వారికి 220 ఇందిరమ్మ ఇండ్ల పేర్లను మంజూరు కి కలెక్టర్కి మంత్రి కి పంపించడం జరిగిందని ఇల్లు కూడా ఈ దసరాకు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఇంతలోనే కొండాయి గ్రామస్తులు ఎస్సీ కాలనీ వారు ఇలా రావడం చాలా బాధగా ఉందని కనుక వారికి ఒక దగ్గర ఇంటిస్థలాలు కేటాయించేందుకు అధికారులతో మాట్లాడి చేస్తామని అన్నారు.2023 లో జంపన్న వాగు ఉధృతికి కొంతమంది దొడ్ల గ్రామస్తులు ఇల్లు లోకి నీళ్లు వచ్చి 35 నుండి 40 వరకు ఇల్లు కూడా దెబ్బతిన్నాయని వారికి కూడా ఇంటి స్థలాలు కేటాయించేందుకు మంత్రి సీతక్క దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతామని వారందరికీ కూడా ఇంటి స్థలాలు వచ్చే విధంగా చేస్తామని అన్నారు అన్నారు.సీతక్క కొండాయి గ్రామస్తులకు రహదారి కోసం బ్రిడ్జి కోసం 16 కోట్ల 50 లక్షలు తోని బ్రిడ్జిని సాంక్షన్ చేయడం జరిగిందని వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 15 ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఇందిరమ్మ ఇంట్లో కూడా దసరాకు 220 ఇండ్లు మంజూరు చేశారని మరలా ఇలా రావడంతో మళ్లీ ఆలోచిస్తున్నారని తెలిపారు.కనుక ఎవరు చెప్పినా మాటలు వినకుండా ఉంటే అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చేస్తామని తెలియజేసినారు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాట విని అందరు కూడా తమ ఇండ్లకు పోయారని తెలిపారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా కృతజ్ఞతలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, యూత్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చేల వినయ్ కుమార్,డైరెక్టర్ వంగపండ్ల రవి, ఉపసర్పంచ్ మహేష్, తిప్పనపల్లి రవీందర్, అనిల్ , అన్వర్, ఆలం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెరటి తోటల పెంపకం మన ఆరోగ్యానికి ఎంతో మేలు

■ జమ్మికుంట కె వి కె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి





వీణవంక ప్రతినిధి, జులై 29( తెలంగాణ పత్రిక) :వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో మంగళవారం పెరటి తోటల పెంపకంపై వీణవంక సెక్టర్ అంగన్వాడి టీచర్లకు జమ్మి కుంట కె.వికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రశాంతి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజూరాబాద్ సిడిపిఓ సుగుణ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాస్త్రవేత్త ప్రశాంతి మాట్లాడుతూ.. పెరటి తోటల పెంపకం మానవాళి ఆరోగ్యానికి ఎంతో మేలు అని, అంగన్వాడి కేంద్రాలలో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటుచేసి, సంరక్షణ చేపట్టాలని, మందులు వాడని కూరగాయలను మీరే స్వయంగా పొందవచ్చునని, అంగన్వాడి పిల్లలకు రోజు భోజనానికి ఉపయోగించవచ్చునని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఆహారం మందులతో కలుషితం కాకుండా, మీరే స్వచ్ఛందంగా సంరక్షణ చర్యలు చేపట్టి, పెరటి తోటల పెంపకంతో మన ఆరోగ్యాలను కాపాడుకోవాలని,తడి చెత్త, పొడి చెత్తను వాటికి జీవన ఎరువుగా వాడవచ్చునని, ఈ ఎరువు వాడకం వల్ల పెరటి తోటలో కూరగాయల సాగు త్వరితగతిన అభివృద్ధికి వస్తుందని, మనతోపాటుగా చుట్టుపక్కల ప్రజలకు అవగాహన కల్పించాలని వారు సూచించారు.సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ.. పెరటి తోటల ప్రాముఖ్యత వివరిస్తూ, ప్రీస్కూల్ పిల్లల, గర్భిణీల, బాలింతల నెలవారి ఆన్లైన్ రిపోర్టు పై సమీకరిస్తూ, సలహాలు, సూచనలు తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్లకు కూరగాయల విత్తనాలను అందజేశారు.ఈ కార్యక్రమంలోవీణవంక సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, హుజురాబాద్ డిసి నాగరాజు, బీసీ నాగరాజు, వీణవంక సెక్టార్ పరిధి అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడండి: జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

■ కుమ్మరి వృత్తిలో నిపుణులతో తయారు చేసిన విగ్రహాల విక్రయాలు..

■ పర్యావరణ సమతూల్యతకు ప్రతి ఒక్కరు కంకనబద్దులు కావాలి..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై29తెలంగాణ పత్రిక : వచ్చే నెల 27న జరుపుకునే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ప్రజలందరు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తొడ్పాడు అందించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) తో చేసిన విగ్రహాలను నదులు, చెరువులలో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడతుందని,వాతావరణ సమతూల్యతను కాపాడేందుకు ప్రజలందరు మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం మంచి దని ఆమె పేర్కొన్నారు.జిల్లాలోని కుమ్మరి వృత్తుల సొసైటీ సభ్యులను ప్రోత్సహించాలనే ఉదేశ్యములో అనుభవం కలిగిన వారికి శిక్షణఇప్పించి,వారితో మట్టి విగ్రహాలనుప్రభుత్వం సూచనల మేరకు తయారు చేపిస్తున్నట్లు తెలిపారు. వినాయక విగ్రహాలు పూల మార్కెట్, గుడిమల్కాపూర్, రైతుబజార్,మోహిదీపట్నం,పూల మార్కెజ్, అమ్మవారి గుడి దగ్గర అమీర్పేట్,అమీర్ పేట్ ప్రముఖ కూడళ్ళలో అలాగే అన్ని మార్కెట్ యార్డులలో కూడామట్టి గణేష్ విగ్రహాలు విక్రయించడల జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రజలందరు మట్టి విగ్రహాలను విరివిగా కొనుగోలు చేసి,కుమ్మరి వృత్తిని ప్రోత్సహిచగలరని ఆమె కోరారు. అధిక మొత్తంలో విగ్రహాలను ఆర్డర్ కు (కొనుగోలుకు) చేయుటకు 9490027838 , 9666704555, 9912154519,9 3473172 10, 9963716118 సెల్ నెంబర్లను సంప్రదించ వచ్చని,ప్రతిమలు (విగ్రహాలు) 1 ఫీట్ నుంచి 4 ఫీట్ల సైజుల వరకు సరసమైన ధరలకు లభ్యమౌతాయని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పాము కాటుకు గురైన యువకుడులి

■ మెరుగైన వైద్యం కొరకు భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్న ఆళ్లపల్లి మండల ప్రాథమిక వైద్యురాలు డాక్టర్ సంఘమిత్రలి



తెలంగాణ పత్రిక:జులై 29:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రాయపాడు గ్రామానికి చెందిన వాగబోయిన హేమంత్ కుమార్, వయసు(18)తండ్రి వెంకటేశ్వర్లు యువకునికి పాము కాటు.ఈ సందర్భంగా వివరాల్లోకి వెళితే వ్యవసాయం పని మీద చేను దగ్గరికి వెళుతుండగా పాము కాటు వేసిందని హేమంత్ కుమార్ తెలిపాడు అక్కడున్న స్థానికులు కుటుంబ సభ్యులు వెంటనే ఆళ్లపల్లి మండలం లో ఉన్న ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ట్రీట్మెంట్ అందించి మెరుగైన వైద్యం కొరకు108 ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశామని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు వ్యవసాయ రైతులు పంట పొలాలు చేన్ల దగ్గరికి వెళ్లేటప్పుడు నైట్ పూట టార్చ్ లైట్ ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని ఏదైనా హాని జరిగినప్పుడు వెంటనే మండల ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం అందించాలని సూచిస్తూ ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంటే క్రిమి కీటకాల నుండి ప్రమాదాలు జరగకుండా చూసుకోవచ్చునని డాక్టర్ సంఘమిత్ర తెలిపారు.

# ప్రజా సంక్షేమమే,ప్రజా ప్రభుత్వ ధ్యేయం ప్రణవ్

- మా దృష్టి అభివృద్ధి మీద,కౌశిక్ రెడ్డి దృష్టి చిల్లర రాజకీయాల మీద.
- ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే,ఆధారాలతో సహా రుజువైంది.
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ను ఆడుకున్నాడు,ఇప్పుడెంత
- కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర నాటకాలు.
- ఏళ్లుగా పరిష్కారం కానీ పనులకు మోక్షం కల్పిస్తున్నాం.
- త్వరలో హుజూరాబాద్ కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల.
- హీరోల కంటే సోషల్ మీడియాలో కౌశిక్ రెడ్డి రీల్సే ఎక్కువ





**హుజురాబాద్ జూలై 29 (తెలంగాణ పత్రిక) :**కేసీఆర్,కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని,అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర రాజకీయాల మీద దృష్టి పెడితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్డిఎఫ్ ఫండ్ కింద పది కోట్ల రూపాయలు మంజూరు చేస్తే అభివృద్ధి చేస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి విద్య,వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని,గడిచిన 18 నెలల్లో నియోజకవర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13 లక్షల నిధులు వెచ్చించామని,నీటి సమస్యకు కోటి రూపాయలు వెచ్చించామని అన్నారు.ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్లు విప్ గా,ఎమ్మెల్సీగా ఉండి కౌశిక్ రెడ్డి ఏం చేయలేక ఇప్పుడు ఆది కావాలి ఇది కావాలి అనడం విడ్డూరంగా ఉందని,నియోజకవర్గంలో కుల సంఘాలు,మహిళా భవనాలతో పాటు,ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ,20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని అన్నారు.గతంలో ఇక్కడి నుండి నాయకత్వం వహించి ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న పనులకు శ్రద్ధ చూపలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కల్పిస్తున్నామని అన్నారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన ఎంజెపి పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు.డైట్,కాస్మటిక్ చార్జీలను పెంచామని,పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ 18 నెలలలో చేసి చూపించిందని,రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యంలాంటివి తీసుకొచ్చిందని అన్నారు.

- **ఆరు గ్యారంటీలను ప్రతీ ఇంటికి చేరవేరుస్తున్నాం.ప్రణవ్**

ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందనీ,కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా 52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని,రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని,తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీది అని,రైతులకు బోనస్ పూర్తిస్థాయిలో అందజేశామని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఇస్తామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు నెలకు 5,6 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని,అయినా భారం అనుకోకుండా పనులు చేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి నెలకు 4వేల రూపాయలు ఆదా అవుతోందని అన్నారు.

- **ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ పార్టీ నాయకులే.ఫస్ట్ లుక్ కే ఉలిక్కిపడితే టీజర్ కి కౌశిక్ రెడ్డి పరిస్థితి ఏంటో**

ముఖ్యమంత్రి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామనడం సిగ్గుచేటని ప్రణవ్ మండిపడ్డారు.నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి, ముఖ్యమంత్రి పై ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బహిరంగంగానే గుణపాఠం చెప్తామని,ఫోన్ హ్యాకింగ్ దేశంలోనే మొట్టమొదటగా మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని ఆది ఆధారాలతో సహా రుజువైందని గుర్తుచేశారు.కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్ చిన్న బాస్ ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని,ముఖ్యమంత్రిని తిట్టే స్థాయి కాదని,వెంట్రుకతో సమానమని,బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోయారని,రేవంత్ రెడ్డి దమ్మేంటో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చూపించారని,అంతగా తెలుసుకోవాలి అనుకుంటే కేసిఆర్,కేటీఆర్ అడిగితే చెప్తారని అన్నారు.రేవంత్ రెడ్డి వల్ల ఒకరు ఫామ్ హౌజ్ కు పరిమితం కాగా మరొకరు దేశాలు తిరుగుతున్నారని,మొన్న ఎన్ఎస్యూఐ విద్యార్థులు చూపించింది ఫస్ట్ లుక్ మాత్రమేనని ఇంకా టీజర్,ట్రైలర్,సినిమా బాకీ ఉందని అన్నారు.కౌశిక్ రెడ్డి రీల్స్ లో మాత్రమే ఉంటారని రియాల్టీలోకి ఉండరని అన్నారు.

- **బీజేపీ,బీఆర్ఎస్ ములాఖాత్..**

బిజెపి ఎంపీ సిఎం రమేష్ బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని చెప్పడంతో కేటీఆర్ ఉలిక్కిపడుతున్నారనీ,అసలు బీజేపీ ఎంపీ ఇంటికి కేటీఆర్ ఎందుకు వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తమ స్వంత లాభం కోసం పార్టీ విలీ నానికి వెనకాడని కేటీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను ఏం కాపా దుతారని ప్రశ్నించారు.తెలంగాణ ఇచ్చిన,
తెచ్చిన కాంగ్రెస్ పార్టీ నే తెలంగాణ ను సర్వతాముఖోభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు.

# సింగరేణి ఎస్టీ,ఎస్సీబీసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో సీఎండీ బలరాం జన్మదిన వేడుకలు





**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 29జూలై ( తెలంగాణ పత్రిక) :** సింగరేణి సీఎండీ శ్రీ..ఎన్.బలరామ్,ఐ ఆర్ఎస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సింగరేణి లోని ఎస్టీ,బీసీ మరియు ఎస్సీ ఉద్యోగ సంఘాల నేతలు కొత్తగూడెం రామవరం లోని గవర్నమెంట్ మాత శిశు ఆరోగ్య కేంద్రం లోని సుమారు 90 మంది నిరుపేద బాలింతలకు పండ్లు పంపిణీ కార్యక్రమం తేదీ:29.07.2025 న నిర్వహించారు.ఈ సందర్భం గా అక్కడ ఉన్న నిరుపేద మహిళలందరు ఎన్బలరాం ని నిండు మనసుతో ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీసీ,ఎస్సీ మరియు ఎస్టీ సఘాల నాయకులు మాట్లాడుతూ సింగరేణి 130 సంవత్సరాల చరిత్రలో బీసీ ఉద్యోగులకు చీఫ్ లేజనింగ్ ఆఫీసర్ మరియు ఏరియా లైసన్ ఆఫీసర్లను నియమించి వారి సమస్యల సాధనలో రాజ్యాంగ పరమైన బాటను పరిచారని కొనియాడారు.అదేవిధంగా వీరి హయాంలోనే లైసన్ సెల్ ను కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేసి ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగులకు ప్రత్యేకంగా ఒక పర్సనల్ అధికారిని నియమించి వారి రాజ్యాంగ బద్ధ హక్కులను కాపాడడానికి తోడ్పడ్డారు.ఈ దేశం లో కులం అనేది ఒక వాస్తవం అని గ్రహించి సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతలను పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు సలహాలు ఇవ్వవలసిందిగా సింగరేణిలోని అన్ని ఏరియాల బీసీ,ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం అనేది ఆయనకు బడుగు బలహీన వర్గాల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుంది అని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్ బలరాం నిండు నూరేళ్ళు ఇదే కీర్తి మరియు యశస్సులతో వర్ధిల్లాలని అభిలషించారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ ప్రకాష్, వెంకటేశ్వర్లు,అశోక్ మరియు శ్రీనివాసరాజు,ఎస్టీ అసోషియేషన్ నుంచి ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు గోళ్ల రమేష్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్యా కృష్ణమూర్తి,డిప్యూటీ జనరల్ సెక్రటరీ బొర్రా రాంబాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిపవన్ నాయక్,మాలోత్ క్రిష్ణ,బాలు,రాజు మరియు ఎస్సీ అసోషియేషన్ నాయకులు శ్రీ.కే.మధుబాబు, శ్రీ ఇదుపులపాటి సుధీర్, అల్లీ ప్రకాష్,మధుక్రిష్ణ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ వరకు లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం
- మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి జి. వివేక్ వెంకటస్వామి



**నంగునూరు, జులై 29(తెలంగాణ పత్రిక):**రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం డిసెంబర్ వరకు సుమారు 1 లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మెదక్ జిల్లా ఇంచార్జి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మిగతా 1 లక్షా ఉద్యోగాలను రానున్న 3 సంవత్సరాలలో భర్తీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గల శ్రేష్ఠ ఫంక్షన్ హాల్ లో నంగునూరు మండలానికి చెందిన 1373 మంది లబ్ధిదారులకు జిల్లా ఇంచార్జి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని,పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.పేద ప్రజలు కోవిడ్ టైమ్ లో సొంత పైసలు, పుస్తెలు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ప్రభుత్వం 2 లక్షల రూపాయల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్య సేవలకు అందించిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 10 లక్షల రూపాయల వరకు పెంచి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తుందని పేర్కొన్నారు.వీటితో పాటు అత్యవసర వైద్య సేవలకు 5 లక్షల రూపాయల వరకు ఎల్వోసీ ఇస్తున్నామని చెప్పారు.ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వారికి సంవత్సరం కాలంగా 900 కోట్లు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఇచ్చామన్నారు. పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని 10,000 టీచర్ ఉద్యోగాలను భర్తీ చేశామని చెప్పారు. జిల్లాలోని ఏ స్కూల్లోనైనా ఇబ్బందులుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురండి సరి చేస్తామన్నారు.సిద్దిపేట ప్రాంతంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ప్రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం.గత పది ఏండ్లుగా డబుల్ బెడ్ రూం ఎవరికీ ఇవ్వలేదని, కానీ ఈ ప్రభుత్వం అర్హత ఉన్న అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇస్తుందని తెలిపారు. 3500 ఇండ్లను సిద్దిపేట నియోజకవర్గానికి ఇచ్చామని, జిల్లాలో మొత్తం 10 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని చెప్పారు.200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, ఫ్రీ బస్ రవాణా, మహిళా సంఘాలకు బస్, ఇందిరమ్మ క్యాంటిన్లను ఆర్థికంగా ఎదిగేందుకు అందిస్తున్నామని తెలిపారు. 26 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను జిల్లాకు అందించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 9 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని, సన్న రకాలకు 500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సాహి స్తుందని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ



ఎన్నో సంవత్సరాల ఎదురు చూపుల అనంతరం ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని చెప్పారు.కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డులలో కొత్తగా లబ్ధిదారులను చేర్చడంతో 1 లక్షా 56 వేల మంది కొత్తగా జిల్లాలో లబ్ది జరుగుతుందని చెప్పారు. నంగునూరు మండలంలో 7172 మంది లబ్ధిదారులు 6 కేజీలా సన్నబియ్యం కొత్తగా పొందనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డీఎం సివిల్ సప్లై ఫహీం, డీపీఓ దేవికి దేవి, తహసీల్దార్ సరిత, సోసైటీ చైర్మన్ లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్, బంగారు నరసింహులు, పంగ రాజశేఖర్ రెడ్డి, చిలుకల రాజిరెడ్డి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రేగుంట అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ సీసీ బెడ్ నిర్మాణం



**మల్లాపూర్ జులై 29 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని :**రేగుంట గ్రామంలోని ప్రముఖ అభయాంజనేయ స్వామి దేవాలయం చుట్టూ భక్తులు ప్రదక్షిణ చేయటానికి వీలుగా దాతల సహకారంతో "రేగుంట హనుమాన్ భక్త మండలి" ఆధ్వ ర్యంలో మంగళవారంఆలయ అర్చ కులు గోపి కృష్ణ కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేసి నిర్మాణ పనిని ప్రారంభించారు..మిల్లర్ తో సుమారు లక్ష ఇరవై ఐదు వేల రూపాయలతో దేవాలయం చుట్టూ సీసీ బెడ్ పోయిస్తున్నట్లు హనుమాన్ దీక్షా పీఠం గురుస్వామి గనవేని మల్లేష్ యాదవ్ ఎనగందుల రాములు తెలిపారు ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న రేగుంట గ్రామస్తులకు దాతలకు హనుమాన్ దీక్షా పరులకు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో హనుమాన్ భక్త మండలి సభ్యులు ఎద్దండి సుమన్,గడ్డం భు చ్చిరెడ్డి, దురిశెట్టి ప్రకాష్, ఇట్టేడి జనార్దన్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు

## రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 29:**మిర్యాలగూడ రైల్వే స్టేషన్ ప్రాంతంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం. వివరాల ప్రకారం:2025 జూలై 28 తేదీన రాత్రి సుమారు 8:00 గంటలకు ఒక గుర్తు తెలియని 50–55 సం.ల మధ్య వయసు గల మగ మనిషి మిర్యాలగూడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతం లోని ఆర్.పి ఎఫ్ కొత్త బిల్డింగ్ కు ఉత్తరాన వాటర్ ట్యాంక్ తండా కు వెళ్ళే రోడ్డుకు 70 మీటర్ల దూరంలో గల ఖాళీ స్థలంలో చనిపోయి అతని శరీరం పై రంగు డ్రాయర్ మాత్రమే ధరించి ఉన్నాడు. స్థానికుల సమాచారము ప్రకారం, అట్టి గుర్తుతెలియని మగ మనిషి గత వారం రోజుల నుండి మిర్యాలగూడ రైల్వే స్టేషన్ పరిసరాలలో బిక్షాటన చేస్తూ తిరుగుచున్నాడని తెలిసినది, అట్టి మగ వ్యక్తి ఇప్పటివరకు ఎవరు గుర్తించబడినందున, శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి నందు భద్రపరచనైనది.రైల్వే పోలీస్ వారి ఫిర్యాదు పైన కేసు నమోదు.మృతదేహాన్ని గుర్తించిన వారు 8712670189, 8712670151 లకు సమాచారం తెలుపగలరు.

## పేద విద్యార్థులకు బండి సంజయ్ భరోసా



**జమ్మికుంట జూలై 29 (తెలంగాణ పత్రిక) :**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమంలో భాగంగానే వావిలాల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు 'మోడీ కానుక'గా సైకిలను పంపిణీ చేసిన జమ్మికుంట మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి ఈశ్వర్ అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్ఫూర్తితో, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్న నవ భారతంలో విద్యార్థుల భవిష్యత్తుకు దూరం అనేది విద్యకు అడ్డుకాకూడదని, పాఠశాలల్లో సదుద్దేశంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 20వేల సైకిళ్ల పంపిణీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారని తెలిపారు. అలాగే ఇతర తరగతి విద్యార్థులకు 'మోదీ కిట్స్' పేరుతో బ్యాగ్, వాటర్ బాటిల్, పుస్తకాలు అందివ్వాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. పేదరికం వల్ల చదువుకు దూరమయ్యే వేల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ ప్రయత్నాలు భరోసానిస్తాయని నాయకులు ఆశించారు. ఈ కార్యక్రమంలో వీరగోని రాజన్న, మేడిపల్లి సమ్మయ్య ,కొండ హరీష్, రాగల మహేష్, బాసాని సత్యం, తుడి గణేష్, రుద్రవరం శివానంద చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్లకు హెల్త్ కార్డులు ఇవ్వాలి

- టిపిటిఎల్ఎఫ్ డిమాండ్



**మోతె :జూలై 29 తెలంగాణ పత్రిక :**ప్రైవేట్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం గుర్తింపు కార్డు, హెల్త్ కార్డులు ఇవ్వాలని టిపి టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జె. నరసింహారావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మామిళ్లగూడెం, మోతె ప్రైవేట్ పాఠశాల టీచర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు తక్కువ జీతాలు, అధిక పని భారం మధ్య సేవలందిస్తున్న ఉపాధ్యాయుల గౌరవాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వ గుర్తింపు,అత్యవసరం హెల్త్ కార్డ్, సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్, ఉపాధ్యాయుల వెల్ఫేర్ బోర్డు అవసరంఅని అన్నారు.ప్రభుత్వం ప్రవేట్ టీచర్ల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, దీంతో పాటు గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా,హెల్త్ కార్డుసంక్షేమ పథకాల్లో రిజర్వేషన్ తో పాటు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల సమయంలో ప్రైవేటు టీచర్లకు సీఎం రేవంత్ రెడ్డి.ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ స్కూల్ ఉపాధ్యాయుల శ్రమను గుర్తించి, తక్షణమే న్యాయం చేయాలని కోరారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు జాన్ మియా జిల్లా కార్యదర్శి వీరయ్య, కాంపాటి ఉప్పలయ్య, చిరంజీవి, ఉపేందర్, స్వప్న, శ్రీలత, ప్రసన్న, గౌతమి, మౌనిక, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఈ పాస్ యంత్రాలలోని, దుకాణాల్లోని నిల్వ సరిగా ఉండాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపులు, పీఏసీఎస్ గోదాంలలో ఆకస్మిక తనిఖీ



**ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక జులై 29 :**జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపుల నిర్వాహకులు తమ ఈ పాస్ యంత్రాలలోని నిల్వ దుకాణాల్లో ఎరువులు, ఇతర సరుకు నిల్వ సరిగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాం, గొల్లపల్లిలో శ్రీ సాయినాథ్, బొప్పాపూర్ రోడ్ లోని శ్రీ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాల్లో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రికార్డులను సరుకు నిలువను లైసెన్సులను వారు అమ్మే పురుగు మందులను పరిశీలించారు.ఇకముందు స్టాక్ లో తేడా ఉండవద్దని, ఆయా ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, లైసెన్సులను పరిశీలించారు. ఈపాస్ యంత్రంలోని స్టాకు.. గోదాంలో ఉన్నటువంటి స్టాకు యూరియా బస్తాలను స్వయంగా లెక్కించి, సరి చూసారు. స్టాకు లో స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఈ విధంగా స్టాక్ లో తేడా లేకుండా సరియైన విధంగా నిర్వహించాలని షాపు యజమానులను ఆదేశించారు.పురుగు మందులను శాంపుల్ టెస్ట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులకు ఎరువులు, ఇతర సామాగ్రి విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎరువుల, విత్తనాలు విక్రయాలు నిబంధనల ప్రకారం నాణ్యమైనవి విక్రయించాలని చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొననున్న ఎమ్మెల్యే

**నూతనకల్, జూలై 29 (తెలంగాణ పత్రిక)నూతనకల్ మండల కేంద్రం లోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో :**తేదీ 30.07.2025 న మధ్యాహ్నం 12.00 గంటలకు ఆహార భద్రత-నూతన రేషన్ కార్డుల మంజూరి పత్రాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేయుటకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు హాజరవుతున్నారు.కావున అందరూ లబ్ధిదారులు, మండల ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరై ఇట్టి బృహత్తర కార్యక్రమములో పాల్గొని విజ య వంతం చేయగలరని పత్రిక ప్రకటన లో మండలతహసిల్దారు శ్రీనివాస్ రావుకోరడం జరిగింది

## ప్రభుత్వ ఉపాధ్యాయుని పదవీ విరమణ



**మేడిపల్లి (తెలంగాణ పత్రిక),జూలై 29:** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న దిండిగాల మురళీకృష్ణ మంగళవారం రోజున పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మురళీకృష్ణ జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అనేక మంది విద్యార్థిని విద్యార్థులను తనదైన శైలిలో తీర్చిదిద్దారని, మురళీకృష్ణ శిష్యులు అనేకమంది వివిధ రంగాలలో ఉన్నారని, మురళీకృష్ణ సేవలు పాఠశాలకు అనేకం ఉన్నాయని, పదవి విరమణ తర్వాత ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ బోయినపల్లి ఆనందరావు, మేడిపల్లి మండల ఎంఈఓ లక్ష్మీ నరసయ్య, భీమారం ఎంఈఓ మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, పాఠశాల హెచ్ఎం లలిత, ఉపాధ్యాయులు పెద్దిరాజు, శంకర్ ,భాస్కర్, రమేష్ , గోరవీందర్, సత్యం రెడ్డి గౌతమ్, గంగాధర్, రవీందర్ ఉపాధ్యాయ బృందం, వివిధ పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనరు..

## కాలభైరవుని సేవలో హైదరాబాద్ మేయర్



**కామారెడ్డి ,జూలై 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా రామారెడ్డి-ఇసన్నపల్లి కాలభైరవ స్వామి ఆలయంలో హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా ఆమె స్వామివారిని దర్శించు కున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మేయర్?కు అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి తొలిసారిగా విచ్చేసిన మేయర్?కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.కాశీ క్షేత్రం తర్వాత దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక కాలభైరవ స్వామి ఆలయం ఇదేనని గ్రామస్థులు చెబుతారు. కార్తీక బహులాష్టమి రోజు శ్రీ కాలభైరవ స్వామి జయంతిని ఇక్కడ ఘనంగా జరుపుకుంటారు. ఈ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారని వారు వివరించారు.

## చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి





**వాంకిడి జూలై 29 (తెలంగాణ పత్రిక):-** వాంకిడి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు చిరంజీవి గారు జిల్లా పంచాయితీ కార్యాలయం లో జిల్లా పంచాయితీ అధికారి భిక్షపతి గౌడ్ గారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం చిరంజీవి గారు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. వాంకిడి మండలంలోని వాంకిడి గ్రామపంచాయతీ పరిధిలో గల వాంకిడి కలాన్ శివారు నందు ప్రభుత్వము నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతున్నదని సంవత్సరం నుండి వివిధ పత్రికలలో ప్రచురించడం జరిగింది కానీ ఆ ఫంక్షన్ హాల్ నిర్మాణంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి గారు ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం వలన, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తో నేడు ఫంక్షన్ హాలు నిర్మాణం జరిగిపోయింది. నేడు ఫంక్షన్ హాల్ నిర్మాణం పై వివిధ ప్రజా సంఘాల నుండి జిల్లా పాలనాధికారి గారికి ఫిర్యాదులు అందడంతో పంచాయతీ కార్యదర్శి గారు హుటాహుటిన 26-07-25 తేదీ నాడు ఫంక్షన్ హాల్ కు నోటీసు అంటించారు. కావున అనుమతి లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణం జరుగుతున్న కాలం లో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాంకిడి గ్రామపంచాయతీ కార్యదర్శి గారిని తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆత్మకూరి చిరంజీవి గారు డిమాండ్ చేశారు.

## అథ్లెటిక్స్ లో సత్తా చాటిన భిక్నూర్ యువకుడు




**కామారెడ్డి టౌన్, జూలై 29 (తెలంగాణ పత్రిక ) :**కామారెడ్డి పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి పరుగు పందెంలో (800 మీ ) లో భిక్నూర్ పట్టణానికి చెందిన భరత్ రాజ్ మెదటి స్థానములో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు అంతే కాకుండా త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో జిల్లా తరపున పాల్గొన బోతున్నానందుకు సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి బహుమతి ప్రధాన చేసారు..

## రైతన్నలు బారులుగా నిలబడకండి

### నీడలోకూర్చొని కాలుమీద కాలు వేసుకొని కావాల్సినంత తీసుకెళ్లండి



**కల్లూరు, జులై 29 (తెలంగాణ పత్రిక) :**రైతన్నలు.. బారులుగా నిలబడకండి.. నీడలోకూర్చొని కాలుమీద కాలు వేసుకొని కావాల్సినంత తీసుకెళ్లండి అని కల్లూరు మండలం ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి అన్నారు. సత్తుపల్లి నియోజక వర్గ ంలో యూరియా కొరకు ఎదురుచూస్తున్న రైతుల అవసర దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విన్నపం మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కృషి, పట్టుదలతో యుద్ధ ప్రాతిపదకన సత్తుపల్లి నియోజక వర్గంలో అన్ని మండలాలకు చేరుకున్న యూరియా నిలవలను, తెలుసుకొని కల్లూరు మండల సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, రైతు సోదరులను నేరుగా కలుసుకొని అధికారులను వేగవంతం చేస్తున్నారు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి.

## ఆధునిక దేవాలయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు

- 18 ఏళ్ల తర్వాత జూలై నెలలో నీటి విడుదల చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరణ పూడిక తీస్తాం
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్









**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 29:**నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు వదిలిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల చేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .మంగళవారం రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.కాగా నాగార్జున సాగర్ ప్రాజక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు.మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## రైతులకు యూరియా ఎరువుల పంపిణీ

- హాజరైన వ్యవసాయ అధికారులు నిశాంత్ కుమార్ ,తేజ్
- ఆగ్రో రైతు సేవ కేంద్రం-2, షాద్ నగర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ.
- పీ ఏసీఎస్లో 676 బస్తాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడి



**షాద్ నగర్, తెలంగాణ పత్రిక జూలై 29:** ఫరూఖ్నగర్ మండలంలో రైతులకు యూరియా ఎరువుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. షాద్నగర్లోని ఆదర్శ్ రైతు సేవా కేంద్రం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి నిశాంత్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరై రైతులకు కూపన్లు జారీ చేయడం ద్వారా యూరియా పంపిణీని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... రైతులకు సకాలంలో ఎరువులను అందించడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. పీ ఏసీఎస్లో లో 676 బస్తాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రం-2లో 220 బస్తాలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా యూరియా కొరతను నివారించి, రైతులు తమ పంటలను సమృద్ధిగా పండించుకోవడానికి వీలవుతుందని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, తమకు అవసరమైన యూరియా ఎరువులను పొందారు. వ్యవసాయ పనులకు యూరియా అత్యవసరం కావడంతో, ఈ పంపిణీ కార్యక్రమం రైతులకు ఎంతగానో తోడ్పడిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి తేజ, ఆదర్శ రైతు సేవా కేంద్రం, పిఎసిఎస్ నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శాలువాతో ఘన సన్మానం చేసిన ఉద్యోగస్తుల సంఘం నాయకులు

- మున్నూరు కాపులు పోరాడి తమ హక్కులను సాధించుకోవాలి
- సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్



**జమ్మికుంట జూలై 29 (తెలంగాణ పత్రిక) :**మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోనగంటి మల్లయ్య ,పట్టణ అధ్యక్షులు ఏ బూషి శ్రీనివాస్ లకు ఘన సన్మానంజమ్మికుంట మున్నూరు కాపులు ఐకమత్యంతో పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు మర్రి అవినాష్ అన్నారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్ ల ను మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామ మున్నూరు కాపు సన్మిత్ర ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.రానున్న కాలంలో మున్నూరు కాపులు అందరు ఐక్యం కావాల్సిన అవసరమెంతైన ఉన్నదని రాజకీయంగా, ఆర్థికంగా,అందరం ఎదుగాలని ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య, ఏ బూసి శ్రీనివాస్ లు మాట్లాడారు.మున్నూరు కాపుల ఐక్యత కొరకు పాటు పడతామన్నారు.మున్నూరు కాపుల ను ఏకతాటి పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామన్నారు.మున్నూరు కాపులను చైతన్యపరిచి,రాబోయే ఎన్నికల్లో పార్టీలతో సంబంధం లేకుండా కుల బాంధవులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్నూరు కాపులు రాష్ట్రంలో ఎక్కువ సంఖ్యలో ఉన్నారన్నారు. కుల ప్రాతిపదికను సంఖ్యాపరంగా మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు కేటాయించాలని వారన్నారు. తప్పకుండా మున్నూరుకాపు సోదరులు పేరు చివరన పటేల్ అని పెట్టుకోవాలన్నారు. సన్మానం చేసిన ఉద్యోగ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో సన్మిత్ర సంక్షేమ సంఘము సభ్యులు మర్రి అవినాష్, డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఏబూసి శ్రీనివాస్, పొనగంటి సంపత్, ఏ బూసి శ్రీనివాస్, వేల్పుల రాజేందర్, ఏబూసి సతీష్, ఉడుగుల సంపత్, బోనగిరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ కరపత్రం విడుదల
- ఆగస్టు 1న కలెక్టరేట్ ఎదుట ధర్నా




**జమ్మికుంట జూలై 29 (తెలంగాణ పత్రిక) :**విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం కోసం ఆగస్టు 1న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూ.ఎస్. పీ.సీ) నాయకులు కోరారు. జమ్మికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు ఆవరణంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ నాయకులు మాట్లాడుతూఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్పీసీ ఆధ్వర్యంలో ఆగస్టు 1న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని,సీపీఎస్ ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317 జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25 ను సవరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల 29 రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్సు రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలనిడిమాండ్ చేశారూ. ఈ సమావేశంలో యు ఎస్ పి ఎస్ భాగస్వామ్య సంఘాల వివిధ బాధ్యులు ఆవాల నరహరి డిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మర్రి అవినాష్ టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిగూటితిరుపతి టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి వేణుమాధవ్, రాజేందర్, సదానందం, చంద్ర శేఖర్, వనజ యేసుమణి, స్వామి, సంపత్,తదితరులు పాల్గిన్నారు.పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు



**(తెలంగాణ పత్రిక జులై 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ క్యాంపు కార్యాలయంలో టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక,సంస్థాగత ఎన్నికల రివ్యూ సమావేశంలో ముఖ్య అతిథిగా మీనాక్షి నటరాజన్ లతో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.ఈ కార్యక్రమంలో వీరితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొదెం వీరయ్య, ఏ ఐ సి సి కార్యదర్శి ఇంచార్జి విశ్వనాథ్ , సి డబ్ల్యూ సి శాశ్వత ఆహ్వానితులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి చల్లా వంశీచంద్ రెడ్డి,పార్లమెంట్ ఇంచార్జి డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి,మాజి శాసనమండలి సభ్యులు,మహబూబాబాద్ ఇంచార్జి పోట్ల నాగేశ్వరరావు టి పి సి సి ప్రధాన కార్యదర్శులు పాలేరు, ఖమ్మం, మధిర, వైరా,సత్తుపల్లి నియోజక వర్గాల ఇంచార్జిలు చక్కిలం రాజేశ్వరరావు, దైదా రవీందర్, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయి దయానంద్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ సూర్యకుమారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కలెక్టరేట్ లో షబ్బీర్ అలీ తో కలిసి సమీక్ష

- సీతక్క సీరియస్
- అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- సీతక్క వార్నింగ్

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ :నిజామాబాద్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.. అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. వైద్య ఆరోగ్య,ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, తాగు సాగునీరు , ఎరువులు విత్తనాలు, వ్యవసాయం, శిశు మహిళా సంక్షేమం. పరిశుభ్రత పచ్చదనం ఇతర అభివృద్ధి పనులపైనిజామాబాద్ కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో ఇన్ ఛార్జ్ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.. పలు అభివృద్ధి పనులపై మంజూరైన టెండర్ల వివరాలను తెలపాలన్నారు. నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు.. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని వార్నింగ్ ఇచ్చారు. ముఖ్యంగా తాగునీరు గోదావరి జలాలు అమృత్ 1 అమృత్ 2 పారిశుధ్యం రోడ్ డ్రైనేజ్ సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.. అంగన్వాడి భవనాలను త్వరలో నిర్మిస్తామని వెల్లడించారు. శిశు మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పుకొచ్చారు. డ్వాక్రా మహిళలకు జీవిత బీమా చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుకను సరఫరా చేయాలని సరైన పద్ధతిలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఎవరికి ఇబ్బంది రాకుండా రవాణా చేయాలని సూచించారు. వ్యవసాయానికి విత్తనాలు ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధులు సోకకుండా పకడ్బందీ చర్యలు తీసుకుని జిల్లా లో ఎక్కడైనా అంటువ్యాధులు సోకితే వెంటనే అక్కడ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచన సలహాలు చేయాలని సూచించారు. వర్షా కాలంలో అంటువ్యాధులు సోకాకుండా తాగునీటి కొరత ఏర్పడకుండా వాటర్ ట్యాంక్ లు శుద్ధిచేసి డ్రైనేజీలు వెంట వెంటనే క్లీన్ చేస్తూ దోమల నివారణ హెల్త్ క్యాంపులు నిర్వహణ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక అందేల చూడాలని ఆదేశించారు. ఇళ్లకు ఏమైనా టెక్నికల్ ఇబ్బందులు ఉంటే వెంటనే స్పందించి వాటిని పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ఉత్తమ జర్నలిస్ట్ బాబురావును సన్మానించిన మల్లు నందిని

- ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు బాబురావుని దుస్సాల్వాతో సన్మానిస్తున్న డిప్యూటీ సీఎం సతీమణి నందిని విక్రమార్క



తెలంగాణ పత్రికబీ జులై 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో: ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన ప్రముఖసీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని దుస్సాల్వాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఖమ్మం పట్టణంలోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో బాబురావుకు స్వీట్లు అందజేసి,నందిని విక్రమార్కఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ అందరితో కలివిడిగా ఉంటూ మాకు మంచి సన్నిహితులుగా సమాజంలో మంచి పేరు తెచ్చుకొని ముందుకు సాగుతున్నాడని ఇంకా గొప్ప స్థాయికి రావాలని వారు ఆకాంక్షించారు.సమాజంలో నాలుగో స్తంభమైన పత్రిక రంగంలో పనిచేస్తూ నీతి నిజాయితీతో నిబద్ధతతో పని చేస్తూ ఎన్నో జాతీయ అవార్డులు బాబురావు అందుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.మదర్ తెరిసా,డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ అవార్డులు ప్రశంస ఎన్నో పత్రాలు అందుకొని సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలతో పాటు జర్నలిస్టుగా ఉన్నతమైన టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడంతమకెంతో సంతోషం కలిగిందని వారు తెలియజేశారు.రానున్న కాలంలో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయురారోగ్యాలతోనిండు నూరేళ్లు జీవించాలని నందిని విక్రమార్క ఆకాంక్షించారు.వారితోపాటు ప్రముఖులు జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,రంగారెడ్డి పలువురు ప్రతినిధులు ఉన్నారు.

# గ్రామం అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎలక్షన్లో యువతకు అవకాశం ఇవ్వాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాచపల్లి సుమలత రాజ్ కుమార్




జమ్మికుంట జూలై 29 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట మండల కేంద్రంలో బిజిగిరిషరీఫ్ గ్రామంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీటం వేయాలని పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు రాచపెల్లి సుమలత రాజ్ కుమార్ వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ పార్టీ పది కాలాలపాటు ప్రజాసేయస్సుకు పని చేయాలంటే గ్రామాలలో యువతి యువకులు కు అవకాశం ఇవ్వాలని కోరారు.. యువత హస్తం పార్టీలో బలపేతంగా ఉన్నట్టు మరే పార్టీలో లేదని కోరారు.. హుజురాబాద్ నియోజవర్గం పరిధిలో యువతి యువకులకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి పోటికి అవకాశం కల్పించాలని అన్నారు.. హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలో.. రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది అని వ్యక్తం చేశారు.. జమ్మికుంట మండల పరిధిలోని గ్రామాలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను యువతకు అవకాశం ఇవ్వాలని అన్నారు..
గత పాలకులు మాదిరిగా అనుభవాలు తెలియని నాయకులు అధికారంలోకి వస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో ఈ విషయాలన్నిటిని రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు గమనించి యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పోటీకి అవకాశం కల్పించాలని కోరారు.. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువతకు ఉత్సాహంగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని రాచపల్లి సుమలత రాజకుమార్ అన్నారు.. గ్రామ ప్రజలు రానున్న స్థానిక ఎలక్షన్లో నాకు అవకాశం వస్తే నేను బిజిగిరిషరీఫ్ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తానని గ్రామంలో ఏ సమస్య ఉన్న నా సమస్యగా ఆ సమస్యను నెరవేరుస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాచపల్లి సుమలత రాజకుమార్ తెలిపారు..

# మంత్రి సీతక్క సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి డెడ్ లైన్

- నిజామాబాద్ సమస్యలపై సమీక్షలో గొంతెత్తిన బీజేపీ ఎమ్మెల్యే దన్ పాల్

తెలంగాణ పత్రిక నిజామాబాద్ బ్యూరో : మొదటిసారి జిల్లా అధికార యంత్రాంగంతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి దనసరి సీతక్క ను ఇందూరు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి పూల బుకేతో స్వాగతం పలికారు.. అనంతరం నిర్వహించిన సమీక్షలో ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో 11 ఏళ్ల నుండి ఒక్క ఇళ్ళు కూడా పేదవారికి లబ్ధిచేకురాలేదని అన్నారు. మొదటి విడతలోనే అర్బన్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు పూర్తి చేయాలనీ, స్థలం లేని పేదలకు ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిథిలావస్థకు చేరుకొని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయన్నారు.. మూడు నెలలో ప్రభుత్వం చొరవ తీసుకొని 3500 ఇందిరమ్మ ఇండ్ల భర్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరమ్మత్తులు చేసి లబ్దిదారులకు పంపిణి చేయకపోతే ప్రజల తరుపున ఉద్యమం చేపడతాం అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్షకు దిగుతామని అన్నారు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు రోజుకి 2 వేల మంది వస్తున్నా ఆసుపత్రిలో లిఫ్టులు పనిచేయడం లేదని, స్కానింగ్ యంత్రాలు సరిగా పనిచేయడం లేదని, వైద్యుల కొరత, వివిధ సమస్యల వలయంగా మారిన సివిల్ ఆసుపత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.. మదర్ చైల్డ్ విభాగం ప్రారంభానికి నోచుకున్నా వైద్యానికి నోచుకోవడం లేదన్నారు, వెంటనే సేవలందించే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్న బస్తి దావఖనలో సకల సౌకర్యాలు ఉన్నప్పటికీ డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని అన్నారు జిల్లా వైద్య అధికారి ప్రత్యేక దృష్టి పెట్టలని సూచించారు.. అర్బన్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ విజ్ఞప్తి చేసారు.. అర్బన్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు 100 కోట్లు మంజూరు చేయాలన్నారు.. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు.. అర్బన్ నియోజకవర్గంలోని పలు సమస్యల పైన ఇంచార్జ్ మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా వినతిపత్రం కూడా అందించారు..

# పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

- మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) : 100 రోజుల ప్రాణాలికలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, కాలనీలను పరిశుభ్రంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వర్షపు నీరు ఇళ్లలోకి గాని మెయిన్ రోడ్లపైకి రాకుండా వరద కాలువను గుర్తించి జెసిబి ని ఏర్పాటు చేసి కాలువలోని సిల్ట్ ని పూర్తిగా తొలగించేలా తగు చర్యలు చేపట్టారు. అదేవిధంగా వర్షాకాలం దృశ్య ఫ్రంట్ బ్లేడ్ ట్రాక్టర్ ద్వారా గుంతలు ఏర్పాట్ల రోడ్లలో మట్టి ద్వారా గుంతలను పూడ్చి వర్షపు నీటి నిల్వలు లేకుండా తగు చర్యలు చేపట్టారు. 14వ వార్డు లో తడి పొడి చెత్త పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా లితడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో చెత్తను , ప్లాస్టిక్ వ్యర్థాలను వేయవద్దని వార్డు ప్రజలకు తెలియజేశారు .అనంతరం మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్లను పరిశీలించి చెత్తని ఎపట్టికప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు





ఏ ఈ రాజ్ కుమార్ ఇంజనీరింగ్ సెక్షన్ ఇంచార్జ్ రాజు శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, వార్డు ఆఫీసర్ స్వర్ణలత శానిటేషన్ సిబ్బంది శ్రవణ్ కుమార్, రాజ్ కుమార్ వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్, మహేష్ కుమార్ తో సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, జులై 29 (తెలంగాణ పత్రిక) :హైదరాబాద్ నగరం, హైదర్ గూడా, ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్ లో మంగళవారం జరిగిన సమావేశం లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల, నియోజకవర్గ కమిటీల నియామకం గురించి, భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా బాధ్యత లు స్వీకరించిన అనంతరం భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కమిటీల గురించి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి, సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు గురించి సమావేశం లో చర్చించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువల్ల దుర్గా ప్రసాద్, రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# దాతృత్వం చాటుకున్న డివి.ప్రసాద్, రాజకుమారి దంపతులు




కల్లూరు, జులై 29 (తెలంగాణ పత్రిక) :కల్లూరు స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన దామాల వర ప్రసాద రావు (ఎస్ ఏ బయాలజీ యర్రబోయినపల్లి) రాజకుమారి (అంగన్వాడీ టీచర్) స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక.. ఒక బలపం.. ఒక పుస్తకం.. కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులకు అందించమని 50 నోట్ బుక్స్, 50 పెన్నులను మంగళవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది. ఒక ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి పలక,బలపం, పుస్తకం కొనడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బంది స్వయంగా చూసి సహృదయంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన డివి.ప్రసాద్, రాజకుమారి దంపతుల దాతృత్వానికి వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్, ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 40 మందికి ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ, అభినందన

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 29 :ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇన్‌పుట్ డీలర్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్ల (డీఏఈఎస్ఐ ) కోర్సు జిల్లాలోని 40 మంది అభ్యర్థులు పూర్తి చేసుకోగా, వారికి జిల్లా సమీకృత కార్యాలయాల



సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సర్టిఫికెట్లు పంపిణీ చేసి అభినందించారు. డీఏఈఎస్ఐ కోర్సు, లేదా ఇన్‌పుట్ డీలర్ల కోసం డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్, వ్యవసాయంలో ఇన్‌పుట్ డీలర్ల సాంకేతిక నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఒక సంవత్సరం డిప్లొమా ప్రోగ్రామ్ రూపొందించి, ఎస్ఏఎంఈటీఐ వారి నుంచి శాస్త్రవేత్తలు, అర్హత కలిగిన నిపుణుల ఆధ్వర్యంలో శిక్షణా అందించారు. నేల ఆరోగ్య నిర్వహణ వ్యవసాయ ఉత్పాదకతలో నేల ఆరోగ్యం దాని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం, ఇంటిగ్రేటెడ్ తెగులు నిర్వహణ పద్ధతులను నేర్చుకోవడం, వ్యవసాయ పనిముట్లు,పరికరాలు యంత్రాలపై పరిచయం, విస్తరణ విధానాలు పద్ధతులు రైతులతో సమర్థవంతంగా సంభాషించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, విత్తన ఉత్పత్తి - నిర్వహణను అర్థం చేసుకోవడం, నీటిపారుదల పద్ధతులను నేర్చుకోవడంపై శిక్షణ అందించారు. ఈ కోర్సు విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేసి, రైతులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం పాల్గొన్నారు.

# నేడు బేతిగల్, వల్బాపూర్ లో విద్యుత్ అంతరాయం



వీణవంక ట్రాన్స్కో ఏ ఈ సురేశ్వర చారి :వీణవంక సెక్షన్ పరిధిలోగల బేతిగల్ సబ్స్టేషన్ లో అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్, ఫీడర్ బ్రేకర్స్ బిగించడం దృష్ట్యా బేతిగల్, వల్బపూర్ గ్రామాలలో బుధవారం ఉదయం 12.30 నుండి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు రైతులు సహకరించగలరని, వీణవంక ట్రాన్స్కో సురేశ్వర చారి ఓ ప్రకటనలో తెలియజేశారు.

# స్వచ్ఛత శుభ్రత మనందరి బాధ్యత

- అశ్వరావుపేట వ్యవసాయ విద్యార్థులు

తెలంగాణ పత్రిక జులై 29 ఖమ్మం స్టాపర్/ వైరా: వ్యవసాయ కళాశాల విద్యార్థులు స్వచ్ఛత పట్ల తమ బాధ్యతను నిర్వర్తించి సమాజంలో పరిశుభ్రతను పెంపొందించడానికి దోహద పడ్డారు.మంగళవారం మండల పరిధిలోని వల్లాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి ఉబ్బన లక్ష్మణరావు, సిబ్బందితో కలిసి



అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో రహదారులు వెంబడి చెత్త పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేసి స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అనంతరం పరిశుభ్రత పాటించకపోతే కలిగే నష్టాలను గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినులు సాధన,హారిక, గేయ మాధురి,స్వాతి,అనూష, రోహిత,గ్రామస్తుల తుమ్మల సత్యనారాయణ,వేమూరి పుల్లారావు,తుమ్మల రాణా ప్రతాప్,బాబురావు, నల్లమోతు శ్రీనివాసరావు, వలరాజు,నల్లమోతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నినాదం


# సిపిఎస్ రద్దుకై మహాధర్నాను విజయవంతం చేయండి

- తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు. జిల్లా అధ్యక్షుడు మిరియాల సతీష్ రెడ్డి
- నూతనంగా ఎన్నిక కాబడిన జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం
- డాక్టరేట్ పొందిన డాక్టర్ వి. గోపీనాథ్ కు జిల్లా శాఖచే ఘన సన్మానం





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జూలై 29. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో పిఆర్టియు టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా, గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సోన బోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1వ, తారీఖున పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే, మహా ధర్నాకు సిపిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని, దానికి మద్దతుగా ఒపిఎస్ ఉద్యోగులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై మహాధర్నాను విజయవంతం చేసి, ప్రభుత్వానికి ఒక సిపిఎస్ ఉద్యోగుల ఐక్యతను చాటి చెప్పాలని పిలుపునిచారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో ప్రధాన సమస్య అయినటువంటి పండిట్స్ పీఈటి ఉన్నతీకరణ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్ల మూడీ శ్రీధర్ మాట్లాడుతూ.. కేజీబీవీ గతంలో 29 రోజుల సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తానని ఒప్పుకొని ఇంతవరకు చెల్లించలేదు. ఈ వేతనాన్ని తక్షణమే మంజూరు చేయాలని, 317 బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా ఇటీవల నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గూడూరు మండలానికి మొదటి సారీ రావడంతో, వారిని మండల శాఖచే సన్మానించిన తదుపరి, ఇటీవల కాలంలో డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడు డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్ కు, గౌరవ డాక్టర్ వచ్చిన సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ తీగలవేణి, జెడ్పిహెచ్ఎస్ అయోధ్యాపురం, జెడ్పిహెచ్ఎస్ పోనుగోడు, కేజీబీవీ బ్రాహ్మణపల్లి, ఏ హెచ్ ఎస్ గర్ల్స్ లోని పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ఒక ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మన స్థానికుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ కావడం, మన సమస్యలపై అనుదినం స్పందిస్తూ ఉండడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులైన చింత బాలయ్య, రాచమల్ల లక్షపతి, బాల మురళిదర్, సీనియర్ నాయకులు పగడయ్య , కమలాకర్ రెడ్డి, వేముల కృష్ణమూర్తి, నీలం రమేష్, మనుగొండ రమేష్, ఊక లక్ష్మయ్య, డాక్టర్ వాంకుడోత్ గోపీనాథ్, ఆనంద్, కుమార్, నవీన్, పోనక విజయ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# పోతంగల్ జిపి కార్యాలయం వద్ద ముదిరాజ్ ల ఆందోళన





పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 29 : పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ముదిరాజ్ కులస్తులు ముదిరాజ్ సంఘం కార్యవర్గ సభ్యులు నాయకులు ఆందోళన చేపట్టారు. పాత పోతంగల్ డబల్ బెడ్ రూమ్ ల పక్కన ఉన్న స్థలంలో పూర్వీకుల నుండి కబ్జాలో ఉన్న స్థలంలో ముదిరాజుల కమ్యూనిటీ హాల్ కొరకు రేకుల షెడ్డు నిర్మించారు. ముదిరాజు నాయకులకు, కులస్తులకు ఎలాంటి సమాచారం, నోటీసులు ఇవ్వకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి వారి సిబ్బందితో పాటు షెడ్ ను తొలగించడంతో ముదిరాజులు ఆందోళన చేస్తూ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడంలో ఎవరు అడ్డు వచ్చినా స్థలాన్ని వదిలే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. కార్యదర్శి చంద్రకాంత్ మాట్లాడుతూ..... ఉన్నత అధికారులు గ్రామాన్ని సందర్శించి ఖాళీగా ఉన్న స్థలాన్ని గుర్తించడంతో అధికారుల ఆదేశాల మేరకు ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం చేపట్టాలని అధికారులు తెలపడంతో రేకుల షెడ్డును తొలగించామని కార్యదర్శి వివరణ ఇచ్చారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు నాయకులందరూ కలిసి ముదిరాజుల కమ్యూనిటీ హాల్ షెడ్డు నిర్మాణం చేపట్టుట గ్రామపంచాయతీ కార్యాలయం నుండి అనుమతి ఇవ్వాలంటూ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోవూరు సాయిలు ముదిరాజ్ కల్లూరి సాయిలు బొప్ప శంకర్ బోరు బోయిన సాయిలు శెట్టి పెద్ద గంగారం చింతల్ హనుమాన్లు గణేష్ నాగయ్య సున్నపు సాయిలు మేరెడి సాయిలు సంఘ కార్యవర్గ సభ్యులు ముదిరాజ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

- ఎంపీడీవో జీ సత్యనారాయణ



జైపూర్ జూలై 29 తెలంగాణ పత్రిక :జైపూర్ మండలం మంగళవారం రోజున జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర రావు జైపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంను ఆకస్మికంగా సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎలా ఉండాలో తగు సూచనలు చేయడం జరిగింది. పంచాయతీ అధ్యాన్మెంట్ ఇండెక్స్ డాటా ఎంట్రీని పరిశీలించి అన్ని శాఖల నుండి సమాచారం సేకరించి ఆన్లైన్ నందు నమోదు చేయించాలి. ఆ యొక్క వివరాలను మరుసటి రోజు గ్రామసభ నిర్వహించి ఫొటోస్ మరియు ఒక నిమిషం వీడియోను తీసి వాట్సాప్ గ్రూప్ నందు పోస్ట్ చేయాలని సూచించారు.ఎస్ ఎస్ జి ఫీడ్ బ్యాక్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఓటర్ లిస్టు మెర్జింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి వెబ్సైట్ నందు నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజు అటెండెన్స్ మరియు డి ఎస్ ఆర్ నిర్ణీత సమయంలోపట పూర్తి చేయాలని సూచించారు. లేనియెడల తగు శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మంత్లీ ఆక్టివిటీ స్టేట్మెంట్ వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంనందు ఎంపీడీవో జి.సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు మరియు ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వాహనల తనిఖీ చేసిన ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి



నర్సంపేట జూలై 29 తెలంగాణ పత్రిక :దుగ్గొండి మండల శివారు లో మంగళవారం రోజు ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి వాహనాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా రకుండా అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని సృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను నడిపినట్లయితే అటువంటి వారికి జరిమాన విధిస్తూ ఆ సైలెన్సర్లను తొలగిస్తామని తెలిపారు. హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు పొల్యూషన్ లేని, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామని అన్నారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలను స్టేషన్ కు తరలించామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధన మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

- మున్సిపల్ కమిషనర్ మనోహర్





రాయికల్ జూలై 29(తెలంగాణ ప్రతిక):ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని 6,10,12 వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి,ఆన్లైన్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారు సూచించిన స్థలాన్ని చదును చేసి ఇంటి నిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి లబ్ధిదారులు 400 స్క్వేర్ ఫీట్ల కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్ల కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.వెంకటి,హౌసింగ్ ఏ.ఇ పి. తిరుమల,మున్సిపల్ సిబ్బంది రజాక్,గంగారెడ్డి, అశోక్ వార్డు కమిటీ సభ్యులు మచ్చ శేఖర్, బాపురపు రాజేష్, నాయకులు శివ,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

- ఎరువులు పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

ఓదెల మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) :ఓదెల మండలంలోని పొత్కాపల్లి గుంపుల గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ తనికి నిర్వహించారు. ఫర్టిలైజర్ షాపులలో స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్కులను పరిశీలించారు. అనంతరం స్టాక్ రూమ్ లోకి వెళ్లి ఎరువు బస్తాలను పరిశీలించారు. డీలర్లకు పలు ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎరువులు ఈపాస్ మిషన్ ద్వారా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆధార్ కార్డు ఆధారంగా ఎరువులను విక్రయించాలని సూచించారు. దుకాణాలలోని నిలువల రిజిస్టర్ లను పరిశీలించారు. డీలర్లు ఎరువుల, పురుగుల, విత్తనాల స్టాక్ బోర్డులను రైతులు కనబడే విధంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా, అలాగే ఇతర ప్రొడక్టులను లింక్ చేసి అమ్మినా చర్యలు తీసుకుంటామన్నారు. వానాకాలం సీజన్కు సంబంధించి రైతులకు కావాల్సిన ఎరువులను అం దుబాటులో ఉంచాలన్నారు.డీలర్స్ ఎరువుల అమ్మకాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు రైతులకు ఇవ్వాలి అన్నారురైతులు ఈ వర్షాకాల సీజన్లో నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని డీలర్ల నుంచి రసీదును తప్పక తీసుకోవాలని సూచించారు.రసీదు, విత్తన ప్యాకెట్లను భద్రపరచాలన్నారు.నిబంధనలు ఉల్లంఘిస్తే ఎరువుల దుకాణాల పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు,మండలం లో ప్రస్తుతం 210 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయి అని, ప్రతి రోజు యూరియా స్టాక్ మండలానికి వస్తుంది అని రైతులకి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. రైతులు తీసుకోవాలని సూచించారు. పంట మొదటి దశ లో బసల్ డోస్ గా యూరియా వేసుకొని, తదుపరి నత్రజని డోసు లను ద్రవ రూప ఎరువులైన " నానో యూరియా" పిచికారి చేసుకోవాలి అన్నారు. నానో యూరియా ద్వారా పంట కి అవసరం అయిన నత్రజని పూర్తి గా అందుతుందని తెలిపారు.

# హెచ్ టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ



కామారెడ్డి ,జులై 29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : విద్యుత్ వినియోగదారుల హెచ్.టి. 11 కె.వి , 33 కె.వి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని కామారెడ్డి.. సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు . హెచ్. టి. 11 కె.వి , 33 కె.వి ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు . ఇందులో భాగంగా 11 కె.వి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏ.డి.ఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 కె.వి వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు . ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారు లా పోర్టల్ లో అవసరమైన పత్రాలతో హెచ్చి దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ ఉత్పన్నమవుతుంది . అలా వచ్చిన కొత్త దరఖాస్తు లకు సంబంధిత సర్కిల్ లో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజు అధికారులు డాష్ బోర్డును మానిటర్ చేస్తూ ఉంటారు.. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11 కెవి 33 కె.వి ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని , ఏ డి ఈ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లోకేషన్ను సందర్శిస్తారు. 33 కె.వి పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33 కెవి పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్లైన్ లో సంబంధ/కమర్షియల్ కి ఫీజిబిలిటీ కోసం పంపించబ డుతుంది . లెవెన్ కె.వి దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారుని కి ఎస్ఎంఎస్ రూపేణా పంపబడుతుంది. అలాగే 33 కె.వి ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు . సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరిత గతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు . దీని వలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులకు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడు ఎస్ఎంఎస్ రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు .

# పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 29 ( తెలంగాణ పత్రిక ) : పెద్దపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం పెద్దపల్లి జిల్లా ఫోటో %డు% వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా వనపర్తి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా గంధం శ్రీనివాస్, కోశాధికారిగా జరుగురాల శ్రీధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల గౌరవ సలహాదారు తూర్పాటి మోహన్ తూర్పాటి జగన్ మైదాన్ కొమరయ్య అలాగే జిల్లా అధ్యక్షులు పోగుల విజయకుమార్ కార్యదర్శి ఇర్ఫాన్ జిల్లా కోశాధికారి సతీష్ లు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేపు జరగాల్సిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాయిదా



వేములవాడ, జూలై, 29, తెలంగాణ పత్రిక :మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రేపు జరగవలసిన మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కోర్ కమిటీ సభ్యులు గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్ లు మాట్లాడుతూ రేపు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వద్దూరి లక్ష్మణ్ కు మరియు మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులకు మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ద్వారా నిర్వహించుకోబోయే కార్యక్రమం అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని మరియు మళ్లీ నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రెల్లి నారాయణ, ఎర్రెల్లి భాస్కర్, కోటగల్ల మొండయ్య, కోటగల్ల అనిల్, నేదూరి నాగరాజు, నేదూరి శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి :తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ పరిధిలోని శ్రీ బాలాజీ ఎన్ క్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులకు హన్మంత్ రెడ్డి అభినందనలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాల్సిందిగా కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఎస్ ఎస్ రాజు, అంజయ్య గౌడ్, ప్రసాద్ రాజు, వర్ధిరెడ్డి జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నారాయణ శివకాంత్, ఆదిత్య పాపిరెడ్డి, కమిటీ కోఆర్డినేటర్ శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ లో స్టేట్ మీట్ కు సెలెక్ట్ అయిన గంగారాపు ప్రభుదేవ్



ధర్మసాగర్ జూలై 29 ( తెలంగాణ పత్రిక):ఈ రోజు హనుమకొండ జె ఎన్ ఎస్ స్టేడియం లో డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ మీటులో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామానికి చెందిన గంగారాపు ప్రభుదేవ్ తండ్రి గంగారపు శ్రీనివాస్ సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఫాతిమా నగర్ తరఫున సెలెక్ట్ అయినారు ఈవెంట్ 600 మరియు 60 మీటర్స్ లో ప్రథమ బహుమతి సాధించి ఆగస్టు నెల 3,4 తేదీలలో నిర్వహించబోయే స్టేట్ మీటులో పాల్గొననున్నాడు. అథ్లెటిక్స్ లో ప్రథమ బహుమతి సాధించిన ప్రభు దేవ్ నీ పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## మేడ్చల్ మల్కాజ్ గిరి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మహమూద్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మొహమ్మద్ మహమూద్ ఎన్నికయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మొహమ్మద్ మహమూద్ ని నియమించిన సందర్బంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మహమూద్ నీ హన్మంత్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## రమేశ్ కు అక్షర కణిక పురస్కారం




**నంగునూరు, జులై 29(తెలంగాణ పత్రిక):**సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ కు అక్షర కణిక పురస్కారం లభించింది. హైదరాబాద్ లోని డీఐఎంసీ డాన్స్ స్టూడియోలో కణిక సాహిత్య సామాజిక సేవ, విద్యారంగ వేదిక, కణిక ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కణిక వ్యవస్థాపక అధ్యక్షురాలు కులకర్ణి రమాదేవి, ద్యాసం సేనాధిపతి, కణిక ప్రధాన కార్యదర్శి విజయ కుమారి, పొర్ల వేణుగోపాల్ చేతులు మీదుగా కవి, రచయిత, బీసీ గురుకుల ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయుడు దేవులపల్లి రమేశ్ ను సాహిత్య సేవలు అందిస్తున్నందుకు గాను అక్షర కణిక పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా రచయిత దేవులపల్లి రమేశ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అక్షర కణిక పురస్కారం ఇచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కణిక సభ్యులు, సత్యనీలిమ, వరలక్ష్మి, సుధా కొలచన, గిరిజ రాణి, సాయి స్రవంతి జాదవ్, కృష్ణకుమారి, భరద్వారాజ్, కవులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 6 లక్షలు దుర్వినియోగం చేసిన ముగ్గురి పై కేసు నమోదు

- వీణవంక ఎస్సై  ఆవుల తిరుపతి





**వీణవంక ప్రతినిధి, జులై 29( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలంలో శ్రీ కనకదుర్గ వైన్స్ షాప్ లో పని చేస్తున్నటువంటి 1. గుర్రం దేవరాజు( మెట్టుపల్లి) 2. పూదరి రతన్ (అన్నారం)3. పచ్చిమట్ల శ్రీనివాస్ (లింగాపూర్) అనే వ్యక్తులు  యజమానికి తెలియకుండా నమ్మక ద్రోహం  చేసి దాదాపు 6 లక్షల డబ్బును దుర్వినియోగం చేసి వినియోగించుకున్నారని, వైన్స్  యజమాని అయిన మార్క సంపత్ గౌడ్ పిఎస్ యందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

## రిపోర్టర్ ఆంజనేయులును పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

- కోళ్లపడకల్ గ్రామానికి వెళ్లి కుటుంబానికి ధైర్యం

**తెలంగాణ పత్రిక %-% షాద్‌నగర్, జూలై 29:**కొత్తూరు మండలానికి చెందిన నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి సోమవారం ఆయన స్వగ్రామమైన కోళ్లపడకల్ వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఆంజనేయులు గౌడ్‌తో మాట్లాడి సానుభూతి తెలియజేశారు. కుటుం బానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు మాదారం నర్సిములు గౌడ్, గోపాల్ గౌడ్, యువ నాయకులు శివాచారి, నరేందర్ రెడ్డి, శ్రీను గౌడ్, సాగర్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహం పేరుతో కుచ్చుటోపి

- నమ్మబలికి  32 లక్షలతో ఉడయించిన చెన్నపవర్ అభిషేక్
- ఇచ్చోడ సిఐ బందరి రాజు





నిందితుడు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 29  :-** అదిలాబాద్ జిల్లా  బోథ్ నియోజకవర్గం  ఇచ్చోడ మండలం కేంద్రంలో మంగళవారం రోజునా అక్కనపెల్లి శివకుమార్ .. ఇచ్చోడ గ్రామానికిచెందిన వ్యక్తి పోలీస్ స్టేషన్ కి ఫిర్యాదు చేసినది ఏమనగా తన యొక్క మిత్రుడు అయినటువంటి చెన్నపవర్ అభిషేక్  గ్రామం.. ఇచ్చోడ అనునతను డైరీ ఫాం పెడుతున్నానని స్నేహం పేరుతో తన వద్ద మొత్తం 4,50,000/-%తీం% తీసుకొని, తనకు డబ్బులు ఇవ్వకుండా ఎక్కడికి పారిపోయారని తర్వాత తెలుసుకొనగా నిందితుడు దాదాపు 20 మంది వద్ద ఇలాగే నమ్మించి  దాదాపు 32 లక్షల రూపాయలు మోసగించినాడని తెలిసింది. అతనిపై చీటింగ్ కేసు నమోదు చేసి నిందితుని కొరకు గాలిస్తున్నారు. ఇచ్చోడ సిఐ బి రాజు ఇంకా ఎవరైనా మోసగింపబడిన వ్యక్తులు ఉన్నట్లయితే ఇచ్చోడా పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు ఇవ్వవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపినారు.

# కమ్మ సామాజిక వర్గం నేతల పై అనుచిత వ్యాఖ్యల పై ఖండిస్తూ ఖబర్దార్

**కోదాడ నియోజకవర్గ కమ్మ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

మునగాల : జూలై 29

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజేపి పార్టీ యంపీ సీఎం రమేష్, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్  పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కమ్మ సామాజిక వర్గం పై అసభ్య అనుచిత వ్యాఖ్యలు చేశారని  అలాగే వారిపై కొన్ని రాజకీయ విమర్శలు చేశారు అని  వాటిపై కేటీఆర్ స్పందించాలని  మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన నియోజకవర్గ  కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు సామాజిక కార్యకర్త డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ. సీఎం రమేష్ మాట్లాడినటువంటి సంబంధించిన ఆదారాలు ఉన్నాయని  తానే స్వయంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ చెప్పారని. కానీ రెండు రోజులు గడిచిన తర్వాత కేటీఆర్ కమ్మ సామాజిక వర్గం పై ఎలాంటి



వ్యాఖ్యలు చేయలేదు అని ఖండించక పోగ రమేష్ చేసిన రాజకీయ విమర్శలు అయిన బీఆర్ఎస్ పార్టీ బిజేపి లో విలీనం వార్తలు ఖండించి కమ్మ సామాజిక వర్గం పై చేసిన వ్యాఖ్యలు ఖండించక పోవడం చూస్తే వారు కమ్మ సామాజిక వర్గం పై ఉద్దేశపూర్వకంగానే చేశారు అని భావించవలసి వస్తుందని కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని లేకపోతే బహిరంగంగా కమ్మ సామాజిక వర్గానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో రాజకీయంగా బుద్ధి చెపుతామని రాజకీయాల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని. గెలుపు ఓటములు సహజమని గుర్తించాలని అధికారం కోల్పోయిన తర్వాత సహనం కోల్పోయి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కులాలను నిందించడం ఓటరులను దుర్భాషలాడటం రైతుల
పట్ల అమార్యాదగ మాట్లాడటందురదృష్టకరమని  ఇటీవల ఇతరత్రా కేసులలో విచారణ ఎదుర్కొంటు. మతి భ్రమించి ఏవేవో మాట్లాడుతూ ప్రజలలో పలచన అవుతున్నారని తక్షణమే కమ్మ సామాజిక వర్గం పై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయకపోతే ఖండించాలని లేకపోతే కమ్మ సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా సత్యనారాయణ డిమాండ్ చేశారు.

# క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అల్మాస్పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక జులై 29 :**కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.అల్మాస్పూర్ లో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో ఆకస్మికంగా  కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాల సామాగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థులకు ఆర్బిఎస్కే టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాధారణ వైద్య పరీక్షల శిబిరాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా





విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్నామని, బాలికల ఎత్తు బరువు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా తెలుసుకొని దాని ప్రకారం వారికి అవసరమైన మందులు వైద్య సహాయం అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

**అన్ అకాడమీ తరగతుల పై ఆరా..**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని 8, 9 ,10 తరగతుల విద్యార్థులను పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.  పలువురు విద్యార్థులతో  పాఠ్యాంశాలు చదివించారు.ఈ విద్యాలయంలో అన్ అకాడమీ ఆద్వర్యంలో కొనసాగుతున్న  ఆన్లైన్ శిక్షణ తరగతులు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.  విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, ఆర్వో ప్లాంట్ పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఆఫజలి బేగం, మండల విద్యాధికారి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విధిగా చేసుకోవాలి

- డాక్టర్ సుధా రాజేంద్ర అడిషనల్

**డి ఎం హెచ్ ఓ కరీంనగర్**

**జమ్మికుంట జూలై 29 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది,అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని



సందర్శించిన కరీంనగర్ అడిషనల్  డి ఎం హెచ్ ఓ  డాక్టర్ సుధా రాజేంద్ర  , ఈ సందర్భంగా డాక్టర్ సుధా రాజేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మలేరియా,డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్,ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ బిందు,మోహన్ రెడ్డి హెల్త్ హెద్యుకేటర్, సూపర్వైజర్స్ అరుణ,దేవేందర్ రెడ్డి ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్ ఇబ్రహీం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎం వాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తుల ముఠా అరెస్ట్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 29 (తెలంగాణ పత్రిక):** దొంగలించిన ఫోన్ నుండి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా షాపుల వద్దకు వెళ్లి డబ్బులు పంపించినట్లు చూపించి వారి నుండి నగదు డబ్బులు తీసుకుని సైబర్ నేరాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసినట్లు సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను తెలిపారు.  సిద్దిపేట రూరల్ ఎస్ఐ రాజేష్, చిన్నకోడూర్ ఎస్ఐ సైఫ్ అలీతో కలిసి సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను కేసు చేధించిన వివరాలు మంగళవారం వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ గ్రామస్తుడైన చెట్టు మహేష్ (28), సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం, ధర్మారం గ్రామస్తులైన ఎరుకల కావడి అశోక్ (30) ఎరుకల గోపి (26) ( వీరిద్దరి ప్రస్తుత నివాసం బాలాజీ నగర్, సిద్దిపేట),మిరుదొడ్డి మండలం, ధర్మారం గ్రామస్తుడైన ఎరుకల గారడి ప్రశాంత్ (32) ప్రస్తుతం  లలిత నగర్, సిద్దిపేటలో నివసిస్తున్నారు. ఈ నలుగురు నిందితులు కలసి టెక్నాలజీని ఉపయోగించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడి అమాయక ప్రజలను మోసం చేస్తూ సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వైన్ షాప్ కు వెళ్లి 35 వేల రూపాయలు అవసరం ఉన్నాయి మా బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని చెప్పి అతనికి ఆన్లైన్లో 35000 పంపించినట్లు చూపించి 33 వేల నగదు తీసుకొని పై నలుగురు నిందితులు సమానంగా పంచుకున్నారు. టిఎంసి 36 ఎం 1976 నెంబర్ గల మారుతి స్విఫ్ట్ డి-జైర్ వాహనంలో నలుగురు నిందితులు సిద్దిపేట నుండి సిరిసిల్లకు వెళుతుండగా దారిలో చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జక్కాపూర్ గ్రామంలో మెయిన్ రోడ్డులో మెడికల్ షాపును గమనించి, ఆ ఫోన్‌ను తనతో ఉంచుకుని కొంత దూరం వెళ్ళిన తర్వాత
పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారని, తనకు నగదు డబ్బులు



అవసరమని, తన అన్నయ్య నుండి ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని మెడికల్ షాపు వ్యక్తికి చెప్పాడు. ఆ డబ్బును ఫోన్ పే ద్వారా మెడికల్ షాపు వ్యక్తికి బదిలీ చేశారు. 05.07.2025 రాత్రి 9:00 గంటలకు, ఆ నలుగురు  కారులో ఇర్కోడ్ గ్రామ శివార్లలో ఉన్న బుగ్గరాజేశ్వర వైన్స్ దుకాణానికి వెళ్లారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో, అశోక్ వైన్ దుకాణం కౌంటర్‌లో ఉన్న వ్యక్తికి తన బంధువులు ఆసుపత్రిలో ఉన్నారని, తనకు రూ. 35,000/- నగదు డబ్బులు  అవసరమని చెప్పి ఆ వైన్ దుకాణానికి వెళ్లాడు, కానీ తన వద్ద రూ. 33,000/- మాత్రమే ఉందని చెప్పగా  అతను ఆ మొత్తాన్ని ఎ3 కి ఇచ్చాడు. దానిపై, ఎ1 ఆ డబ్బును ఫోన్ పే ద్వారా వైన్ షాపు కౌంటర్ వ్యక్తికి బదిలీ చేయగా, ఎ2 రూ.33,000/- మొత్తాన్ని తీసుకున్నాడు. తరువాత వారు మొత్తం మొత్తాన్ని సమానంగా పంచుకుని అక్కడి నుండి వెళ్లిపోయారు. మిగిలిన మొత్తాన్ని ఫోన్ పే ద్వారా రూ.2,000/- పొందడానికి వారు ప్రయత్నించారు కానీ ఫోన్ పే ఖాతా లాక్ చేయబడింది. ఆ తర్వాత హైదరాబాద్ వైపు ప్రయాణిస్తున్నప్పుడు వారు చెప్పిన ఫోన్‌ను పగలగొట్టి విసిరేశారు. ఆ తర్వాత వారు ఒక మొబైల్ ఫోన్‌ను దొంగిలించారు. జులై 11న సాయంత్రం 4.00 గంటలకు, పై నలుగురు  కారులో నారాయణరావుపేట గ్రామంలో ఉన్న సి ఎస్ సి  కేంద్రానికి వెళ్లారు.  అక్కడ ఎవరూ లేరని గమనించారు. %జాజ% కేంద్రంలో ఉన్న వ్యక్తిని మరియు సిద్దిపేటలోని గ్యారేజీలో అతని కారు మరమ్మతులో ఉందని అడిగాడు, అతనికి రూ.50,000/- నికర నగదు అవసరమని అడిగాడు. అతను ఆ మొత్తాన్ని ఇవ్ దానిపై, అశోక్/ఎ2 దొంగిలించబడిన ఆ మొబైల్ నుండి ఫోన్ పే ద్వారా ఆ డబ్బును సి ఎస్ సి కేంద్రం వ్యక్తికి బదిలీ చేసి, అతని నుండి రూ.50,000/- తీసుకున్నారు. ఆ డబ్బు అతని వద్ద ఉంచుకున్నారు.జులై 11 సాయంత్రం 4.20 గంటలకు, నలుగురు కారులో నారాయణరావుపేట గ్రామంలో ఉన్న బిపిసిఎల్ పెట్రోల్ బంక్‌కు వెళ్లారు. అక్కడ ఎవరూ లేకపోవడం గమనించి పెట్రోల్ బంక్‌లో ఉన్న వ్యక్తిని మరియు సిద్దిపేటలోని గ్యారేజీలో అతని కారు మరమ్మతులో ఉందని అడిగాడు, అతనికి రూ. 25,000/-  నగదు అవసరమని అడిగాడు. అతను ఆ మొత్తాన్ని అతనికి ఇచ్చాడు.
ఆ దొంగిలించబడిన ఆ మొబైల్ నుండి ఫోన్ పే ద్వారా అశోక్/3 ఆ డబ్బును పెట్రోల్ బంక్‌లోని ఆ వ్యక్తికి బదిలీ చేసి, అతని నుండి రూ. 25,000/- తీసుకున్నారు. తరువాత వారు ఆ మొత్తాన్ని సమానంగా పంచుకుని, ఆ ఫోన్‌ను పగలగొట్టి గ్రామ శివార్లలో విసిరేశారు. నలుపు రంగులో ఉన్న వన్ ప్లస్ ఫోన్, (టిఎస్36ఎం-1967) నెంబర్ గల మారుతి షిఫ్ట్ డి-జైర్ కారు, నలుగురు వద్ద నుండి రూ.50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకొని పై నలుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడిషియల్ డిమాండ్ కు పంపించడం
జరిగిందని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను  ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజావాణి లోని ఫిరియదు లకి తహసీల్దార్ వివరణ

**తెలంగాణ పత్రిక గంగాధర జులై 29:**కరీంనగర్ జిల్లా గంగాధర మండల తహసిల్దార్ అనుపమ రావు సోమవారం మండలానికి చెందిన కొందరు రైతులు ప్రజావాణిలో తన పైన చేసిన ఆరోపణ ఫిర్యాదులకు వివరణ స్పష్టం చేశారు. తహసిల్దార్ మాట్లాడుతూ గట్టు బూత్కూర్ గ్రామానికి చెందిన ఒంటెల భాస్కర్ రెడ్డి 38/2021 ద్వారా ఒంటెల గౌతమి కి విక్రయ దస్తావేజు చేసినారు.మళ్ళీ వచ్చి తాను గౌతమి కి చేసిన రిజిస్ట్రేషన్ గాల భూమి ని వేరే ఎవరికీ రిజిస్ట్రేషన్ చేయకూడదు అని ఫిరియదు చేసినారు. ఇంతకుపూర్వమే భాస్కర్ రెడ్డి గౌతమి కి రిజిస్ట్రేషన్ చేసిన కారణమై తనా ఫిరియదు పరిగణలోకి తీసుకోలేదు. ఒంటెల గౌతమి విక్రయ దస్తావేజు 193/2025 ద్వారా అమిత్ కుమార్ కి రిజిస్ట్రేషన్ చేసినారు అని తెలిపినారు. అదే గ్రామానికి చెందిన అమడగోని ఎల్లమ్మ పెట్టుకున్న విరసత్ ఫిరియదు తప్పుగా పెట్టుకోవడం మరియు ఫిరియదు కి సంబంధించిన భూమి పాస్ పుస్తకం




కార్యాలయంలో ఇవ్వకపోవడం వల్ల ఫిరియదు ని రిజెక్ట్ చేయడం అయినది అని స్పష్టం చేశారు. అలాగే మండలంలో గాల భూ దళరులను పైరోవి కారులని రైతులు సంప్రదించవల్సిన అవసరం లేదు నేను కార్యాలయంలో ఉదయం 10 నుండి సాయంత్రం 6 వరకి మండలంలోని ప్రజలకి అందుబాటులో ఉంటున్నాను ఎలాంటి సమస్యలు ఉన్న రైతులు స్వాతహాగా వచ్చి
తమా పనులు  చేసుకోవాల్సిందిగా కోరారు.తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులకి కార్యాలయంలోని సిబ్బంది సకాలం లో పనులు చేయక పోయిన లేదా వారి పట్ల దురుసుగా ప్రవర్తించిన వారి దగ్గర ఏమైనా డబ్బులు ఆశించిన వెంటనే వచ్చి ఫిరియదు చేసినట్లు అయితే వారిపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు.